




www.voodayam.com

Estd :1999

# వృదయం

సోమవారం, నవంబర్ 17 , 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :252| వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal











# ఉప రాష్ట్రపతికి సీఎం ఘన స్వాగతం

హైదరాబాద్, నవంబర్ 16 వృదయం ప్రతినిధి): ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ హైదరాబాద్ పర్యటన సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి, ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేయర్ గద్వాల విజయ లక్ష్మి, ప్రభుత్వ సలహాదారుడు వేం. నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుంద రెడ్డి, నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి , పోలీసు ఉన్నతాధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఉపరాష్ట్రపతి పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు.





## గచ్చిబౌలి స్టేడియంలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, నవంబర్ 16 వృదయం ప్రతినిధి): డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించబోయే గ్లోబల్ సమ్మిట్ వేదిక ఖరారులో భాగంగా గచ్చిబౌలి స్టేడియాన్ని పరిశీలిస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర ఉన్నతాధికారులు

## మొంథా తూఫానులో పంట నష్టపోయిన

# రైతులకు గమనిక

- పేర్లు నమోదు కాకపోతే ఏ.ఈ.ఓ.ల వద్ద నమోదు చేయించుకోండి
- రైతు స్వరాజ్య వేదిక పిలుపు

హైదరాబాద్, నవంబర్ 16 వృదయం ప్రతినిధి): రైతు స్వరాజ్య వేదిక మొంథా తూఫానులో పంట నష్టం పొందిన రైతులను ఉద్దేశించి ముఖ్య ప్రకటన ఇచ్చింది. అక్టోబర్ నెల చివరిలో మొంథా తూఫాను సంబంధిత భారీ వర్షాల వలన తీవ్ర పంట నష్టం (33 శాతం కంటే ఎక్కువ) జరిగిన రైతులను ప్రభుత్వం నమోదు చేసుకుని నవంబరు 11న జిల్లాల వారీ సంఖ్యలు ప్రకటించింది, రాష్ట్ర స్థాయిలో 1.17 లక్షల ఎకరాలు నష్టపోయినట్లు పేర్కొన్నది. అయితే రైతు స్వరాజ్య వేదిక నవంబరు 12 న నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తర్వాత వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి పంట నష్టం నమోదులో జరుగుతున్న లోపాలను, ప్రభుత్వానికి సూచనలు వారి దృష్టికి తీసుకు వచ్చిన తర్వాత ప్రభుత్వం ముఖ్య నిర్ణయాన్ని తీసుకున్నది. దాని అనుసారం పంట నష్టం నమోదు చేసిన రైతుల జాబితాలను గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద ప్రదర్శించి, నమోదు కానీ రైతుల వద్ద ఫిర్యాదులు తీసుకొని మరలా విచారిస్తున్నారు. ఈ చర్యను రైతు స్వరాజ్య వేదిక స్వాగతిస్తూ, ఇటువంటి ప్రక్రియను ప్రతి ప్రకృతి వైపరీత్యం జరిగినప్పుడు ప్రభుత్వం తప్పక అమలు చేయాలని అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాల రైతలకు ఈ సూచనలను ఇచ్చింది. మీడియా ద్వారా ఈ విషయాలను విస్తృతంగా రైతుల దృష్టికి తీసుకు వెళ్లాలని కూడా రైతు స్వరాజ్య వేదిక మీడియాను కోరుతున్నది.

1. మీ గ్రామంలో పంట నష్టం నమోదు (ఎన్యూమరేషన్) చేసిన జాబితాలను చూసుకొని, మీకు కానీ మీకు తెలిసిన రైతులకు కానీ తీవ్ర పంట నష్టం జరిగి ఉంటే వెంటనే ఏ.ఈ.ఓ. దృష్టికి తీసుకు వెళ్ళండి. వారు తప్పక మళ్ళీ ఆ పంట పొలాన్ని సందర్శించి నష్టాన్ని పరిశీలించవలెను.

2. తీవ్ర పంట నష్టం అంటే ఏమిటి?: జాతీయ విపత్తు నిర్వహణ చట్టం ప్రకారం "తీవ్ర పంట నష్టం" అంటే దిగుబడీలో 33 శాతం కంటే ఎక్కువ నష్టం కలగడం. అంటే మీకు వాతావరణం బాగుంటే సాధారణ దిగుబడి ఎకరానికి 10 క్వింటాళ్లు వచ్చేది ఉంటే, ఇప్పుడు భారీ వర్షాలు, వరదల వలన దిగుబడి 6.5 క్వింటాళ్లు లేదా దాని కంటే తక్కువకి పడిపోతుంది అని అంచనా ఉంటే, దానిని 33 శాతం నష్టంగా పరిగణిస్తారు. అటువంటి పరిస్థితి మీకు ఉంటే, తప్పక ఏ.ఈ.ఓ. దృష్టికి తీసుకు వెళ్ళండి.

3. మీ గ్రామంలో తీవ్ర పంట నష్టం జరిగి ఉండి, పంట నష్టం జాబితాను ప్రదర్శించలేదు అంటే, తప్పక ఏ.ఈ.ఓ. ను సంప్రదించి, మళ్ళీ పంట పొలాలను సందర్శించి నష్టాన్ని అంచనా వేయమని చెప్పండి.

4. కొన్ని చోట్ల పంచాయితీలో ముఖ్య గ్రామంలో సర్వే చేసినా, దూరంగా ఉన్న తండాలు లేదా ఆవాసాలలో సర్వే జరగలేదు అని రైతులు తెలిపారు. కాబట్టి అటువంటి రైతులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి.

5. మీ ప్రదేశంలో ఒకటి రెండు పంటలు మాత్రమే పంట నష్టంలో నమోదు చేసుకొని ఉండి, ఇతర పంటలు కూడా నష్టపోయి ఉంటే, వాటిని కూడా ఏ.ఈ.ఓ.ల దృష్టికి తీసుకు వెళ్ళండి. ఉదాహరణకి కొన్ని చోట్ల వరి, పత్తి నమోదు చేశారు కానీ, మొక్కజొన్న, చిరుధాన్యాలలో నష్టాన్ని నమోదు చేయలేదు.

6. పత్తి, వరి వంటి పంటలలో నవంబరు మొదటి పది రోజుల్లో సర్వే చేసినప్పుడు ఏ.ఈ.ఓ.లు మీ పంట కోలుకుంటుంది అన్న అంచనతో దానిని తీవ్ర నష్టంగా నమోదు చేసి ఉండక పోవచ్చు. కానీ ఇప్పటికీ మీ పంట కొలుకోలేదు అంటే, దానిని వారు తప్పక నమోదు చేసుకోవాలి.

**రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ**

వివరాలకు: విస్సా కిరణ్: 9701705743బీ బి.కొండల్: 9948897734బీ కన్నెగంటి రవి: 9912928422బీ శ్రీహర్ష: 9966089839బీ ఆశాలత: 9490119242బీ నర్సింహులు: 8897039667బీ నవీన్: 9160309301బీ

## కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా

# 26న జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు, ధర్నాలు జయప్రదం చేయండి

### పోస్టర్ ఆవిష్కరణలో సిఐటియు,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు




హైదరాబాద్, నవంబర్ 16 వృదయం ప్రతినిధి): కేంద్ర బిజెపీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న జిల్లా కేంద్రాల్లో జరుగు ప్రదర్శన, ధర్నా లను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పిలుపు ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆర్ టి సి క్రాస్ రోడ్ లోగల తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ...

కేంద్ర ప్రభుత్వం 9.12.2021న రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని,వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులును రైతులకు పంచాలి. కనీస మద్దతు ధరల చట్టం (సి2o50) కొనుగోలుకు గ్యారెంటీ చేస్తూ చేయాలి. వెంటనే ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లోని అన్ని మండలాల్లో మండీలు / మార్కెట్‌లను తెరవాలి. వరి సేకరణపై తేమ పరిమితిని 17 శాతం నుండి 22శాతానికి పెంచాలి. రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణ మాఫీ పథకాన్ని ప్రకటించండి. మైక్రో ఫైనాన్స్ దోపిడీని నియంత్రించండి. వడ్డీ రేటును నియంత్రించడం, రుణగ్రహీతలను చట్టవిరుద్ధంగా వేధించడంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. రైతులకు వడ్డీ లేని రుణ పథకాన్ని అమలు చేయడానికి ఆర్బిఐ మిగులును నాబార్డ్ కి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

విద్యుత్, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దని వారు హితవు పలికారు. స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు. విద్యుత్ బిల్లు – 2025 ను రద్దు చేయాలి. గృహవినియోగ దారులందరికి నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి. భారతదేశంపై అమెరికా 50 శాతం సుంకం విధించడాన్ని ఎదుర్కోవాలి. పత్తి, పాడి పరిశ్రమ రంగాలలో స్వేచ్ఛా వాణిజ్యం వద్దు. పత్తిపై 11% దిగుమతి సుంకాన్ని రద్దు చేసిన నోటిఫికేషన్‌ను ఉపసంహరించాలి.ఇండో–బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి. రైతులు, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి. భారతదేశంలో సాధారణ పంటల సమయంలో పంట ధరలను తగ్గించే అన్ని వ్యవసాయ పంటల దిగుమతులను నిషేధించండి.తీవ్రమైన వరదలు, ప్రకృతి వైపరీత్యాలను జాతీయ విపత్తులుగా ప్రకటించాలి. వరద పరిస్థితికి కారణాలు, పర్యావరణ ప్రభావ అధ్యయనం లేకుండా సున్నితమైన హిమాలయ ప్రాంతాలలో సహజ వనరులను కార్పొరేట్లు స్వాధీనం చేసుకోవడం వల్ల కలిగే ప్రభావంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపండి. అన్ని విపత్తు ప్రభావిత రాష్ట్రాలకు రూ. 1 లక్ష కోట్ల పరిహారం ఇవ్వాలి. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల పరిహారం ఇవ్వాలి. నష్టాలను అంచనా వేయడానికి నిజమైన నష్టాలకు పరిహారం తప్పనిసరి చేయడానికి భౌతిక సర్వే చేయించాలి. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి. ఈ పథకం ద్వారా 200 రోజుల పని, రోజు కూలీ రూ. 700 ఉండేలా చర్యలు తీసుకోవాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. క్యాజువల్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి. నియామకాలపై నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ, ప్రభుత్వ రంగం సంస్థలలో ఖాళీగా ఉన్న 65 లక్షల పోస్టులను భర్తీ చేయాలని నేతలు విజ్ఞప్తి చేశారు. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి. రిజర్వేషన్లను కాపాడటానికి ప్రైవేటీకరణను ఆపాలి. ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలకు సామాజిక రిజర్వేషన్లను కఠినంగా అమలు చేయాలి.వ్యవసాయ భూమిని విచక్షణారహితంగా సేకరించడాన్ని ఆపాలి. పునరావాసం కోసం ప్రజల హక్కులను గౌరవించాలి. బుల్డోజర్ రాజ్ వద్దు, యుద్ధోన్మాద అధికార యంత్రాంగంపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ బాధితులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 4 రెట్లు, పట్టణ ప్రాంతాల్లో 2రెట్లు పరిహారం ఇవ్వాలి. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి. కనీస వేతనాల హక్కును రక్షించాలి.సహజ వనరులపై గిరిజన హక్కులను కాపాడటానికి అటవీ హక్కుల చట్టం, పెసా(గిరిజన ప్రాంతాలలో పంచాయితీల విస్తరణ చట్టం) చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. భూమి, అడవి, నీరు, ఖనిజాలను కార్పొరేట్ లకు కట్టబెట్టొద్దు. స్థానిక ప్రజల (ముఖ్యంగా గిరిజన కుటుంబాల) అభివృద్ధి కోసం మైనింగ్ నుండి 60% మిగులును స్థానిక సంస్థలకు కేటాయించాలి.

విఫలమైన ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన ను రద్దు చేయండి, ప్రభుత్వ రంగంలో ఎల్ఐసి వంటి కార్పొరేట్ సంస్థల ద్వారా పంటలు, పశువుల కోసం బీమాను నిర్వహించే ఏర్పాటు చేయాలి.కేంద్ర బడ్జెట్‌లో తగ్గించిన రూ. 87000 కోట్ల ఎరువుల సబ్సిడీని పునరుద్ధరించాలి. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి.ఎరువుల ఉత్పత్తిలో స్వావలంబన సాధించాలి. మొత్తం వ్యవసాయ భూమికి నీటి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాగిరి ఆంజనేయులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతలపై చైతన్యం - రచనలకు అద్భుత స్పందన

### తదుపరి కార్యచరణపై మంత్రి జూపల్లి సమీక్ష

### ఎంపిక ప్రక్రియ వేగవంతం పారదర్శకంగా చేయాలని ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 16 వృదయం ప్రతినిధి): సామాజిక రుగ్మతలను రూపుమాపి, ప్రజల్లో పరివర్తన తీసుకొచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 'ప్రభాత భేరి' పేరిట చేపట్టిన వినూత్న ప్రయత్నానికి అపూర్వ స్పందన లభించింది. సామాజిక రుగ్మతలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కవులు, రచయితలు, కళాకారుల నుంచి కోరిన కథలు, కవిత్వం, పాటలు, సృజనాత్మక రచనలకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం పురోగతి, అందిన ఎంట్రీల స్థాయి, తదుపరి చర్యలపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం ప్లాజాలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

రాష్ట్రం నలుమూలల నుంచి కవులు, రచయితలు, కళాకారుల నుంచి వందల సంఖ్యలో రచనలు పంపినట్లు అధికారులు మంత్రికి వివరించారు. కథలు, కవితలు, పాటలు, హరికథ, బుర్రకథలకు సంబంధించిన పలు రచనలు అందినట్లు చెప్పారు. ఈ సృజనాత్మక స్పందనపై మంత్రి జూపల్లి హర్షం వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యాన్ని మేల్కొలిపే శక్తి కవులు, కళాకారుల్లో ఉంది. వచ్చిన రచనల్లో అత్యుత్తమమైన, ప్రభావవంతమైన, సందేశాత్మక రచనలను మూల్యాంకనం చేసే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలి అని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. సంక్రాంతి లోగా ఈ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎంపికైన రచనలతో ఒక ప్రత్యేక వివిధ కళా రూపాల్లో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి తదుపరి కార్యచరణను రూపొందించాలని సూచించారు. సమాజహితం కోసం సేవ చేస్తున్న ప్రతి రచయితను, కళాకారుడిని ప్రభుత్వం గౌరవించేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 29 న ఢిల్లీ లో మహాధర్నా

### ఎస్.టీ.ఎఫ్.ఐ కేంద్ర కమిటీ నిర్ణయం

### ఎన్.ఈ.పీ 2020ని రద్దు చేయాలని డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 16 వృదయం ప్రతినిధి): జాతీయవిద్యావిధానం రద్దు, పాతపెన్షన్ పునరుద్ధరణ, టెట్ నుండి ఇన్ సర్వీసు ఉపాధ్యాయులను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.టీ.ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో 2026 జనవరి 29 న ఢిల్లీ లో పార్లమెంటు మార్చ్ మహా ధర్నా నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిఎన్ భార్తి, చావ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీఎఫ్ఐ కార్యదర్శి వర్గం, కేంద్ర కార్యవర్గ సమావేశాలు ఈనెల 15, 16 తేదీలలో ఢిల్లీ ఫరీదాబాద్ లోని సంఘ కార్యాలయంలో సిఎన్ భార్తి అధ్యక్షతన జరిగాయి.ఈ సందర్భంగా ఎస్.టీ.ఎఫ్.ఐ. నాయకులు మాట్లాడుతూ కేంద్ర పాలకులు కార్పొరేటీకరణ, వ్యాపారీకరణ విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తున్నారని, పేదలను చదువుకు దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మరోవైపు ఆశాస్త్రీయ అంశాలు ఉన్నజాతీయవిద్యావిధానం 2020 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగ బాధ్యత ప్రభుత్వమే చూడాలని, కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాలను తక్షణ మానుకోవాలని డిమాండ్ చేశారు. 2004 నుండి అమలులో ఉన్న నూతన పెన్షన్ విధానం కార్పొరేట్లకు లాభం తప్ప ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఎలాంటి ప్రయోజనం లేదని తెలిపారు.ఉద్యోగ,ఉపాధ్యాయుల కంట్రిబ్యూషన్ ఉన్న యూపీఎస్, జీపీఎస్, సీపీఎస్ లాంటి స్కీమ్స్ ఎస్.టీ.ఎఫ్.ఐ.కి అంగీకారం కాదని తెలిపారు.తక్షణం పాతపెన్షన్ ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్.సీ.ఈ.టీ.నోటిఫికేషన్ ముందు నియామకమైన ఉపాధ్యాయులు కూడా టెట్ క్వాలిఫై కావాలనే సుప్రీంకోర్టు తీర్పు అప్రజాస్వామికం, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని అన్నారు.దీనిపై కోర్టులో ఎస్.టీ.ఎఫ్.ఐ.రివ్యూ పిటిషన్ దాఖలు చేసిందని, కేంద్ర ప్రభుత్వం మరియు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రివ్యూ పిటిషన్లు దాఖలు చేయాలని డిమాండ్ చేశారు.

వుదయం

సోమవారం, నవంబర్ 17 , 2025

# గ్రంథాలయ వారోత్సవం సందర్భంగా పుస్తక ప్రదర్శన



గద్వాల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): జిల్లా గ్రంథాలయ సంస్థ, జోగులాంబ గద్వాల జిల్లా యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఆదివారంనాడు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు రిబ్బన్ కట్ చేసి పుస్తక ప్రదర్శన ను ప్రారంభించడం జరిగింది జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు కార్యదర్శి అధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిదిగా జిల్లా గ్రంథాలయం చైర్మన్ నీలి శ్రీనివాసులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉన్న అన్ని విభాగాల పుస్తకలను కాంపిటేటివ్ ఎగ్జామినేషన్ ప్రిపేర్ అయ్యే గ్రంథాలయ పాఠకులందరికీ అన్ని పుస్తకములను అందుబాటులో ఉండే విధంగా ఉంచామని చెప్పారు పాఠకులు నిత్యం గ్రంథాలయంలో పోటీ పరీక్షలు ప్రిపేర్ అవుతూ ఉన్నారు పూర్వము నుండి నేటి వరకు పుస్తకాల ప్రాముఖ్యత లభ్యత ఉపయోగం పఠన ఆసక్తి, ఒక పుస్తకానికి ఉండే ప్రాధాన్యత గురించి సమీక్ష వంటి అంశాలను వ్యక్త పరచడం జరిగింది. పుస్తక ప్రదర్శనలో బహు భాషా పుస్తకాలు అనగా తెలుగు ఆంగ్లం ఉర్దూ హిందీతో పాటు దాతలు బహుకరించిన పోటీ పరీక్షల సాహిత్యం ఆయుర్వేదం న్యాయ సంబందిత పుస్తకాలు ఉంచబడినవి వాటిని గ్రంథాలయ అధ్యక్షులు పాఠకులు సాహితీ మూర్తులు పాఠశాల బాల బాలికలు తిలకించారు. ఈ కార్యక్రమంలో బలరాం శ్రీనివాసరెడ్డి లక్ష్మీకాంతరెడ్డి యువరాజు గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణ చరిత్రను నలుదిశలా చాటాలి



నారాయణపేట నవంబర్ 16(వుదయం ప్రతినిధి): 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లా గ్రంథాలయ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలంగాణ చరిత్ర అంశం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈపోటిల్లో 60మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లై బ్రెరియన్ శిల్ప మాట్లాడుతు విద్యార్థుల మేదశక్తిని పెంచుతుందని సంస్కృతి సాంప్రదాయంతో పాటు జ్ఞానోదయం కలిగెందుకు ఈపోటీలు దోహద పడతాయని తెలంగాణ చరిత్ర ను నలుదిశల చాటాలని అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సొమ్మొకడిది సోకు మరొకరిది

-రేషన్ షాపులలో ఇచ్చే బాస్తాలపై ప్రధాని ఫోటో పెట్టాలి

-ప్రజాధనంతో కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ట ప్రచారం

-బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ



నారాయణపేట నవంబర్ 16(వుదయం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గరిబ్ అన్నా అంత్యోదయ యోజన ద్వారా ప్రతి రేషన్ కార్డులో ప్రతి ఒక్కరికీ 5 కిలోల బియ్యం పంపిణీ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తామే ఇస్తున్నట్లు బాస్తాలపై సి ఎం,మంత్రి,మాజీ ప్రధాని ఇందిరగాంధీ ఫోటోలు ముద్రించి దుష్ట ప్రచారం సాగిస్తున్నదని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఆక్షేపించారు. సొమ్ము ఒకరిది సోకు ఒకరీదిగా వ్యవహరిస్తున్నదని అన్నారు. కరోనా కాలం నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తూ పేదల ఆకలి తీరుస్తున్నారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తామే బస్తాలు పంపిణీ చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. అంతే కాకుండా బియ్యం ఉచితంగా ఇస్తున్న ప్రధాని నరేంద్రమోడీ ఫోటో పెట్టకపోవడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ బస్తాలు పంపిణీ చేస్తూ ఇప్పటి నుంచే ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ దుష్ట ప్రచారం పై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి మరిచి గ్యారెంటీలు మరిచి బాస్తాలపై సిగ్గు లేకుండా ఆరు గ్యారెంటీ లను ముద్రించిన ఈ ప్రభుత్వానికి ప్రజలే రానున్న స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.

# క్రీడ పాఠశాలను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

♦ ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్



క్రీడా పాఠశాల ప్రారంభోత్సవం

హనుమకొండ, నవంబర్ 16 (వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ క్రీడా పాఠశాలను ఆదివారం రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన శాఖ క్రీడల మత్స్యశాఖ మాత్యులు వాకిటి శ్రీహరి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజ్ , తెలంగాణ రాష్ట్ర క్రీడల ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ సాయికుమార్, రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్‌గా బొ్రరాజ్ఞానేశ్వర్, రాష్ట్ర క్రీడల శాఖ విసి అండ్ ఎం డి సుమబాల, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.

# జర్నలిస్టులకు వేతనాలు ఇవ్వాలి

♦ ఓ బి సి మోర్చా జిల్లా నాయకులు బాలరాజ్ యాదవ్



నారాయణపేట టౌన్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి): ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు ప్రెస్ డే శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ఓ బి సి మోర్చా నారాయణపేట జిల్లా నాయకులు బాలరాజు యాదవ్ మాట్లాడుతూ మండల స్థాయిలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులకు ప్రతినెల 15 వేల గౌరవ వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే రిపోర్టర్లు అందరికీ కార్పోరేట్ స్కూల్స్, హాస్పిటల్లో విద్యా, వైద్యాన్ని ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు సహాయంగా ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యలపై అధికార పాలకులపై వార్తలు రాసే క్రమంలో జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయన్నారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు ప్రత్యేకమైన రక్షణ చట్టం తేవాలన్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 5025 కేసులు పరిష్కారం

♦ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్





హనుమకొండ, నవంబర్ 16 (వుదయం జిల్లా ప్రతినిధి): వరంగల్ పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 5025 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ కేసుల్లో 89 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేయాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు జారీ వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన మొత్తం కేసుల్లో కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -1011, ఈ పెట్టి కేసులు -1281, డ్రంకెన్ అండ్ డ్రైవ్ మరియు, మోటార్ వెహికల్ చట్టం కేసులు-2533, సైబర్ కేసులు -200 పరిష్కరించడం ద్వారా బాధితులకు సంబంధించి వివిధ బ్యాంక్ ఖాతాల్లో నిలుపుదల చేసిన 89,43,506 రూపాయలు బాధితులకు అందజేశాల్సిందిగా కోర్టు ఉత్తర్వులు వెలుబడించిందని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 25లక్షలు ఏర్పాటు చేస్తా:

♦ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ సభ్యులు



మధిర,నవంబర్16(వుదయం ప్రతినిధి): మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు ఎంపీ నిధుల నుంచి 25 లక్షలు ఏర్పాటు చేస్తానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. ఆదివారం మధిర మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో దేవభక్తిని సత్యనారాయణ మామిడి తోటలో ఏర్పాటుచేసిన మున్నూరు కాపు కార్తీకమాస మన సమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్నూరు కాపుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన ఖమ్మం హైదరాబాద్ లో కార్యాలయాలను సంప్రదిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మున్నూరు కాపులు ఉన్నతంగా ఎదిగేందుకు తన వంతు సహకారాన్ని అందించడం జరుగుతుందన్నారు. మున్నూరు కాపులు కలిసిమెలిసి ఉంటూ మిగతా కులాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్కరు లక్ష్యం ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. పిల్లలను చదివించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని తెలిపారు. అమెరికాలో కూడా మున్నూరు కాపులు మీటింగులు ఏర్పాటు చేసుకునే స్థాయిలో బలంగా ఉన్నారని తెలిపారు. మున్నూరు కాపు క్యాలెండర్ను ఆవిష్కరించారు. సివిఆర్ చిట్స్ అధినేత చెరుకూరి వెంకటేశ్వరరావు అందజేసిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. అతిథులు మెరిట్ విద్యార్థులు వివిధ రంగాలలో నిష్ణాతులను జ్ఞాపికలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు ఆకుల గాంధీ,రంగశెట్టి కోటేశ్వరరావు,వాసంశెట్టి కోటేశ్వరరావు సూరంశెట్టి కిషోర్, సూరం శెట్టి నాగభూషణం,బండారు నరసింహారావు రామ్ శెట్టి నాగేశ్వరరావు రామకోటేశ్వరరావు,చెరుకూరి వెంకటేశ్వరరావు,దేవరపల్లి సుబ్రహ్మణ్యం,కొఠారి రాఘవరావు తిరువేదుల వెంకటేశ్వర్లు,ఆళ్ల కృష్ణ, కోలగాని శ్రీనివాసరావు,తోట నరసింహారావు భూసా కోటేశ్వరరావు ధని శెట్టి శ్రీనివాసరావు,శాఖమూడి రంగారావు,పసుపులేటి శ్రీనివాసరావు,ధని శెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ పరిధిలో ఐదు నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

♦ సొసైటీ సీఈవో ఆంజనేయులు.



ఖానాపురం, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): మండల కేంద్ర%శీ%లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని నేడు సోమవారం ఐదు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు సొసైటీ సీఈవో ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఆరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలుపుతూ, సోమవారం మరో ఐదు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలుపుతూ, సోమవారం ఉదయం 9 గంటలకు రంగాపురం, 9:15 కు కొత్తూరు, 9:30 కు రాగంపేట, 9:45కు మనబోతులగడ్డ, 10 గంటలకు అశోక్ నగర్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు సీఈవో తెలుపుతూ ఇట్టి కార్యక్రమానికి ఆయా గ్రామాల నాయకులు రైతులు అమాలీలు కూలీలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వ కృషి

♦ రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



చెరువులో చేప పిల్లలను వదులుతున్న మంత్రి వాకాటి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ సెక్రటరీ నిఖిల

హనుమకొండ, నవంబర్ 16 (వుదయం జిల్లా ప్రతినిధి) :రాష్ట్రం లో మత్స్య పరిశ్రమ పై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి, ఉపాధికి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మత్స్యకారులకు 100 శాతం రాయితీతో చేపలు పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ రిజర్వాయర్ లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి,రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్ సాయికుమార్, రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్‌గా బొ్రరాజ్ఞానేశ్వర్,తెలంగాణ రాష్ట్ర క్రీడల ప్రాధికారిక సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర మత్స శాఖ సంచాలకులు నిఖిల, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, లతో కలసి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై 12 లక్షల చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ



ఖానాపురం, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన మొలకల సాయిలు ఇటీవలే అనారోగ్యంతో మృతి చందగా మృతుని కుటుంబాని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యద్ల జగన్మోహన్ రెడ్డిలు పంపించిన 50 కేజీల బియ్యాన్ని మృతుని కుటుంబానికి అందజేసినట్లు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ సాహెబ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు, బ్లాక్ నాయకుడు గిరగని నర్సయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నారగని సమ్మయ్య, మాజీ వార్డ్ సభ్యులు షేక్ చందుపాషా, గట్ల సుదర్శన్, యూత్ నాయకులు పల్స ప్రశాంత్, షేక్ మీరాసాబ్, భానోత్ నర్సింహా, లక్ష్మినారాయణ, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత సన్మార్గంలో నడవాలి నేరాలపై అవగాహన ఎస్ఐ

♦ ఎస్ఐని సన్మానించిన కొత్తూరు తండా ఉద్యోగ సంఘం.



ఖానాపురం, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): యువత సన్మార్గంలో నడవాలని చెడు మార్గాలకు యువత దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ రఘుపతి యువతకు పిలుపునిచ్చారు. మండలంలోని కొత్తూరు గ్రామంలోని కొత్తూరు తండా ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ఐ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలు మద్యానికి, గుట్కా, అంబర్, బీడీ సిగరెట్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా తల్లిదండ్రులకు సహాయపడే విధంగా యువత ముందుకు రావాలని పలు విషయాలపై పలు నేరాలపై యువతకు ఎస్ఐ అవగాహన కల్పిస్తూ ప్రతి గ్రామంలోని ఉద్యోగ, వ్యాపారస్తులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే కలిగే లాభాలపై ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, గ్రామస్తులకు ఎస్ఐ వివరించారు. అనంతరం కొత్తూరు తండా ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఎస్ఐ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు తండా ఉద్యోగ సంఘం గౌరవ అధ్యక్షుడు జాటోతు ఫకీర, అధ్యక్షుడు జాటోత్ రామన్న, ఉపాధ్యక్షుడు గోవింద్, ప్రధానకార్యదర్శి కుమారస్వామి, సభ్యులు జీవన్, శ్రీను, వీర్య, స్వామి, భాస్కర్, వినోద్, జమ్ములాల్, కిషన్ లాల్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ.

♦ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు 11వేల ఆర్థిక సహాయం.

♦ కొత్తూరు తండా ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఎస్ఐ చేతుల మీదుగా పంపిణీ.



ఖానాపురం, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామంలోని ఇటీవలే మృతి చెందిన జాటోతు సోమ్లి కుటుంబాన్ని కొత్తూరు తండా ఉద్యోగ సంఘ%శీ% ప్రతినిధులు స్థానిక ఎస్ఐతో కలిసి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతురాలి కుటుంబానికి కొత్తూరు తండ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని స్థానిక ఎస్ఐ రఘుపతి చేతుల మీదుగా కుటుంబానికి పంపిణీ చేశారు ఇదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం భూక్యా సరిత తీవ్ర అనారోగ్యంతో దావకాలలో చికిత్స పొందుతున్న సరిత కుటుంబానికి స్థానిక ఎస్ఐ చేతుల మీదుగా 11వేల రూపాయల ఆర్థిక సహాయంను అందజేసినట్లు కొత్తూరు తండా ఉద్యోగ సంఘం అధ్యక్షుడు జాటోతు రామన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు తండా ఉద్యోగ సంఘం గౌరవ అధ్యక్షుడు జాటోతు ఫకీర, ఉపాధ్యక్షుడు గోవింద్, ప్రధానకార్యదర్శి కుమారస్వామి, సభ్యులు జీవన్, శ్రీను, వీర్య, స్వామి, భాస్కర్, వినోద్, జమ్ములాల్, కిషన్ లాల్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



మహబూబ్ నగర్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి): కరాటే మార్షల్ ఆర్ట్స్ తో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డు ఇండియా చీఫ్ జి క్రిష్ణయ్య అన్నారు. జిల్లా కేంద్రం మెట్టుగడ్డలోని డైట్ కళాశాల ఆవరణలో ఆదివారం జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా జిల్లా అధ్యక్షులు, సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ మానసిక ధైర్యానికి క్రమశిక్షణకు మారుపేరు కరాటే అని అన్నారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు చదువులో కూడా ముందుంటారని అన్నారు. తమ షోటోకాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. మరో ముఖ్య అతిథి ఏఎస్ఐ యాదయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే విద్యకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. ఆత్మ రక్షణ కోసం బాలికలు కరాటే శిక్షణ తీసుకోవాలని సూచించారు. కరాటే మాస్టర్ శివకుమార్ మాట్లాడుతూ కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు తెలిపారు. వైట్ టూ ఆరెంజ్ డబుల్ ప్రమోషన్ బెల్టులను వైష్ణవి, అనన్య, శ్రీ విద్య, ఆర్యాని, లక్ష్మీ సాధించగా ఎల్లో బెల్టు 14 మంది. బ్రౌన్ బెల్టులు 7 మంది పొందినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు దామోదర్, పవన్ , మహిమాన్విత, పర్ష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మనాయక వెలమ వన సమారాధన



దమ్మపేట నవంబర్ 16 (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామ శివారులో గల రావు హరిబాబు పామాయిల్ తోటలో ఘనంగా పద్మనాయక వెలమ వన కార్తిక సమారాధన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించి కార్యక్రమాలు ప్రారంభించారు ఉదయం నుంచి పిల్లలు పెద్దలు ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు ప్రతినిత్యం అనేక సమస్యలతో బాధపడుతూ జీవితాలు గడిపే ఈ రోజుల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు సాంస్కృతిక కార్యక్రమాలు డ్యాన్సులు ఆటల పోటీలు వివిధ కార్యక్రమాలతో ఎంత ఉల్లాసంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని వెలమ సోదరులను ఘనంగా సత్కరించడం జరిగింది . అదేవిధంగా వెలమ దొరలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వెలమ సోదరులు ఇలాగే కార్యక్రమాలు నిర్వహించి వెలమ కులం ప్రత్యేకతను చాటాలని అదేవిధంగా ఈ కార్యక్రమం ఇంత ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంత ఉల్లాసంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో, రావు జోగేశ్వరరావు, రావు హరిబాబు, మల్లారెడ్డి ప్రసాద్, చిట్కూరి హరిబాబు, జలగం సుధాకర్, కోటగిరి ప్రవీణ్ చక్రవర్తి, రావు రాజా, కోటగిరి రాంబాబు, వెలుగోటి మహేష్, నియోజకవర్గంలోని వేలం సోదరులు మహిళలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు

# పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం

- ప్రజల విశ్వాసాన్ని పొందిన పత్రికా రంగం
- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు





ఖమ్మం ,నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): ప్రజాస్వామ్య దేశంలో పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం అని, బ్రిటిష్ కాలం నుండి పత్రికా రంగం ప్రజల విశ్వాసాన్ని పొందిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిర్రా రవి, గుద్దేటి రమేష్ బాబు లు మాట్లాడుతూ... అనాదిగా పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకంగా ఉండి వారు అందిస్తున్న వార్తలు పత్రిక రూపంలో ప్రజల మన్నులను పొందుతున్నాయని అన్నారు. 1966లో జస్టిస్ జె.ఆర్ ముధోల్కర్ నేతృత్వంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఏర్పడిందని, అదే ఏడాది నవంబరు 16 నుంచి ఇది పని చేయడం ప్రారంభించిందని, ఏటా ఇదే తేదీన 'జాతీయ పత్రికా దినోత్సవం'గా కొనసాగుతూ వస్తుందని అన్నారు. జర్నలిస్టులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జర్నలిస్టులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, జర్నలిస్ట్ నాయకులు కూరపాటి నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఎస్.డి యాదగిరి, శ్రీధర్, రోజా, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, పులి శ్రీనివాస్, ఉపేందర్, కొండల్, కెమెరామెన్ శంకర్, శంకర్, పానకాలరావు, జీవన్ రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం పార్టీ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మధిర,నవంబర్16 (వుదయం ప్రతినిధి): ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామ స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో వి.ఎల్ నరసింహారావు కుమారుడు యపాచేదు మధు,మామునూరు శ్రీనివాసరావు, వరికుటి ఆధా%శీ% ఆర్థిక సహాయంతో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరం ప్రారంభ సభకు సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షత జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ కార్యదర్శి మాడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ సిపిఎం పార్టీలో పనిచేసి అమరులైన వారి జ్ఞాపకంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.కార్మిక కర్షక పేదల సమస్యల పరిష్కారం కోసం పనిచేశారని వారి జీవితం మనకు ఆదర్శమన్నారు.ప్రస్తుతం పేదలకు వైద్యం అందని ద్రాక్ష లాగా మారిందన్నారు. ప్రముఖ వైద్యులు చీకటి భారవి,డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు మాట్లాడుతూ గ్రామీణ పరిసర ప్రాంతాలలో చాలామంది పేదల నివసిస్తున్నారని ఈ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయుటం అభినందనీయం ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఇలాంటి మరిన్ని వైద్య శిబిరాలు జరగాలని గ్రామీణ వైద్యం మెరుగుపడాలని మా వంతు సహకారం అందించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు శీలం నరసింహారావు, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, యుటిఎఫ్ జిల్లా నాయకులు అనుమోలు కోటేశ్వరరావు,సీపీఎం సీనియర్ నాయకులు తెలప్రోలు రాధాకృష్ణ, గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు నల్లమోతు హనుమంతరావు షేక్ లలా షేక్ కరీం, బెతు శీను వేల్పుల స్వామి కృష్ణ మారబత్తుల సుందరరావు,రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి



మహబూబ్ నగర్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి): 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోనీ మెట్టుగడ్డలో గల గ్రంథాలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం మల్లు నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని, నేటి సమాజంలో అది ప్రతి ఒక్కరికి అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు సంబంధించి పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలను కూడ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 25 కేజీల బియ్యం పంపిణీ



ఖానాపురం, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన కొయ్యడి లత అనారోగ్యం తో ఇటీవలే మరణించగా గ్రామానికి చెందిన ఓరుగంటి కుమారస్వామి మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి తనకు తోసిన ఆర్థిక సహాయం 25 కేజీల బియ్యాన్ని సొంతంగా కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యడి వెంకటేశ్వర్లు, కొయ్యడి ఉప్పలయ్య, మద్దికాల శ్రీను, కొయ్యడి వినోద్, కన్నె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు వితంతువులకు దుప్పట్లు పంపిణీ



మంథని, నవంబర్ 16: వృద్ధులు, దివ్యాంగులు, వితంతు పెన్షన్ దారులకు కొండ ప్రేమలత రవీందర్ దంపతులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం మంథని మండలం విలోచవరం గ్రామంలో కుండ రవీందర్ దంపతులు గ్రామంలోని నిరుపేదలకు సొంత ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాజంలో సాయం అందించడంలో భాగం కావడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విలోచవరం తాజా మాజీ సర్పంచ్ బండ రవి, మాజీ ఎంపీటీసీ లక్కాకుల స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లేష్, మీసాల రవి, పుట్ట సంతోష్, కౌటం రాజు, దేవరకొండ మహేందర్, దేవరకొండ గోపాల్, దేవరకొండ ఓదెలు, చెరుకు తోట రవి, జునగరి సుమన్, కార్తీక్, నవీన్, బాపు, జాగేటి బానయ్య, బండారి సమ్మయ్య, కొండ శంకర్, ఎరుకల అభిరామ్, తిరుపతి, ప్రభాకర్, శంకర్, పుట్ట రాజయ్య, లక్కాకుల కిట్టయ్య, మినుముల సమ్మయ్య, దేవరకొండ రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




మంథని, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): 1996 సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం మంథని పట్టణం ఎస్ఎల్బి గార్డెన్ లో యుపిఎస్ 1996 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు అత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు గంగాధర్, వీరయ్య, భూమయ్య, చందుపట్ల సుధాకర్ రెడ్డి, భాగవతల శంకర్, నారంభట్ల సుశీల, గట్టు సావిత్రి, అవధానుల అనిలా, అవధానుల సునీల, నిర్వహణ సభ్యులు కొంత వెంకన్న, పవిత్రం శ్రీనివాస్, ఎర్రబాటి సతీష్, మనోజ్ కాచే, గంధం అంజిబాబు, పోతరాజు శ్రీనివాస్, 1996 వ బ్యాచ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ



ఖానాపురం, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మారబోయిన రాములుయాకమ్మ దంపతుల కుమారుడి వివాహానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్యలు హాజరై నూతన వధూవరులు మారబోయిన రాజుకవితలపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆబోతు అశోక్ యాదవ్, బోదాసు ఐలయ్య, ఆబోతు ఐలయ్య, మారబోయిన ఐలయ్య, ఆబోతు పెద్దరాజు, ఎస్కే రహీంపాషా, మేకల శీను, కొరివి రాంబాబు, అజ్మీర గణేష్, మిట్టపల్లి యాకయ్య, కొరివి రాంబాబు, మేకల కేశవులు, కాసర్ల గట్టుమల్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పారాయణం ఘనంగా పూజలు

- దాతల సహకారంతో కార్తీక వనభోజనాలు.



ఖానాపురం, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు పారాయణం నిర్వహించి అనంతరం ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి భక్తులకు ఘనంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేసి అనంతరం కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఆలయ కమిటీ భక్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వనభోజనాలను రావి చెట్టు కింద వనభోజన కార్యక్రమాలను భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు వనభోజనాలకు ఆర్థిక సహాయం అందజేసిన దాతలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ లో సీట్లు సాధించిన దమ్మపేట సి ఓ ఈ విద్యార్థులకు మినిస్టర్ చేతుల మీదుగా ల్యాప్ టాప్స్ అందజేత



దమ్మపేట నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): స్థానిక దమ్మపేట గిరిజన గురుకుల కళాశాల(సి ఓ ఈ)లో 2023%-%25 విద్యా సంవత్సరానికి ఐఐటీ లలో సీట్లు సాధించిన విద్యార్థులకు(ఐఐటీ%-%3, ఎన్ ఐ టి%-%2), భద్రాచలం ఐటిడిఏ లో జరిగిన ఒక కార్యక్రమం లో తెలంగాణ ట్రైబల్ మినిస్టర్ శ్రీ.అట్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా లాప్ టాప్స్ అందజేశారు...గిరిజన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సీఓ, శ్రీమతి అరుణకుమారి, విద్యార్థులను మరియు వారి తల్లి దండ్రులను అభినందించారు. ఇంతటి విజయాన్ని అందించిన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ. భూక్యా సీతారామ్ ను మరియు కళాశాల ఫ్యాకల్టీ ను కొనియాడారు.. మరిన్ని విజయాలు అందుకోవాలి అని ఆకాక్షించారు...

# బీసీ రిజర్వేషన్లకు అడ్డంకిగా ఉన్న కేంద్ర ప్రభుత్వ విధానంపై పోరాడాలి



నారాయణపేట టౌన్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి): స్థానిక ఎన్నికలలో, విద్య ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలులో కేంద్ర ప్రభుత్వమే అడ్డంకిగా మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం విమర్శించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీసీ జాగృతి సేన, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు దగ్గర బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి వెంకటేష్ యాదవ్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల కూర్మయ్య ఆధ్వర్యంలో సోమవారం జరగనున్న న్యాయ సామాజిక న్యాయ ధర్మదీక్షకు మద్దతు తెలపండి ఉన్నట్లు వారు తెలిపారు. బీసీల అభివృద్ధి 42 శాతం రిజర్వేషన్లు ఎంతో దోహదకరం చేస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగననా చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆర్డినేషన్ తెలంగాణ గవర్నర్కు పంపిస్తే నేటి వరకు ఆ బిల్లును ఆమోదించడం లేదని జీవో నెంబర్ 9 తీసుకొచ్చి బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రయత్నించగా దానిని కోర్టు ద్వారా అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం వల్లనే బీసీలకు రిజర్వేషన్లు అమలు కావడం లేదని విమర్శించారు. బీసీల రిజర్వేషన్ల అమలు కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించి ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

# వివేకానంద పాట్రన్ అవార్డు అందుకున్న మోటివేషన్ స్పీకర్ గాజుల సునీల్



జన్నారం, నవంబర్, 16(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మోటివేషన్ స్పీకర్ గాజుల సునీల్ కుమార్ వివేకానంద పాటర్న్ అవార్డు అందుకున్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అందించిన నైపుణ్యాలకు గుర్తింపుగా ఆదివారం రోజున ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ హెూవ్ం స్పెర్స్ ప్లాజా,లకిడికపూల్ లో జరిగిన ప్రెసిడెన్షియల్ అకాడమీలో ఫౌండర్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకున్నారు.ఈ సందర్భంగా గాజుల సునీల్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అలాగే తమ ప్రాంతాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం కోసం ఉచిత మోటివేషన్ క్లాసులు ఇస్తానని తెలిపారు. మరిన్ని వివరాలకు 9492100236 నెంబర్ లో తనని సంప్రదించాలని కోరారు.

# సంపాదకీయం

## నైపుణ్యాలు కొరవడిన చదువులు నిరర్థకం

15 నుంచి 24 ఏండ్ల వయస్సు కలిగిన ప్రపంచ యువత చదువులు, కొలువులు లేదా నైపుణ్యాభివృద్ధి శిక్షణల్లో నిమగ్నం విధిగా కావాలి. దానికి విరుద్ధంగా చదువులు, కొలువులు లేదా శిక్షణ విభాగాల్లో లేకుండా నేటి యువశక్తి నిర్వీర్యం కావడం ప్రపంచ మానవాళికే శాపంగా మారే ప్రమాదం ఉందని ఐఎల్ఓ తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. గత నాలుగు ఏండ్లుగా ప్రపంచ కార్మిక మార్కెట్లో యువత భాగస్వామ్యం పెరగడంతో పాటు రానున్న రెండేళ్ళలో కూడా మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని "అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఇంటర్నేషనల్ల లేబర్ ఆర్గనైజేషన్, ఐఎల్ఓ)" అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 12వ "గ్లోబల్ ఎంప్లాయిమెంట్ ట్రెండ్స్ (గెట్) ఫర్ యూత్ 2024" నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ అనంతరం 15 – 24 ఏండ్ల యువత చదువు, కొలువు లేదా శిక్షణల్లో ఏదీ చేయకుండా ఖాళీగా ఉన్న యువత నేడు పెద్ద ప్రపంచ సమస్యగా మారుతున్నదని విశ్లేషిస్తున్నారు. విద్యకు సాంకేతిక, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు దోడైతేనే యువ శక్తి సామర్థ్యాలు దేశాభివృద్ధికి దోహదపడతాయని తెలుసుకోవాలి. నేటి యువతకు సరైన మార్గనిర్దేశనం చేయాలనే సదుద్దేశంతో ప్రతి ఏట 17 నవంబర్ రోజు "అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం (ఇంటర్నేషనల్ స్టూడెండ్స్ డే)" పాటించుట కొనసాగుతున్నది.

కొలువు, చదువు లేదా శిక్షణలో లేని యువత : ఎలాంటి ప్రయోజనకరమైన పనులకు దూరంగా నిష్క్రియాత్మకంగా తిరుగుతున్న యువతను "నాట్ ఇన్ ఎంప్లాయిమెంట్, ఎడ్యుకేషన్ ఆర్ ట్రేనింగ్, ఎన్ఈఈటీ (ఉద్యోగం, చదువు లేదా శిక్షణ లేకుండా ఉన్న వారు) వర్గంగా భావించి అధ్యయనం చేశారు. 2023లో 13 శాతంగా నమోదైన నిరుద్యోగ రేటుతో 64.9 మిలియన్ల యువత ఉండగా 2019లో 13.8 శాతంగా గమనించ బడింది. 2024లో నిరుద్యోగ రేటు 12.8 శాతానికి తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అరాబ్ స్టేట్స్, తూర్పు ఆసియా, ఆగ్నేయ ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాల నిరుద్యోగ రేటు 2019తో పోల్చితే 2023లో అధికంగా కనిపించడం విచారకరం. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో గౌరవప్రదమైన ఉద్యోగాల కొరతతో నీట్ విభాగంలో యువత కొట్టుమిట్టాడుతున్నట్లు తెలుస్తున్నది. 2023లో ప్రతి ఐదుగురిలో ఒక్కరు, అనగా దాదాపు 20 శాతం వరకు ప్రపంచ యువత నీట్ స్థాయిలో ఉన్నట్లు తేలుతున్నది. మహిళల్లో దాదాపు 33.33 శాతం వరకు, అనగా ప్రతి ముగ్గురిలో ఒక్క మహిళ నీట్ దుస్థిలో ఉన్నట్లు విధితం అవుతున్నది. నీట్ కెటగిరీలో జింబాబ్వే యువత 32.2 శాతం, భారత్ 23.5 శాతం, నైజీరియా 13.9 శాతం, యూకే 12.8 శాతం, ఫ్రాన్స్ 11.8 శాతం, యూఎస్ 11.2 శాతం, జర్మనీ 7.5 శాతం, చైనా 5.9 శాతం యువత ఉన్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి.

వైపుణ్య విద్యకు దూరంగా యువభారతం:

భారత్‌లో 25 శాతం యువతరం, అందులో 38.1 శాతం యువతులు చదువులు, కొలువులు, శిక్షణలు లేకుండా నడి బజారులో నిస్సహాయంగా నిలబడి ఉన్నారని, అబ్బాయిలు 10.2 శాతం ఉన్న విషయం విస్మయాన్ని కలిగిస్తున్నది. మన దేశంలో 2019లో నీట్ పరిధిలో 31.2 శాతం యువత ఉండగా 2023లో 23.5 శాతానికి పడిపోవడం గమనించారు. ప్రపంచ నీట్ సగటు 20.4 శాతంతో పోల్చితే 2023లో భారత్ 23.5 శాతం నమోదు కావడం కలవరానికి కారణం అవుతున్నది. భారత్ పట్టణ ప్రాంతాల్లో 20.7 శాతం, గ్రామీణ భారతంలో 24.6 శాతం నీట్ కెటగిరీ యువత ఉన్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.

యువకులతో పోల్చితే యువతులు వెనుకంజ:

గౌరవప్రదమైన, అర్హతకు తగిన ఉద్యోగ ఉపాధులు లేక ప్రపంచ యువత అయోమయం, నిరాశానిస్పృహల్లో మగ్గుతునారని ఐఎస్ఓ నివేదిక వెల్లడిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా శాంతియుత సమాజ స్థాపనకు స్థిరత్వంతో కూడిన సమ్మిళిత సామాజిక న్యాయాలు అవసరం అవుతాయని, వీటితో మాత్రమే నేటి యువశక్తి సుస్థిరాభివృద్ధికి ఊతం ఇస్తుందని స్పష్టం అవుతున్నది. యువకులతో పోల్చితే యువతులు ఉద్యోగ సాధనలో వెనుకబడి ఉండడం (2023లో మాత్రం యువకుల నిరుద్యోగ రేటు 12.9 శాతం, యువతులకు 13 శాతం) గమనించారు. ప్రపంచవ్యాప్తంగా నీట్ యువతలో యువతులకు 28.1 శాతం, యువకులకు 13.1 శాతం నిరుద్యోగ రేటు నమోదు అయ్యింది. 2024లో ప్రపంచ నిరుద్యోగ రేటు కొంత పెరగవచ్చనే అంచనాలు మన కలవరానికి కారణం అవుతున్నాయి.

నీట్ సంక్షోభానికి ప్రధాన కారణాలు:

అందరికీ సమాన అవకాశాలు దొరక్క పోవడం, సామాజిక అసమానతలు పెరగడం, మధ్య తరగతి ఆపై యువతలో అధిక శాతం యువత మంచి ఉద్యోగాల్లో స్థిరపడడం గమనించారు. ఆర్థిక ఇబ్బందులు, మైనారిటీ వర్గాలు, గృహ పనుల్లో మగ్గిపోవడం, సంపన్న కుటుంబాల యువత పని చేయాల్సిన అవసరం లేదని భావించడం, విద్యార్హతలకు సరిపోయే నైపుణ్యాలు కొరవడడం, మంచి ఉద్యోగాల కోసం ఎదురు చూడడం, కాలేజీల్లో పరిశ్రమలకు అవసరమైన చదువులు అందకపోవడం, ఉన్నత చదువులకు స్తోమత్తు లేకపోవడం, సామాజిక కట్టుబాట్లలో ఇరుక్కుపోవడం, విద్యావ్యవస్థ బలోపేతం కాకపోవడం, మహిళలు నీట్ సమస్యల చట్రంలో అధిక శాతం నలుగుతున్నట్లు, వారి భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతున్నట్లు తేలుతున్నది. అవాంతరాలను అధిగమిస్తూ నేటి ప్రపంచ యువత తమ నైపుణ్యాలు పెంచుకుంటూ, ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఆకర్షణీయ ఉద్యోగాల్లో స్థిరపడడానికి ప్రణాళికలు అమలు పరుచుకోవాలని, ప్రభుత్వాలు కూడా ఈ దిశగా పటిష్ట అడుగులు వేయాలని సూచిస్తున్నారు.

2023–24 వివరాల ప్రకారం 15 ఏండ్లు దాటిన యువత లేబర్ ఫోర్స్ పారిటిసిపేషన్ రేటు 60.1 శాతంగా నమోదు కావడం గమనించాల్సిన అంశం. అధిక ఆదాయం కలిగిన అభివృద్ధి చెందిన దేశాల్లో 17 శాతం యువత తాత్కాలిక ఉద్యోగాల్లో ఉండగా, 76 శాతం యువత శాశ్వత ఉద్యోగాల్లో స్థిరపడ్డట్లు తెలుస్తున్నది. మధ్య ఆదాయ దేశాల్లో 17 శాతం స్వయం ఉపాధుల్లో, 22 శాతం తాత్కాలిక ఉద్యోగాల్లో, 57 శాతం శాశ్వత ఉద్యోగాల్లో పని చేస్తున్నట్లు తేలింది. రానున్న ఈ సంక్షోభాన్ని గుర్తించి నేటి యువతను సన్మార్గంలోకి తీసుకువచ్చి, ప్రపంచ మానవాళి అభివృద్ధికి దోహదపడే విధంగా మలుచుకోవడానికి అన్ని వర్గాలు సమిష్టి కృషి చేయాలని కోరుకుందాం.


# ప్రాచీన గ్రంథాలను పరిరక్షించాలి పిల్లలలో పఠనాసక్తిని పెంచాలి



జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చినిగిన చొక్కా అయినా తొడుక్కో.. కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం. ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పిన మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మారు మ్రోగుతూనే ఉంటాయి. నేను నా భార్య బిడ్డల కన్నా పుస్తకాలనే ఎక్కువగా ప్రేమిస్తాను. "పుస్తకాలు దీపాల వంటివి. వాటి వెలుతురు మనోమాలిన్యమనే చీకటిని తొలిగిస్తుంది"... భారత రత్న ప్రపంచ మేధావి అంబేద్కర్ మాటలు మనకు నిత్య జ్ఞాపకాలే. పుస్తకం జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది. ఆనందాన్నిస్తుంది, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుంది. అలవాట్లను మారుస్తుంది. వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది. జీవితానికి మార్గనిర్దేశం చేస్తుంది. తరాల మధ్య వారధిగా, జ్ఞానాన్ని పంచే మాధ్యమంగా పుస్తకం మనిషి జీవితంలో విడదీయరాని భాగం. కాలం ఎంతగా మారినా పుస్తక ప్రియులకు కొదవేలేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ ఇతరములు ఎన్ని దరిజేరుతున్నా. పుస్తకం విలువ మాత్రం చెక్కుచెదర లేదు. మానవ మేధస్సును, విజ్ఞానాన్ని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహద పడుతున్నాయి. ఒక్కసారి విజ్ఞాన సముపార్జన తృష్ణ మొదలైంది అంటే, తుదివరకు అది మనిషి జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. నిత్య నూతన విజ్ఞానాన్ని అందించేది పుస్తకం. అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలం లోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి ఆయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సర స్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్యశాస్త్రం హాలుని "గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాల లాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షిం చాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయిం చడానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్ మన దేశ తత్వ సాహిత్యాన్ని తిరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికుల సందర్శనలకు హేతువులై నాయి. చైనా, టిబెట్, అఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముం దు వేద వ్మాయం శృత సాహిత్యంగా ఉండేది. శృతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరిణామాల క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు ప్రస్తాన త్రయం, భారత, భాగవత, రామాయణాలు, ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపంచంలో ఏజాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావని సర్వ ప్రపంచానికి ద్యోతక మైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదులు దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతులు ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడుకునేది. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మికాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటే మిటి... వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథంలోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ఈ విషయాలను అర్థం చేసుకుని, గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పఠనాసక్తిని పెంపొందించే కృషి జరగాలి. అలాగే అపూర్వ, అపురూప, అమూల్య ప్రాచీన గ్రంథాల పరిరక్షణ పట్ల బాల్యం నుండే పిల్లలలో అవగాహన కల్పించాలి.

# ఆరాధ్య దైవంగా పూజలు అందుకున్న లాలాజీ


సందర్భాలను బట్టి త్యాగాలు ఎందరు చేసినా, కొందరి త్యాగాలే దేశ చరిత్రలో నిలిచి పోవటం సత్యం. అలా నిలిచి పోయిన చారిత్రక వ్యక్తుల జాబితాలో అగ్ర నేతల సరసన ఉంటారు లాలా లజపతి రాయ్. లాలాజీగా ముద్దుగా పిలుచుకునే లజపతి రాయ్ జీవితం భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక మైలు రాయి. ఆనాటి ప్రజలను ఎందరినో ఆయన భావాలు, త్యాగాలు ప్రభావితం చేశాయి. లాలాజీ పిలుపు దేశ ప్రజల గుండెలలో మారుమోగి, లక్షలాది మంది భారతీయులు స్వాతంత్ర్య ఉద్యమంలోకి దిగి, ఆ మహా యజ్ఞంలో సమిధలు అయినారు. కోట్లాది ప్రజలకు ఆరాధ్య దేవతగా లాలాజీ వీర పూజలు అందు కున్నారు. స్వదేశీ ఉద్యమాన్ని, ఆర్య సమాజాన్ని, అతివాద రాజ కీయాలను సమన్వయ పరచిన లాలా లజపతిరాయ్ భారత జాతీయ అగ్ర నాయకులలో ఒకరు. లాల్ – బాల్– పాల్ గా ప్రసిద్ధి చెందిన లాల్ (లాలా లజపత్ రాయ్), బాల్ (బాలగంగాధర తిలక్), పాల్ (బిపిన్ చంద్రపాల్) త్రయంలో ఒకరిగా భారతదేశ చరిత్రలో లజపతిరాయ్‌కి ఖ్యాతి ఉంది. లాల్ అంటే లజపతిరాయ్. బెంగాల్ విభజన సమయంలో ఆ మహానుభావులు ముగ్గురూ జాతిని కదిలించిన తీరును బట్టి అలా పిలవడం పరిపాటి. కానీ లజపతి రాయ్‌కి అంతకు మించిన ఘనత ఎంతో ఉంది. ఆయన బహుముఖ ప్రజ్ఞశాలి. లజపతి రాయ్ ఉద్యమ కారుడు. అతి వాదుల వైపు మొగ్గిన వారాయన. గొప్ప మేధావి, రచయిత, సంస్కర్త. కార్మికోద్యమ నిర్మాత. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజపతి రాయ్ జనవరి 28, 1865న పంజాబ్‌లోని ధుడికెలో జన్మిం చారు. లాహోర్‌లో న్యాయ విద్య అభ్యసిస్తున్నప్పుడు స్వాతంత్ర్యో ద్యమం వైపు దృష్టి సారించారు. అదే సమయంలో స్వామి దయా నంద సరస్వతి భావాలవైపు మొగ్గు చూపారు. "ఆర్య సమాజం నా తల్లి, వైదిక ధర్మం నా తండ్రి" అన్నారు లాలా లజపతి రాయ్. 1877లో ఆర్య సమాజ్ సభ్యుడిగా ఉంటూనే ఆర్య గెజిట్‌కు సంపాద కత్వం వహించారు. ఆ తర్వాత భారత జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించి 1920లో కలకత్తాలో జరిగిన ప్రత్యేక సమావేశానికి అధ్యక్షుడిగా ఎన్నికైనారు. 1920 సంవత్సరంలో లాలా లజపతి రాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఎఐటి యుసి ఏర్పడింది. హిందూమహాసభ, లోక్ సేవా మండల్ సంస్థలు ప్రారంభించారు. 1921లో సర్వెంట్స్ ఆఫ్ పీపిల్స్ సొసైటి పేరుతో




స్వచ్ఛంద సంస్థను నెలకొల్పారు. జాతీయోద్యమంలో "పంజాబ్ కేసరి"గా పేరు పొందారు. ఆర్యసమాజ్, యంగ్ ఇండియా, అన్ హ్యాపి ఇండియా, ఇంగ్లండ్స్ డెబ్ట్ టు ఇండియా తదితర పుస్తకాలు రచించారు. 1928లో సైమన్ కమీషన్ భారత్ వచ్చినప్పుడు అందులో భారతీయు లెవరూ సభ్యులుగా లేనందున సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా బాయ్‌కాట్ ఉద్య మాలు జరిగాయి. అక్టోబరు 30, 1928లో సైమన్ కమీషన్ లాహోర్ వచ్చినప్పుడు లాలా లజపతిరాయ్ సైమన్ కమీషన్ వ్యతిరేక ఉద్య మానికి నాయకత్వం వహించి సైమన్ గో బ్యాక్ అని నినదించారు. పోలీస్ సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ ఆదేశాలతో జరిగిన లాఠీ చార్జిలో లజపతిరాయ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఆ గాయాల తోనే నవంబరు 17, 1928న లజపతిరాయ్ ప్రాణాలు కోల్పోయారు. బ్రిటిష్ పోలీసు ఉన్నతాధికారి విచక్షణ రహితంగా కొట్టిన లాఠీ దెబ్బలతో కన్ను మూసిన లాలా లజపతిరాయ్ ఆ క్షణంలో మరొక శాపం కూడా ఇచ్చారు. 'ఇవాళ నా గుండెల మీద పడిన లాఠీ దెబ్బలు బ్రిటిష్ సామ్రాజ్య శవపేటికకి చివరిగా కొట్టిన మేకులవుతాయి.' భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరులలో ఒకరుగా చిరస్థాయిగా నిలిచి పోయారు లాలాజీ. లాలేజీకి భారతీయులు పంజాబ్ కేసరి అనే బిరుదును నొసంగారు. ఆయన పంజాబ్ నేషనల్ బ్యాంకు మరియు లక్ష్మి ఇన్సూరెన్స్ కంపెనీల స్థాపకులు. "నేను మరణించ వచ్చు, కాని నానుండి వెలువడే ప్రతి నెత్తురు చుక్క నుండి లక్షలాది స్వాతంత్ర్య సమర యోధులు ఉద్భవిస్తారు" అని ప్రకటించిన లాలాజీ మాట నిజం అయింది. ఆయన మరణా నంతరం స్వాతంత్ర్యోద్యమం మరింతగా విస్తృతం అవుతుందని తెలిసిన భవిష్యత్ దార్శనికుని జీవితం భారతీయులకు స్ఫూర్తిదాయకం. "అమాయక పౌరుల మీద దాడులకు దిగే ప్రభుత్వానికి నాగరిక ప్రభుత్వమని చెప్పుకునే హక్కు లేదు. అలాంటి ప్రభుత్వాలు ఎక్కువ కాలం కొనసాగలేవు కూడా". స్వాతంత్ర్య పోరాట చరిత్రలో పంజాబ్ సింహమంటూ కీర్తి పొందిన లాలా లజపతిరాయ్ ఒక సందర్భంలో అన్నమాటలివి. ఆ మాటలు ఆయన కన్నుమూసిన రెండు దశాబ్దాలకు నిజమ య్యాయి. లాలాజీ చరిత్ర ఏనాటిదో కావచ్చు. ఆనాటి సాంఘ్నిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులకు, ఈనాటికి పొత్తు లేకపోవచ్చు. వ్యక్తులకు గొప్పతనం కేవలం ఆపాదించటం వలన వస్తుందా, ఆపాదించుకుంటే చరిత్రలో అది నిలుస్తుందా, సామాన్యులు మాన్యులవటం ఏ ఏ విషయాలపై ఆధారపడి ఉంటుంది, సామాన్య కుటుంబాల నుండి అసామాన్యులు ఉద్భవించటం జరిగే పనేనా అనే విషయాలకు సమాధానం లాలాజీ చరిత్ర నుండి వస్తుంది. అందుకే లాలాజీ చరిత్ర స్మరణీయం, పఠనీయం.

# విద్యార్థి దశలోనే బంగారు భవితకు పునాది

విద్యార్థుల పోరాటానికి , వారి బలిదానానికి గుర్తుగా నవంబర్ 17వ తేదీని అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవంగా జరుపు కుంటారు. 1939 లో సామ్రాజ్య విస్తరణ కాంక్షతో నాజీలను పొరుగు దేశాలతో యుద్ధానికి తరలించాడు ... హిట్లర్. ఈ క్రమంలో జకోస్లోవేకియా దేశంలో ప్రాగ్ నగరములోని విశ్వవిద్యాలం లోనికి నాజీ సేనల ప్రవేశాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. తమ ప్రవేశాన్ని నిలవరించిన విశ్వ విద్యాలయ విద్యార్థులపై పాశవికంగా కాల్పులు జరిపి పదిమంది విద్యార్థి నాయకులను సంహరించి మరో 1200 మందిని నాజీలు సృష్టించిన కాంసంట్రేషన్ క్యాంప్ అనే నరకం లోనికి తరలించారు. ఆ సంఘటన జరిగింది 1939 నవంబర్ 17 న. ఆ తర్వాత రెండేళ్ళకు లండన్ లో సమావేశమైన అంతర్జాతీయ విద్యార్థుల సమైక్య మండలి నాటి వీరోచిత విద్యార్థి పోరాటానికి, వారి బలిదానానికి గుర్తుగా నవంబర్ 17 ను " అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం" గా ప్రకటించింది. అయితే పోరాటాలు మాత్రమే విద్యార్థి జీవితంలో ముఖ్యమైనవి కావు. ప్రతి విద్యార్థికి లక్ష్య నిర్దేశం అత్యవసరం, అనివార్యం. భారత దేశంలో 2004లో ముంబైలో ప్రపంచ సామాజిక సదస్సు నవంబర్ 17న జరిగింది. అంతర్జాతీయ విద్యార్థి సంఘాలు, జాతీయ సంఘాలు, ఇటాలియన్ సంఘాలు హాజరయ్యాయి. విద్యార్థుల అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన అంశాలపై చర్చించాయి. విద్య "కొరకై" అర్థించువాడు 'విద్యార్థి. కాని నేడు విద్యార్థి అనే పదానికి పరిమితి కుదించి స్కూలు, కాలేజీ , విశ్వ విద్యాలయములలో చదివే వారినే విద్యార్థులుగా భావిస్తున్నారు . కాలంతో పాటే అన్నీ మారాయి... అంతే వేగంగా చదువుకునే విద్యార్థుల్లో కూడా మార్పులు చోటు చేసుకున్నాయి... ఒకప్పుడు ఐదేళ్లు నిండితే కాని అక్షరాభ్యాసం చేసి పాఠశాలల్లో చేర్చే వారు కాదు... అది మారి రెండేళ్ల ప్రాయానికే పూర్వ ప్రాథమిక పాఠశాలలు... నర్సరీ విద్యలు, కాన్సెప్ట్ పాఠశాలలు అంటూ ఏమీ తెలియని, అడుగులు సరిగా వేయలేని వయస్సులో బడిబాట పట్టి పసి వయసులోనే విద్యార్థిగా మారుతున్నాడు. పలక బలపం పట్టి అఆఇఈలు దిద్దే చేతులు పెన్ను పేపరు పట్టి ఎబిసిడిలు రాస్తున్నాయి. ఒకప్పుడు ఐదవ తరగతి దాటితే ఆరులో ఇంగ్లీష్ విద్య అందుబాటు లోకి వచ్చేది. అమ్మా... ఆవు అంటూ పలికే నాలుకలు ఎ ఫర్ ఆపిల్.. బి ఫర్ బాల్ అనే శబ్దాలను ఉచ్చరిస్తున్నాయి... పలకా బలపం మాయమై పెన్ను పేపరుతోనే చదువులు మొదలవుతున్నాయి. పరిసరాల విజ్ఞానం అంటూ అంతో ఇంతో చదివే వయసులోనే కంప్యూటర్ ముందు కూర్చొని చేతిలో మౌస్ తీసుకొని ప్రపంచ పరిజ్ఞానాన్ని, అంతరిక్ష రహస్యాలు తెలుసుకునే స్థాయికి ఎదిగ చూస్తున్నారు విద్యార్థులు... ఐదేళ్లు నిండిన తర్వాత బడి దుమ్మాలు కొట్టే దశ నుండి ఎప్పుడు బడివేళ అవుతుందా అని ఎదురు చూసే విధంగా తయారయ్యారు నేటి విద్యార్థులు. పాఠశాల సమయంలోనే ఆటలకు ప్రాధాన్యం ఇచ్చే రోజులు పోయి పుస్తకాల్లో మునిగే స్థితికి మారాయి. బాల భానుని లేలేత కిరణాలు పడీ పడడంతో కాలంతో పరుగులు తీస్తూ చకచకా తయరై డ్రెస్సులు, మోయలేనంత బరువున్న పుస్తకాల బ్యాగులతో స్కూలు బస్సుల్లో కాన్వెంట్ చదువులంటూ పరుగులు. వచ్చి రాగానే ట్యూషన్‌లు, ఆలోపు స్పెషల్ క్లాసులు ఇలా నిద్రించే సమయం తప్ప ఆడిపాడే వయస్సంతా అక్షరాలతో కుస్తీ పడుతూనే కాలం వెళ్లదీస్తున్నారు విద్యార్థులు. ఒకప్పుడు ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యలు చదవాలంటే మహా నగరాలకు వెళ్లాల్సి వచ్చేది... మారిన కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రొఫెషనల్ విద్యలు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు సదరు విద్యాభ్యాసంపై ఆసక్తి కనబరుస్తున్నారు. జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనది, మరువలేనిది. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంటుంది. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలి . ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించు కోవడం ద్వారానే ఉపాధి అవకాశాలు పొందేందుకు వీలుంటుంది. విద్యార్థులు విద్యార్థి దశను వృధా చేయకుండా జీవితానికి పూలబాట వేసుకునేందుకు వినియోగించు కోవాలి. అదేవిధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి. డిగ్రీ కోసం కాక విజ్ఞానము కోసం తపించే వారంతా నిజమైన విద్యార్థులని ప్రపంచము నేడు అంగీకరిస్తుంది. మన దేశములో పురాతన శాసనాల గురించి, ప్రాచీన గ్రంధాల గురించి , చరిత్ర , ఆర్కియాలజీ, వివిధ శాస్త్రాలలో, అంశాలలో కృషి చేసి పేరెన్నికగన్న చాలా మందికి డిగ్రీలు లేవు. అయినప్పటికీ ఆయా అంశాలలో నిష్ణాతులు వారు. నిత్య విద్యార్థులుగా శ్రమిస్తారు. విద్యను ఆర్జించడానికి వయసుతో సంబంధం లేదు. ప్రతిఒక్కరూ జీవించి ఉన్నంత కాలము ఏదో ఒక




కొత్త విద్యను నేర్చుకుంటూనే ఉంటారు. కనుక ప్రతి ఒక్కరిని విద్యార్థిగానే భావించాల్సి వుంటుంది. వయసుతో సంబంధం లేనిది విద్య అని అర్థము చేసుకున్నందునే వయోజన విద్య పథకము మొదలైనవి అమలు చేశారు. గృహిణి , ఉద్యోగి , ఏస్థాయిలో, ఏ వయసులో ఉన్నవారైనా విద్యార్థిగా ఆలోచించ వచ్చున్నది నేటి భావన. విజ్ఞానము సంపాదించడం , అదికూడా సక్రమ మార్గంలో ఉండడం , కృషి , పట్టుదల , క్రమశిక్షణ మున్నగునవి విద్యార్థికి ఉండాల్సిన లక్షణాలు. పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల అవగాహన విద్యార్థికి అదనపు లక్షణాలు. తాను ఆర్జించిన విద్యను సక్రమ మార్గములో వినియోగిస్తూ విద్యార్జనకు అంతం లేనన్నది గ్రహించిన వాడే నిజమైన విద్యార్థి. వారే సమాజానికి ఉపయోగ పడతారు. అలాగే విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి. సామాజిక బాధ్యతతో కూడిన నైతిక విలువలను పెంపొందించు కోవాలి. నవసమాజ నిర్మాణ స్థాపకులుగా ఎదగాలి. అదే అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవ సందేశము.

# కాంగ్రెస్..బీజేపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ అమలు చేయాలే

- న్యాయబద్ధమైన రిజర్వేషన్‌లు అమలుచేయాలన్నదే బీసీల ఆకాంక్ష
- కాకా కలేల్కర్ కమీషన్ తుంగలో తొక్కినట్లే మానీఫెస్టోను అవమానిచిండ్లు
- మానీఫెస్టోతో అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- రిజర్వేషన్‌లు లేకుండా ఎన్నికలకు పోతే బీసీ సమాజం ఊరుకోదు
- పార్టీలు...కులాలకు అతీతంగా బీసీ హక్కుల కోసం పోరాటం చేయాలే
- రన్ ఫర్ జస్టిస్‌తో బీజేపీ..కాంగ్రెస్ ప్రభుత్వాలు కళ్లు తెరువాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్‌లు అమలు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో రామగిరి రాణిరుద్రమదేవి స్టేడియం నుంచి పన్నూర్ సెంటర్ వరకు చేపట్టిన రన్ ఫర్ జస్టిస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్‌లను బీసీ సమాజం కోరుకుంటుందని, న్యాయబద్ధమైన రిజర్వేషన్‌లు ఖచ్చితంగా అమలు చేయాలన్నదే బీసీల ఆకాంక్షఅని ఆయన అన్నారు. దేశంలో రాష్ట్రంలో సింహబాగం పాలించిన పాలకులు బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అర్థం చేసుకుని పాలించలేదన్నారు. ఇప్పటికి రిజర్వేషన్‌లు అడుగుతున్నారంటే పాలకులు అవమానపడాలని ఆయన అన్నారు. కులవృత్తులను ఆధారంగా పనిచేసి రక్తాన్ని ధారపోసి కట్టిన టాక్సీలతో ప్రభుత్వాలను నడిపిస్తున్న పాలకులకు అవగాహనలేదని, కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు కళ్లు తెరువాలని ఆయన అన్నారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్ గురించి చెప్పే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు, రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరిగే నాయకులకు రాజ్యాంగం అర్థం అయితే వెంటనే రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన హితవు పలికారు. అంటరానితనం, వివక్ష, ఆకలితో ఈ సమాజం ఉండకుండా పైకి తీసుకెళ్లే బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మానీఫెస్టోలో అనేక అంశాలను పెట్టిందని, బీసీలకు ఉద్యోగ, రాజకీయ, విద్యా పరంగా రిజర్వేషన్‌లతో పాటు వృత్తి పరంగా రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ అంశాలను విస్మరించిందన్నారు. ఆనాడు కాకా కలేల్కర్ కమీషన్‌ను తుంగలో తొక్కినట్లు ఈనాడు తన మానీఫెస్టోను అవమానపర్చుకుంటుందని ఎద్దేవా చేశారు. చట్టపరంగా ఏ విధంగా రిజర్వేషన్‌లు తీసుకోవాలే ఆలోచించకుండా ఈ సమాజంలో అరచేతిలో ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని తెలిసినా భయం లేకుండాపోయిందన్నారు. రిజర్వేషన్‌లు లేకుండా ఎన్నికలకు వెళ్లే బీసీ సమాజంఅగ్నిగుండంలో వేస్తుందనే విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. ఆనాడు మానీఫెస్టోతో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఈనాడు రాజకీయ రిజర్వేషన్‌లే కాకుండా విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ , కార్పోరేషన్‌లలో ఎంబీసీ కమీషన్ వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటి వరకు చిత్తశుద్ధితో పనిచేయలేదని విమర్శించారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్‌ఫర్ జస్టిస్ కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలకు కళ్లు తెరిపిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ హక్కుల కోసం కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, బీజేపీ, కాంగ్రెస్‌లో ఉన్న బీసీలు సైతం ఈ కార్యక్రమానికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సంఘం, ఏ పార్టీలో ఉన్నా బీసీ జేఏసీతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ బీజేపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ అమలు చేయాలే

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి (మంథని)నవంబర్ 16(వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్‌లు అమలు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో రామగిరి రాణిరుద్రమదేవి స్టేడియం నుంచి పన్నూర్ సెంటర్ వరకు చేపట్టిన రన్ ఫర్ జస్టిస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్‌లను బీసీ సమాజం కోరుకుంటుందని, న్యాయబద్ధమైన రిజర్వేషన్‌లు ఖచ్చితంగా అమలు చేయాలన్నదే బీసీల ఆకాంక్షఅని ఆయన అన్నారు. దేశంలో రాష్ట్రంలో సింహబాగం పాలించిన పాలకులు బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అర్థం చేసుకుని పాలించలేదన్నారు. ఇప్పటికి రిజర్వేషన్‌లు అడుగుతున్నారంటే పాలకులు అవమానపడాలని ఆయన అన్నారు. కులవృత్తులను ఆధారంగా పనిచేసి రక్తాన్ని ధారపోసి కట్టిన టాక్సీలతో ప్రభుత్వాలను నడిపిస్తున్న పాలకులకు అవగాహనలేదని, కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పాలకులు కళ్లు తెరువాలని ఆయన అన్నారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్ గురించి చెప్పే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు, రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరిగే నాయకులకు రాజ్యాంగం అర్థం అయితే వెంటనే రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన హితవు పలికారు. అంటరానితనం, వివక్ష, ఆకలితో ఈ సమాజం ఉండకుండా పైకి తీసుకెళ్లే బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మానీఫెస్టోలో అనేక అంశాలను పెట్టిందని, బీసీలకు ఉద్యోగ, రాజకీయ, విద్యా పరంగా రిజర్వేషన్‌లతో పాటు వృత్తి పరంగా రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ అంశాలను విస్మరించిందన్నారు. ఆనాడు కాకా కలేల్కర్ కమీషన్‌ను తుంగలో తొక్కినట్లు ఈనాడు తన మానీఫెస్టోను అవమానపర్చుకుంటుందని ఎద్దేవా చేశారు. చట్టపరంగా ఏ విధంగా రిజర్వేషన్‌లు తీసుకోవాలే ఆలోచించకుండా ఈ సమాజంలో అరచేతిలో ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని తెలిసినా భయం లేకుండాపోయిందన్నారు.

రిజర్వేషన్‌లు లేకుండా ఎన్నికలకు వెళ్లే బీసీ సమాజంఅగ్నిగుండంలో వేస్తుందనే విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. ఆనాడు మానీఫెస్టోతో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఈనాడు రాజకీయ రిజర్వేషన్‌లే కాకుండా విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్‌లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ , కార్పోరేషన్‌లలో ఎంబీసీ కమీషన్ వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటి వరకు చిత్తశుద్ధితో పనిచేయలేదని విమర్శించారు. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్‌ఫర్ జస్టిస్ కాంగ్రెస్ బీజేపీ ప్రభుత్వాలకు కళ్లు తెరిపిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ హక్కుల కోసం కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, బీజేపీ, కాంగ్రెస్‌లో ఉన్న బీసీలు సైతం ఈ కార్యక్రమానికి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సంఘం, ఏ పార్టీలో ఉన్నా బీసీ జేఏసీతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆరెస్ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# కార్తీక వనసమారాధనల్లో పొంగులేటి సందడి

-సామాజిక ఐక్యతే అభివృద్ధికి మూలం : - మంత్రి



ఖమ్మం ,నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): సత్తుపల్లికొత్తగూడెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని సత్తుపల్లి, కొత్తగూడెం ప్రాంతాలలో పలు సామాజిక వర్గాలు నిర్వహించిన కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా సత్తుపల్లి పట్టణంలోని గౌరీగూడెంలో ఉన్న మామిడి తోటలో జరిగిన రెడ్డి వారి కార్తీక మాస వనసమారాధనలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ... కార్తీక వనసమారాధనలు మనసంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను, కుటుంబ బంధాల అనురాగాన్ని దృఢపరుస్తాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేసినప్పుడే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం నిర్వహించిన వనసమారాధన కార్యక్రమంలోనూ మంత్రి ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. అనంతరం మంత్రి కొత్తగూడెం రైటర్ బస్తీలో ఆర్యవైశ్య సంఘం నిర్వహించిన కార్తీక మాస వనసమారాధనలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుంచి లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం మామిడి తోటకు వెళ్లి అక్కడ జరిగిన రెడ్డి సంఘం వనసమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అందరితో కలిసి భోజనం చేశారు. మంత్రి పర్యటన సందర్భంగా ఈ ఈ ప్రాంతాలన్నింటా సందడి వాతావరణం నెలకొంది.

# అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య వన సమారాధన కార్యక్రమం

- ఆర్యవైశ్యులు ఐక్యమత్యంతో ఎదగాలి
- జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు







మధిర,నవంబర్ 16 (వుదయంప్రతినిధి): ఆర్యవైశ్య వన సమారాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా మధిర ఆర్యవైశ్య వన సమారాధన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. మధిర పట్టణంలోనికి ఆత్కూరు గ్రామంలోని అబ్బురి వారి మామిడి తోటలో ఆర్యవైశ్య బంధుమిత్రులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ముందుగా అవుదానుల భాస్కర శర్మ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు నిర్వహించే వన సమారాధన కార్యక్రమాన్ని చూసి ప్రతి ఒక్క సామాజిక వర్గంలో వన సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఇది ఆర్యవైశ్యుల గొప్పతనమని కొనియాడారు. ముఖ్యంగా ప్రతి ఒక్క ఆర్యవైశ్యులు పిల్లలను బాగా చదివించాలని చదువుతూనే ఏదైనా సాధ్యమవుతుందని ఆస్తులు ఉన్నా లేకున్నా చదువు ఎక్కడికి పోదని ప్రతి ఒక్కరూ పిల్లలను చదివించాలని అన్నారు. ఆర్యవైశ్య సమాజం ఏకతాటిపై వచ్చి అభివృద్ధి దిశగా అభివృద్ధి చేయాలని మన సమాజానికి మనమే బలం మన కోసం ఎదురుచూసేది ఎవరు లేరని ఒకరి సమస్య అందరిగా భావిస్తేనే మన శక్తి పెరుగుతుందని అన్నారు. ఆర్యవైశ్యుల ఐక్యతే మనకు గొప్ప ఆయుధమని ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని అన్నారు. విద్య ఉద్యోగాలు రాజకీయాలలో ఆర్యవైశ్యులు ముందుకు రావాలని అన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గ్రంధి ప్రవీణ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో చక్కటి హెల్త్ పాలసీ అందుబాటులో ఉన్నదని ప్రతి ఒక్క ఆర్యవైశ్యులు జిల్లాలోని సుమారు 10 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్య నిమిత్తం ఖర్చులో 70 శాతం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ తరపున జిల్లా నాయకత్వం మాట్లాడినట్టు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క ఆర్యవైశ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులకు మహిళలకు ఏర్పాటుచేసిన కల్చరల్ ప్రోగ్రామ్స్ ప్రతి ఒక్కరిని ఎంతో ఆకట్టుకున్నాయని ప్రతి ఒక్కళ్ళు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు,మిరియాల వెంకటరమణ గుప్తా,కోన జనార్ధన రావు,రంగా అప్పారావు,రంగా హనుమంతరావు,దేవిశెట్టి రంగారావు,రంగా శ్రీనివాసరావు, కుంచం కృష్ణారావు,దోకుపర్తి సత్యంబాబు,వంగవీటి రాజశేఖర్, దాచేపల్లి రాము,చలువాది శ్రీనివాసరావు,వనమా కిరణ్, పుల్లఖండం చంద్రశేఖర్, గుండెల ముత్తయ్య,వందనపు శ్రీనివాసరావు నేరెళ్ల శ్రీనివాసరావు సముద్రాల పురుషోత్తం మురళి కాజా చక్రధర్ రావు కేతేపల్లి సతీష్ ఇరుకుల్లా సురేష్, చల్లా సత్యనారాయణ,వేముల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బేకరీ, హెూటళ్ల మాయాజాలం

- నాణ్యత పరిమాణాలు శూన్యం,
- అధిక ధరలు జేబుకు చిల్లు,



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 16(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలు మండలాల్లో హెూటల్,బేకరీ, స్వీట్ హౌస్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లలో, నాణ్యత పరిమాణాలు పాటించకుండా నిర్వహణ కొనసాగిస్తున్నారని ప్రజలలో ఆరోపణలు వినిపిస్తున్నాయి కాటారం, మహాదేవపూర్ మండల కేంద్రాలతో పాటు మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, సూరారం, అంబటిపల్లి, గ్రామాలలోని పరిసర ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వెలిసిన బేకరీ, హెూటలలో, ఫాస్ట్ ఫుడ్, సెంటర్లలో నాణ్యత పరిమాణాలు పూర్తిగా లోపించాయని అధిక ధరలతో వినియోగదారులను దోచుకుంటున్నారని ప్రజలు తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు నాణ్యత శూన్యంగా ఉన్నప్పటికీ ధరలు అధికంగా ఉండడం వల్ల తమ జేబులకు చిల్లు పడుతుందని వినియోగదారులు ఆవేదన చెందుతున్నారు ముఖ్యంగా బేకరీలలో వాడే ప్రమాదకర రంగులు కెమికల్స్ గడువు తేదీ ముగిసిన పదార్థాలు విక్రయించడం వల్ల కొనుగోలు చేసిన చిన్నారుల ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు హెూటల్ టిఫిన్ సెంటర్లలో పరిశుభ్రత పాటించకుండా నాణ్యత పరిమాణాలు పాటించకుండా వాడిన నూనెనే వాడుతూ పూరీలు, పకోడీలు, బజ్జీలు, బోండాలు వడలు, తయారు చేస్తూ విక్రయిస్తూ వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి, బేకరీలలో పిల్లల తల్లిదండ్రులు కొనుగోలు చేసే కేకులు, దిల్ పసంద్, ఎగ్ పఫ్, కర్రీ ఫఫ్, బన్నులలో నాణ్యత లేకపోవడం గడువు తీరిన వస్తువులను వాడుతూ నాణ్యత పరిమాణాలు పాటించకుండా అమ్ముడు పోనీ కేకులు బన్నులను రోజుల తరబడి నిల్వ ఉంచి అమ్మడం వల్ల వాటికి ఫంగస్ వ్యాపిస్తుంది



అని ఫంగస్ విషయాన్ని కప్పిపుచ్చడానికి కేకులకు అదే రంగు వేసి అమ్ముతున్నారని వినియోగదారులు మండిపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి ఫుడ్ సేఫ్టీ పరిమాణాలను ఏమాత్రం పట్టించుకోకుండా బేకరీలు హెూటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఉత్పత్తులను తయారు చేస్తున్నారని అందమైన అలంకరణలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి మహాదేవపూర్ మండలంలోని బేకరీలలో స్వీట్ హౌస్లలో నాణ్యత పరిమాణాలు పాటించకుండా గతంలో ఎన్నో సంఘటనలు చోటు చేసుకున్న పలువురు యువకులు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు చుట్టపు చూపుగా వచ్చి నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి వెళ్తున్నారని స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి సంబంధిత శాఖ అధికారులు స్పందించి నాణ్యత పరిమాణాలు పాటించకుండా కొనసాగే బేకరీలపై హెూటళ్లపై స్వీట్ హౌస్ లపై ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.? ఈ విషయంపై వుదయం ప్రతినిధి సంబంధిత శాఖ అధికారికి వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?

# కమ్మవారి కష్టం ప్రపంచం గుర్తించిన విలువ



ఖమ్మం ,నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): కార్తీక మాస సందర్భంగా కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చేరుకూరి వారి మామిడితోటలో నిర్వహించిన వనసమారాధన కార్యక్రమం సందడిగా జరిగింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో కుటుంబాలు తరలివచ్చి పూజలు, వనభోజనాల్లో పాల్గొని కార్యక్రమానికి విశేష స్పందన చూపించారు. మామిడితోట మధ్య ప్రత్యేకంగా అలంకరించిన పూజా మండపం, దీపాలతో తీర్చిదిద్దిన దేవాలయ వాతావరణం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్మ కులం ఎక్కడ ఉన్నా అక్కడ అభివృద్ధి జరుగుతుందని, కృషి, నిబద్ధత, పట్టుదల వల్లే అన్ని రంగాల్లో కమ్మవారు గుర్తింపు పొందుతున్నారని అన్నారు. వ్యవసాయాన్ని పునాది చేసుకుని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలపరిచిన వర్గం కమ్మవారేనని గుర్తుచేశారు. గ్రామీణాభివృద్ధి, సాగు విస్తరణ, సామాజిక సేవల్లో కమ్మ సంఘాలు చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు. ఎంఎల్సీ తాతా మధు మాట్లాడుతూ వ్యవసాయం నుంచి ఐటీ వరకు ప్రతి రంగంలో కమ్మవారి ముద్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రపంచంలోని ఏ దేశానికెళ్లినా కమ్మవారు ఎదిగి తమ ప్రతిభను చాటుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. కష్టం అనేది కమ్మ కుల లక్షణమని, అదే ఈ వర్గాన్ని ముందుకు నడిపే శక్తి అని పేర్కొన్నారు. యువత చరిత్రను తెలుసుకుని సమాజాభివృద్ధిలో బాధ్యతగా పాల్గొనాలని సూచించారు. కార్యక్రమానికి మాజీ ఎంఎల్సీ పొట్ల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, %స్త్రశీ% రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వనసమారాధనలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రుద్రాభిషేకం, దీపారాధన, వనపూజలు పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి. కుటుంబసభ్యులు కలిసి పూజలు చేయడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పిల్లల కోసం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల కోలాటాలు, హరతులు కార్యక్రమానికి మరింత అందాన్ని తెచ్చాయి. పాల్గొన్నవారందరికీ సంఘం తరఫున వనభోజనం అందించారు. వనసమారాధన కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, తుమ్మలపల్లి నాగేశ్వరరావు, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, డా. పోతినేని భూమేశ్వర్‌రావు, కోలేటి నవీన్, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితర సంఘ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

# రామిరెడ్డి కుటుంబ సభ్యులును పరామర్శించిన మంత్రి పొంగిలేటి ఎమ్మెల్యే జారే

దమ్మపేట ,నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఎక్స్, ఎంపిటీసీ, రామిరెడ్డి తమ్ముడు మాల్లారెడ్డి ఇటీవలే మరణించగా రాష్ట మంత్రివర్యులు పొంటిలేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి రామిరెడ్డి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# బీసీ రిజర్వేషన్ల సవరణ చేయాలి

- హన్మకొండలో రన్ ఫర్ సోషల్ జస్టిస్
- వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హనుమకొండ, నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) : హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి అమరు వీరుల స్థూపం వరకు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ సోషల్ జస్టిస్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగానే రిజర్వేషన్ల సాధన ప్రక్కన పెట్టి పార్టీ పరంగా 42% రిజర్వేషన్ల తో స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లుతాం అనడం ద్వారా కాంగ్రెస్ అసలు రంగు బయట పడిందని అన్నారు. బీసీ లకు 42% రిజర్వేషన్లు సాధించకుండా రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీ కి పుట్టగతులు ఉండవని అన్నారు. 42% రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిల అఖిలపక్షాన్ని ఢిల్లీ కి తీసుకెళ్ళి ఉద్యమించాలని అన్నారు. అలాగే కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ పార్టీ బీసీలకు 42% రిజర్వేషన్లకు అనుకూలంగా స్పందించి రాజ్యాంగ సవరణ చేయాలని, లేకుంటే బీజేపీ పార్టీ కి జూబ్లీహిల్స్ ఫలితలే పునరావృతం అవ్వుతాయి అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపు కాంగ్రెస్ విజయం కాదని, అది ముమ్మాటికీ బీసీల విజయమే అని అన్నారు. రాష్ట్రము లో బీసీల్లో చైతన్యం వచ్చిందని, ఏ పార్టీ అయ్యేతే బీసీలను విస్మరిస్తాయే ఆ పార్టీకి తప్పకుండ గుణపాఠం చెప్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలో పోటీ ప్రధాన పార్టీల మధ్య ఉండదని, బీసీ వర్సెస్ ఓసీల మధ్య నే ఉంటుంది అని అన్నారు. ఈ రోజు జరిగిన ర్యాలీలో బీసీ జేఏసీ నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్, బోనగాని యాదగిరి గౌడ్, షైన్ కుమార్ యాదవ్, డా. చిర్ర రాజు గౌడ్, డా. సంగాని మల్లేశ్వర్, తమ్మెలా శోభరాణి, మాదం పద్మజ దేవి, బచ్చు ఆనందం, అరేగంటి నాగరాజు, భీమగాని యాదగిరి, ఐలి చంద్రమౌళి, వల్లల జగన్, పెరుమాండ్ల అనిల్, తుపాకుల రవి పంజల మధు, కోలా ప్రతాప్, తెల్ల సుగుణ, కిషోర్, చాగంటి రమేష్, హైమావతి, మౌనిక, ప్రమోద, మానస తదితరులు పాల్గొన్నారు

# వన భోజన మహోత్సవము కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సతీమణి

- పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి



గద్వాల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం నందు కృష్ణానది ఒడ్డున పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో రెడ్ల కార్తీకమాస వన భోజన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి హాజరయ్యారు ఎమ్మెల్యే సతీమణికి రెడ్డి సేవా సమితి మహిళా సమితి సంఘం నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు పవిత్ర మైన కార్తీకమాసం సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి ఆ పరమశివుడికి, తులసి చెట్టుకి ప్రత్యేక పూజలు నిర్వహించి శివుని ఆశీస్సులను పొందడం జరిగింది ఎమ్మెల్యే సతీమణికి రెడ్డి సేవా సమితి, మహిళా సమితి సంఘం నాయకులు నాయకురాలు శాలువా కప్పి జ్ఞాపకం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ అందరికీ కార్తీక మాసం శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా కార్తీక మాసం వనభోజనం మహోత్సవం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉన్నది. అన్నారు హిందువులకు పవిత్రమైన మాసాలలో అత్యధిక ప్రాధాన్యత గా కార్తీక మాసంలో ఆ పరమశివుడు ప్రత్యక్షమై పూజ నిర్వహించి ప్రతి ఒక్కరు మహిళలు తెల్లవారుజాము దీపం వెలిగించి కార్తీక మాసంలో తులసి పూజలు కోటి దీపోత్సవాలు, వనభోజ కార్యక్రమాలు నిర్వహించు కోవడం మన సాంప్రదాయ లను గౌరవించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు అదేవిధంగా కార్తీకమాసంలో స్త్రీలతో పాటు పురుషులు కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో 41 రోజుల పాటు స్వాములు అయ్యప్ప స్వామి ఆంజనేయ స్వామి శివ స్వామి దీక్షలను తీసుకొని ఈ పవిత్రమైన కార్తీక మాసంలో ప్రతి ఒక్కరు నిష్ఠ నిబంధనల తో పాటించడం చాలా సంతోషంగా ఉన్నది అని పేర్కొన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుదాం హిందు వులని గర్వంగా జీవిద్దాం భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం ఇలాగే అంగరంగ వైభవంగా కార్తీకమాస వనభోజనంతో పాటు అనేక రకాల సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, సీతారాం రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్ రాధా రెడ్డి, రెడ్డి సేవాసమితి అధ్యక్షుడు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు భీమ్ రెడ్డి నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్



మహబూబ్ నగర్ 16 నవంబర్ (వుదయం ప్రతినిధి): గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామం లో, హన్వాడ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్ళు నిర్వహించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆయన సూచించారు. ధాన్యాన్ని అరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు గండీడ్ మండలం వెన్న చేడ్ గ్రామంలో షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహం ను తనిఖీ చేశారు. వంట గది ని పరిశీలించి శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు వరి నరాలు పరిశీలించారు విద్యార్థులు చదువు పై అశ్రద్ధ వహించవద్దని, చదువు తో జీవితం లో ఉన్నత స్థానం చేరుకుంటారని అన్నారు

# నాయక పోడు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన



దమ్మపేట నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గోపాలపురం గ్రామంలో ఆదివాసి నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గోపాలపురం శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలోని పామాయిల్ తోటలో జరిగిన ఈ వేడుకకు సుమారు 4 వేల మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళల పోటీలు, ఆటపాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. పెద్దమ్మ తల్లి డబ్బు తాళాలతో అందించిన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు తండోపతండాలుగా విచ్చేసి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లలు పెద్దలు ఆటపాటలతో ఎంత ఉల్లాసంగా గడిపారు . ఈ కార్యక్రమంలో , రావుల రామకృష్ణ, కోల లక్ష్మీనారాయణ, పాశం ప్రసాద్, సోమినేని శివశంకర ప్రసాద్, గడ్డం వెంకటేశ్వరరావు, బుద్ధ రాజు, కార్యక్రమంలో రావుల శ్రీను, కొయ్యల అచ్యుతరావు, ఆళ్ల జంగం, కాసిని శ్రీనివాసరావు, నియోజకవర్గ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన ఇవి శ్రీనివాస్ రావు



హనుమకొండ, నవంబర్ 16 (వుదయం జిల్లా ప్రతినిధి) :రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి హనుమకొండకు వచ్చిన సందర్భంగా, రోడ్లు, భవనాల గెస్ట్ హౌస్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు ను శాలువాతో సత్కరించారు.

# రెండ్లగూడ రామాలయంలో చోరీ



జన్నారం, నవంబర్ 16(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని రెండ్లగూడ గ్రామంలో గల శ్రీ సీతారామ దేవాలయంలో దొంగతనం జరిగినట్లు జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి ఆలయ ఆవరణలో ఉన్న హుండీని దొంగలు పగలగొట్టి సుమారు 20000 రూపాయల వరకు దోచుకెళ్ళినట్లు పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# జన్నారంలో సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు




జన్నారం, నవంబర్ 16(వుదయం విలేకరి): జన్నారం మండల కేంద్రంలో సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్య సాయి జయంతి పురస్కరించుకొని ఆదివారం రోజున జన్నారం మండల కేంద్రంలోని జక్కు లచ్చవ్వ బుచ్చయ్య ఆర్యవైశ్య భవనంలో లక్షటీపేట, జన్నారం, కవ్వాల్ గ్రామాల సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ శివ పార్వతుల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివపార్వతుల విగ్రహాలను భక్తులు ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం పురోహితులు కళ్యాణాన్ని కన్నుల పండుగగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో జన్నారం పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# పద్మశాలీల ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన



మధిర,నవంబర్16(వుదయం ప్రతినిధి): పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఆత్కూరు గ్రామం నందు గల అబ్బూరి వారి మామిడి తోటలో ఆదివారం వన సమారాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘానికి చెందిన రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. వన సమారాధన సందర్భంగా చిన్నారులు వేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం నృత్యాల్లో పాల్గొన్న చిన్నారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, సభ్యులు, పద్మశాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవరికోసం పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం అపుతున్నారు వార్తకు స్పందన



బెల్లంపల్లి, నవంబర్16 (వుదయం ప్రతినిధి): తాండూరు మండలం లోని కొత్తపల్లి శనివారం మార్కెట్లో నిర్మిస్తున్న పబ్లిక్ పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణాన్ని ఓ రాజకీయ నాయకుడి పలుకుబడితో టాయిలెట్స్ నిర్మాణం ఆగిపోవడంతో గత నెల 25 న వుదయం దిన పత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించి రెండు రోజులుగా నిర్మాణం చేపడుతున్నారు. దింతో వుదయం పత్రికకు మండల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# రాజోలి మండల కేంద్రంలో ఎద్దుల బండ్లతో నిరసన



గద్వాల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఎద్దుల బండ్లతో నిరసన కార్యక్రమం నిర్వహిం చిన్న ఎద్దుల బండ్లతో ఇసుక రవాణా చేస్తే చారు ప్రశ్నను లేవనెత్తుతూనరు అడ్డుకోవడం ఎంతవరకు సబబు అని తుంగభద్ర నది నుండి అనేక ట్రాక్టర్లు, లారీలు, టిప్పర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా అధికారులు పట్టించు కోరు కానీ ఎద్దుల బండ్లను నదిలోకి వెళ్లకుండా ఆపడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎద్దుల బండ్లతో ఇసుక రవాణా చేస్తే మాత్రం అడ్డుకోవడం ఎంత వరకు సబబు అనే ప్రశ్నను లేవనెత్తుతూ వారు ఎద్దుల బండ్లతో గాంధీ చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు.

# వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి నవంబర్ 16 (వు దయం ప్రతినిధి) నియోజకవర్గ పరిధిలోని ఆమనగల్లు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కార్తీక మాసాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం దేవాలయం ప్రాంగణంలో ఎమ్మెల్యే దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, ఆనంద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ సంజీవ యాదవ్, మాజీ ఎంపీపీ జయ ప్రకాష్ ఆలీ , రమకాంత్, శ్రీకాంత్ రెడ్డి, జూలూరు రమేష్,, కృష్ణారెడ్డి, రాజయ్య, ఆంజనేయులు తోపాటు పలువురు నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు

# మదనం పోచమ్మ ఆలయంలో హుండీల లెక్కింపు



బెల్లంపల్లి, నవంబర్16 (వుదయం ప్రతినిధి): కోటపల్లి మండలం జనగామ గ్రామంలో లో ఉన్న మదనం పోచమ్మ ఆలయాల్లో ఉన్న హుండీ లను ఆదివారం రోజున జనగామ మాజీ సర్పంచ్ గట్టు లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో లో సిబ్బంది లెక్కించారు ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మధునం పోచమ్మ ఆలయానికి ఆ 92050 రూపాయలు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ డబ్బులను ఆలయ అభివృద్ధి కొరకు వినియోగిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మడుపల్లిలో విజయవంతమైన కెవిఆర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం





మధిర,నవంబర్16 (వుదయం ప్రతినిధి): మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంలో కెవిఆర్ జనరల్ ఎమర్జెన్సీ హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనదని నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డా. కోట రాంబాబు తెలిపారు. జనరల్ సర్జరీ విభాగం నుండి డా.కోట రాంబాబు స్త్రీ ప్రసూతి శస్త్ర చికిత్స,ఇన్ఫెర్టిలిటీ నిపుణురాలు డా.యు హర్షిత జనరల్ మెడిసిన్ విభాగం నుండి డా.పి ఉమా శంకర్ వైద్యసేవలు అందించగా గర్భిణీ స్త్రీలు, వివిధ సమస్యలతో బాధపడుతున్న మహిళలు,బీపీ మరియు షుగర్ వ్యాధిగ్రస్తులు దాదాపు 20 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవ వినియోగించుకున్నారు అని తెలిపారు అవసరమైన వారందరికీ ఉచితంగా పొట్ట స్కానింగ్ మరియు ఈసీజీ రక్త పరీక్షల్లో చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా కె.వి.ఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పటల్ నందు 24 గంటలు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యులు అందుబాటులో ఉంటున్నారని వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ వైద్య శిబిరంలో శీలం వీర వెంకటరెడ్డి,వేల్పుల బుజ్జి,ఐలూరు ఉమామహేశ్వర్ రెడ్డి,కంభం శివకృష్ణ, విజయ్,రాజారావు,దేవా తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పు కోసమే పోరాటం ఎమ్మెల్సీ సత్యం



మక్తల్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి): దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ అని అంతరాలు లేని సమాజం కోసం సిపిఐ పార్టీ పోరాడుతుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ అన్నారు. ఖమ్మం లో డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల ప్రచార జాత నర్వ,మక్తల్, మరికల్ కు చేరుకుంది. సిపిఐ నారాయణపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సమీపంలో కళా ప్రదర్శన నిర్వహించి బస్సు జాతకు ఘనస్వాగతం పలికారు. సిపిఐ జిల్లా కార్యదర్శి టి. నర్సింహులు అధ్యక్షతన సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ బిజెపి దేశ సంపదను ఆదాని అంబానీలకు కట్టబెడుతూ సమాజంలో ఆర్థిక సమాన తలను మరింత పెంచుతుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తుందన్నారు. మతపరమైన చీలిక తెచ్చి రాజకీయ లబ్ధి పొందుతుందని దీనికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. సమాజంలో అంతరాలు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా వలస కరువుకాటలతో అల్లాడుతున్నది అని సాగునీటి ప్రాజెక్టులు సంతృప్తితో లేవని పరిపాలిస్తున్న పాలకుడు ఈ ప్రాంతాన్ని వెనక పడేటట్లు చేశారని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే వందేళ్ళ ముగింపు ఉత్సవాల్లో పార్టీ శ్రేణులు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి టి నరసింహులు, నారాయణపేట జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. సంతోష్,వనపర్తి జిల్లా కార్యదర్శి విజయరాములు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వెంకటేష్, వెంకటయ్య,అబ్రహం,భరత్,నరసింహ శెట్టి , రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చెన్నయ్య, శివప్ప,సరోజమ్మ నారాయణమ్మ, అంజి, కొండన్న, పార్టీ మీది నరసింహ,నాగరాజు,మల్లేష్, మత్స్య కార్మిక సంఘం పంచదేవుపాడు గ్రామం రంగప్ప యాదవ్, మల్లేష్ యాదవ్,కృష్ణ యాదవ్, కొత్త కార్ తదితరులు పాల్గొన్నారు. ఆకట్టుకున్న ఆటపాటలతో అలా ప్రదర్శన తెలంగాణ ప్రజానాట్యమండలి కళా బృందం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాన్, జగన్,గణేష్,పరమేష్, లింగం,భాస్కర్, వెంకన్న బస్సు జాత ప్రదర్శనలో పాల్గొన్నారు.

# ప్రజల కలలను సాకారం చేసిన ప్రజా ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి కుటుంబంలో సంతోషం...
- అంగరంగ వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం...
- ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేత
- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం పోతారం గ్రామానికి చెందిన పెంటల బుజ్జమ్మ నూతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని ఆదివారం గృహ ప్రవేశం చేస్తున్న సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు పెంటల బుజ్జమ్మ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో నేడు స్వంత ఇంటి కల సాకారం అయ్యిందని తెలిపారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ రాష్ట్ర చేనేత కార్యదర్శి పులి హరిప్రసాద్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలిచాల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు పెంటల బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు

# స్పెషల్ లోక్ అదాలత్ లో 1861 కేసుల్లో రాజీ

**-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**-స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా సైబర్ మోసాల్లో కోల్పోయిన 20 లక్షల రూపాయల మొత్తం బాధితులకు రీఫండ్.**



జగిత్యాల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) 15 11 2025 వరకు జరిగిన స్పెషల్ లోక్ అదాలత్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న 1861 కేసులలో ఇరు వర్గాలను రాజీ కుదిర్చడం జరిగిందని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు జిల్లాలో నమోదు అయిన 66 సైబర్ క్రైమ్ కేసుల్లో బాధితులు కోల్పోయిన మొత్తం 20 లక్షల రూపాయలను తిరిగి పొందేలా రీఫండ్ ప్రక్రియను ఈ స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా పూర్తి చేసినట్లు ఎస్పీ తెలిపారు సైబర్ సేఫ్టీ బ్యాంకింగ్ కో ఆర్డినేషన్ టెక్నికల్ ట్రాకింగ్ వేగవంతమైన ఫ్రీజింగ్ చర్యల వల్ల ఈ మొత్తాన్ని తిరిగి అందించగలిగామన్నారు స్పెషల్ లోక్ అదాలత్ ను విజయవంతంగా నిర్వహించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ పోలీస్ అధికారులు సిబ్బందిని ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు

# తులసి దామోదర కళ్యాణం

- కార్తీక మాస మన భోజనాలు
- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగుని రాజా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తులసి దామోదర కళ్యాణ మహెూత్సవం కార్తిక మాస వన భోజనాలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ విచ్చేశారు స్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అనంతరం కార్తిక మాస వన భోజనాల్లో పాల్గొన్నారు అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస తో పాటు మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగోని రాజా గౌడ్ మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్



రెడ్డి భీమావరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ మన్నెగూడ మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు.

**-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**-మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా జైలు తప్పదు**

**-గడిచిన 10 నెలల్లో మద్యం సేవించి వాహనలు నడిపిన 8686 మంది పై కేస్ లు నమోదు**

జగిత్యాల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) మత్తులో వాహనం నడపడం చట్ట విరుద్ధమే కాకుండా సమాజానికి తీవ్ర ముప్పు డ్రంకన్ డ్రైవ్‌పై జీరో టాలరెన్స్ విధానంతో కఠినం అయిన చర్యలు కొనసాగుతాయని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు గడిచిన 10 నెలల్లో జిల్లా వ్యాప్తంగా 8686 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై 304-%××% ఐపిసి సెక్షన్ కింద కేసులు బుక్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు జిల్లాలో రోడ్డు ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా డ్రంక్ అండ్



డ్రైవ్ పరీక్షలు నిరంతరం నిర్వహిచడం జరుగుతుందన్నారు డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు

# అండర్ 18 ఖోఖో టోర్నమెంట్ సెలక్షన్స్..

**-ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి తన వంతు ప్రోత్సాహం అవసరమైన సదుపాయాలు అందిస్తా...**

**-టీం వర్క్ నాయకత్వ లక్షణాలు ఓర్పు పట్టుదల వంటి విలువలు క్రీడల ద్వారానే నేర్చుకుంటాం...**

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కాలేజీ గ్రౌండ్లో ఆదివారం నిర్వహించిన ఈస్ట్ వైల్ కరీంనగర్ అండర్ 18 ఖో ఖో టోర్నమెంట్ సెలక్షన్ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు కేవలం ఆటలు మాత్రమే కాదని అవి విద్యార్థుల వ్యక్తిగత వికాసానికి శారీరక మానసిక దృఢత్వానికి పునాది అన్నారు టీం వర్క్ నాయకత్వ లక్షణాలు ఓర్పు పట్టుదల వంటి విలువలు క్రీడల ద్వారానే నేర్చుకుంటామని తెలిపారు ఖో ఖో వంటి భారతీయ క్రీడాలకు యువతలో పెరుగుతున్న ఆదరణ ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి తనవంతు ప్రోత్సాహం అవసరమైన సదుపాయాలు ఆశిస్తామని హామీ ఇచ్చారు తమ ప్రతిభను చూపించడానికి వచ్చి పోటీపట ఆటగాళ్లను అభినందిస్తూ ఎంపికలు ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కోట్ల స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అభినందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు క్రీడాకారులు పలువురు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైన శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థి నరహరి



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల కు చెందిన విద్యార్థి గంద్ర నరహరి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు అలాగే జిల్లాస్థాయి అండర్ 14 విభాగంలో బి గంగాధర్ జి నరేందర్ కే భువన్ తేజ్ జఆన్ ఉత్తమ ప్రతిభ కనబర్చారు సీనియర్ జిల్లా స్థాయి ఖోఖో విభాగంలో కూడా జి నరహరి బి నందీశ్వర్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు పాఠశాల ప్రబంధ కార్ని సమితి సభ్యులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న గండ నరహరిని అతని తల్లిదండ్రుల సమక్షంలో అభినందించి సన్మానించారు గతంలో కూడా శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో కూడా పాల్గొనడం జరిగిందని తెలియజేశారు

# డయాబెటిక్ అవేర్‌నెస్ మంత్

**- నంది చౌక్ నుండి బస్టాండ్ 2కే రన్.**

కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) డయాబెటిక్ అవేర్‌నెస్ మంత్ పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో నంది చౌక్ నుండి బస్టాండ్ వరకు 2కే రన్ కోరుట్ల లయన్స్ క్లబ్ విజయవంతం గా నిర్వహించింది పట్టణ ప్రజలు యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 80 మంది లయన్స్ క్లబ్ సభ్యులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పట్టణ యువకులు రన్‌లో పరిగెత్తి ఆరోగ్య చైతన్యాన్ని పెంచడంలో భాగమయ్యారు రన్‌లో పాల్గొన్న వారికి గుర్తుగా లయన్స్ క్లబ్ పక్షాన టీ-షర్టులు అందజేశారు




ఈకార్యక్రమంలో రీజియన్ చైర్మన్ లయన్ గుంటుక సురేష్ జోనల్ చైర్మన్ లయన్ అజయేంద్ర రావు పీఆర్సీలు లయన్ ఆడెపు మధు లయన్ అల్లాడి ప్రవీణ్ లయన్ పోతాని ప్రవీణ్ డిస్ట్రిక్ట్ చీఫ్ కోఆర్డినేటర్ లయన్ మంచాల జగన్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆరోగ్య చైతన్యంలో ఎంతో ఆనందదాయకమన్నారు ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి పీఎస్ టీ ఎస్ టీ%శీ% సభ్యులు ప్రజలు అభినందనలు తెలిపారు కోరుట్ల లయన్స్ క్లబ్ తరఫున పట్టణ ఆరోగ్యానికి తోడ్పడే ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు

# తల్లిదండ్రులకు పాదుక పూజ వారి త్యాగాలకు, ప్రేమకు, కృతజ్ఞతకు గుర్తింపు

- పిల్లలకు సేవ బాధ్యత గౌరవించడం నేర్పుతుంది...
- శ్రీపురంలో తల్లిదండ్రులకు
- వైభవంగా పాదుక పూజ...
- శాస్త్రోక్తంగా శ్రీ సత్య సాయి వ్రతం...



నాగర్ కర్నూల్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి): భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సత్యసాయి సేవా సమితి నాగర్ కర్నూల్ వారి అనుబంధ కార్యక్రమంలో భాగంగా శ్రీపురంలో గ్రామోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆదివారం నాడు ఉప్పల తిరుపతయ్య, పుష్ప దంపతులచే సత్యసాయి వ్రతాన్ని స్వామివారి భక్తులచే శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీపురం లోని బాల వికాస్ విద్యార్థులచే 11 మంది తల్లిదండ్రులకు పాదుక పూజను వేదమంత్రో చరణల మధ్య నిర్వహించారు. తల్లిదండ్రుల పాదుక పూజ చేయడం అనేది వారి త్యాగాలకు ప్రేమకు కృతజ్ఞతలు తెలిపి ఒక విశిష్టమైన ప్రక్రియ అని అన్నారు. వారిని గౌరవించడమే కాకుండా సేవ చేయాలనే బాధ్యతలు పిల్లలకు నేర్పుతుందని కుటుంబ బాంధవ్యాలను బలోపేతం చేస్తుందని, తల్లిదండ్రులను దైవ సమానంగా చూడాలని భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తుందని అన్నారు. శ్రీపురం గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులను ,గ్రామ పరిధిలో వైద్య ఆరోగ్య సేవలు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అందిస్తున్న ఆశా వర్కర్లలను సత్య సాయి సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం స్వామివారి విభూతి ప్రసాదం, తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని సామూహికంగా పంపిణీ చేశారు. స్వామివారి సేవకులు రాఘవ నందన్ స్వామివారి భక్తి పూర్వక విషయాలను వివరించారు. అనంతరం గ్రామంలో బాబా వారి పల్లకి సేవ ఆధ్యాత్మిక భజనలతో వైభవంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఏలిమ ఈశ్వరయ్య, మహిళా కన్వీనర్ మిడిదొడ్డి సువర్ణ, యువత కన్వీనర్ గంధం భాస్కర్, గ్రామస్తులు, సత్యసాయి భక్తులు, బాల వికాస్ విద్యార్థులు ,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**-22 సంవత్సరాల తర్వాత ఒక్కచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు.**



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మోహన్ రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002 - 2003 10వ తరగతికి చెందిన విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో గల ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా విద్యా బోధన బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు అలాగే ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన స్నేహితులు డాక్టర్ బేతి మధు శ్రీ గద్య మహేష్ లింగాల రాజశేఖర్ లను సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు చిన్ననాటి జ్ఞాపకాలను నిమ్మర వేసుకుంటూ ఆనాడు ఆడిన ఆటపాటలు తరగతి గదిలో జరిగిన సరదా సంఘటనలు గుర్తుచేసుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు చాలా కాలం తర్వాత అందరం కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు వారితో కలిసి చదివిన స్నేహితులు క్రీస్తు శేషులు త్యాగ శ్రీను మరి పెల్లి రాజేష్ లకు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మోహన్ రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత 2022 - 2023 పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ.

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల నవంబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 32వ వార్డులో ఆదివారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేపట్టగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ లతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ వాసం అజయ్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# నేడు రామాలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం



నాగర్ కర్నూల్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీక చివరి సోమవారం నాడు సాయంత్రం 6.30 గంటలకు శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సాయంత్రం విష్ణు సహస్ర పారాయణం, కార్తీక దీపారాధన, ఆకాశదీపోత్సవం అనంతరం శివపార్వతుల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణోత్సవానికి భక్తులు స్వామి అమ్మవార్లకు వడి బియ్యం, వస్త్రాలు, పూలు,పండ్లు తమ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు. అనంతరం రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే పాల్గొన్న భక్తులందరికీ అల్పాహార వసతి ఉన్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఆలయ ప్రధాన అర్చకులను నేరుగా లేదా సెల్ నెంబర్ 9440981253 లో సంప్రదించాలన్నారు.

# అంతర్జాలంతోనే ప్రపంచ భవిష్యత్తు

♦ ప్రతి ఒక్కరు కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలి



నాగర్ కర్నూల్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి): అంతర్జాలంతోనే ప్రపంచ భవిష్యత్తు కొనసాగుతుందని రానున్న రోజుల్లో ప్రపంచాన్ని శాసిస్తుందని, ప్రతి ఒక్కరు కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ ,కార్యదర్శి వై శ్యాంసుందర్ లు పేర్కొన్నారు. ఆదివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా యువతకు డిజిటల్ కంప్యూటర్ పై అవగాహన కార్యక్రమాన్ని గ్రంథాలయ పాఠకులకు మరియు విద్యార్థులకు చదరంగం (చెస్) పోటీలను నిర్వహించారు. ఈ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, కార్యదర్శి శ్యాంసుందర్ లు మాట్లాడారు ప్రస్తుతం అంతర్జాలంలో ప్రపంచం ఒక కు గ్రామంగా మారిందన్నారు. క్షణాల్లో ప్రపంచంలో ఎక్కడ,ఏమి జరుగుతుందో ఇట్టే తెలిసిపోతుందని వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా వినియోగించు కోవాలని వారు సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రంగాలలో నైపుణ్యం సాధించాలని వారు సూచించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్య%శీ% సంపాదించాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయం ఇంఛార్జి ఆర్ పరమేశ్వరి, లైబ్రరీయన్ జిలానీబేగం, కార్యాలయం ఉద్యోగులు అరుంధతి,కర్నెవెంకటేష్, తాజో ద్దీన్, గ్రంథాలయ పాఠకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమన్నను సన్మానించిన పాత స్నేహితుల కుమారులు



నారాయణపేట నవంబర్ 16(వుదయం ప్రతినిధి): నారాయణపేట నివాసి అమెరికన్ సిటీజన్ గా స్థిరపడ్డ డాక్టర్ హాదీ అహ్మద్ అబ్దుల్లా సిద్ధికి తన మిత్రుడు సరఫరాస్ అన్సారితో కలిసి సీనియర్ మోస్ట్ ఆర్ఎస్ఎస్ కార్యకర్త కురుమన్నని ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. వారి తండ్రి కీర్తిశేషులు డాక్టర్ అబ్దుల్లా సిద్ధికి జమాతే ఇస్లామి హింద్ తరఫున ఎమర్జెన్సీలో అరెస్ట్ అయినప్పుడు కురుమన్నతో కలిసి ముషీరాబాద్ సెంట్రల్ జైల్లో ఉన్న అనుభవాలను నెమరు వేసుకున్నారు. వారి తండ్రుల తరఫున కాకుండా ఈ తరంలో కూడా డాక్టర్ కురుమన్న కుమారుడైన రఘువీర్ యాదవ్ తో కలిసి 1981 83 సంవత్సరాల మధ్య నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలిసి చదువుకున్న విషయాన్ని కూడా తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటికి వచ్చిన తన అమెరికన్ సెటిల్ మిత్రుడు అయిన డాక్టర్ హాది సిద్ధికిని వారితో కలిసి వచ్చిన సీనియర్ నాయకుడు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సర్ఫరాజ్ అన్సారీ లను శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించారు.

# పవర్ లిఫ్టింగ్ లో హైదరాబాద్ యువకుడి సత్తా

♦ ఓపెన్ నేషనల్స్ లో గోల్డ్ మెడల్




పవర్ లిఫ్టింగ్ పోటీల్లో హైదరాబాద్ యువకుడు సత్తా చాటాడు. రాజేంద్రనగర్ లోని గంధంగూడాకు చెందిన నారా నాగరాజు, అర్చన దంపతుల కుమారుడు నారా శశాంక్ బెంగళూరులో జరిగిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ నేషనల్స్ పోటీల్లో అదరగొట్టాడు. 56 కేజీల విభాగంలో పోటీపడిన శశాంక్ రెండో స్థానంలో నిలిచి రజత పతకం గెలుచుకున్నాడు. ఎస్బీడీ, స్క్వాట్ లో 115 కేజీలు, బెంచ్ లో 75 కేజీలు, డెడ్ లిఫ్ట్ లో 170 కేజీలు ఎత్తి సెకండ్ ప్లేస్ సాధించాడు. ఓవరాల్ గా డెడ్ లిఫ్ట్ లో మొదటి స్థానంలో నిలిచి స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. గత కొంతకాలంగా రాష్ట్ర స్థాయి పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న నారా శశాంక్ ఇప్పుడు జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు గెలిచాడు. బెంగళూరులో జరిగిన ఈ పోటీల్లో గోవా , అస్సాం, జార?ండ్ , తెలంగాణ, కర్ణాటక, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. కాగా పవర్ లిఫ్టింగ్ లో తెలంగాణకు పతకాలు అందించిన శశాంక్ కు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.


# నేడు పెద్దవంగర లో సాగు న్యాయ యాత్ర..

♦ భూమి సునీల్ నేతృత్వంలో అవగాహన

♦ రైతుల భూ సమస్యలకు ఉచిత పరిష్కార సేవలు

♦ లీఫ్స్ సంస్థ సలహాదారు కరుణాకర్ దేశాయ్



పెద్దవంగర , నవంబర్ 16 (వుదయం ప్రతినిధి): సాగు న్యాయ యాత్ర లో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని లీఫ్స్ సంస్థ సలహాదారు కేతిరెడ్డి కరుణాకర్ దేశాయ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం ప్రధాన రూపకర్త భూమి సునీల్ నేతృత్వంలో నేడు పెద్దవంగర రైతు వేదికలో సాగు చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి గ్రామాల మీదుగా దాదాపు మూడు వేల కిలోమీటర్లు పర్యటించనున్న ఈ బృందం రెండో విడతగా ఈ నెల 17 (సోమవారం) నుంచి 'సాగు న్యాయ యాత్ర'ను ప్రారంభించనుంది. ఈ యాత్ర జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి, నాగారం, జాజిరెడ్డిగూడెం వరకు భూమి సునీల్ నేతృత్వంలో కొనసాగనుంది. ఈ యాత్రలో భాగంగా రైతుల న్యాయ అవసరాలపై అధ్యయనం చేస్తూ రైతులకు మెరుగైన ఉచిత న్యాయ సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. చట్టాలను అధ్యయనం చేయడం, రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించడం, ఈ రెండు వినూత్న ప్రయత్నాలు, దేశంలోనే మొదటిసారి కావడం గర్వకారణం అన్నారు. భూమి సునీల్ సాగు చట్టాలపై ఇచ్చి సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్పెషల్ లోక్ అదాలత్ ద్వారా 940 కేసులు పరిష్కారం

♦ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్



నాగర్ కర్నూల్ నవంబర్ 16(వుదయం ప్రతినిధి): రాజీ మార్గమే రాజ మార్గం అని జిల్లాలో శనివారం నిర్వహించిన స్పెషల్ లోక్ అదాలత్ లో భారీగా కేసులను పరిష్కారమయ్యాయని జిల్లావ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 940 కేసులు పరిష్కారమయ్యాయని, సైబర్ క్రైమ్ 54 కేసుల్లో 9 లక్షలు రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని జిల్లా ఎస్పీ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 940 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -201, ఈ పెట్టి కేసులు -328, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు - 358, సైబర్ కేసులు - 54 పరిష్కరించడం ద్వారా 8,98,186/- రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వుదయం. ఎఫెక్ట్

ఎవరికోసం పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం అపుతున్నారు వార్తకు స్పందన





7

ఎవరికోసం టాయిలెట్స్ నిర్మాణం ఆపుతున్నారు

బెల్లంపల్లి, నవంబర్16 (వుదయం ప్రతినిధి) : తాండూరు మండలం లోని కొత్తపల్లి శనివారం మార్కెట్లో నిర్మిస్తున్న పబ్లిక్ పబ్లిక్ టాయిలెట్స్ నిర్మానాన్ని ఓ రాజకీయ నాయకుడి పలుకుబడితో టాయిలెట్స్ నిర్మాణం ఆగిపోవడంతో గత నెల 25 న వుదయం దిన పత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించి రెండు రోజులుగా నిర్మాణం చేపడుతున్నారు.

దింతో వుదయం పత్రికకు మండల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాస్వామ్యం రక్షణలో చారిత్రాత్మక అడుగు

పశ్చిమ బెంగాల్ మాజీ బీజేపీ ఎమ్మెల్యే ముకుల్ రాయ్ పార్టీ మార్పుపై వెలువడిన తాజా హైకోర్టు తీర్పు దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు పార్టీలు మార్చడం ప్రజా తీర్పుకు, ప్రజాస్వామ్య నైతికతకు స్పష్టమైన విశ్వాస ఘాతం అని సంవత్సరాలుగా వాదిస్తూ వచ్చిన 'ఆంటీ%-%డిఫెక్షన్' చట్టానికి ఈ తీర్పు కొత్త భాష్యంతో, కఠిన నిర్ణయంతో నిలిచింది. బీజేపీ అభ్యర్థిగా గెలిచి, అనంతరం టీఎంసీలో చేరిన రాయ్‌పై స్పీకర్ నిర్ణయం ఆలస్యం కావడంతో నెలకొన్న అనిశ్చితిని హైకోర్టు తొలగించి ఆయనను నేరుగా అనర్హుడిగా ప్రకటించడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ అధికారాలు, న్యాయవ్యవస్థ జోక్యం, పదవ షెడ్యూల్ అమలు%-%ఈ మూడింటి మధ్య ఉన్న సంబంధాన్ని మళ్ళీ వెలుగులోకి తెచ్చింది. పదవ షెడ్యూల్ క్రమాన్ని స్పీకర్ నిరవధికంగా వాయిదా వేస్తే, న్యాయవ్యవస్థ చేతులు కట్టుకొని ఉండలేదని సుప్రీంకోర్టు ఇంతకు ముందు పలుసార్లు స్పష్టం చేసింది. కర్ణాటకలో 2019లో, మణిపూర్‌లో 2020లో, మహారాష్ట్రలో 2023లో ఇదే న్యాయ సూత్రం అమలైంది. ఇప్పుడీ పశ్చిమ బెంగాల్ కోర్టు తీర్పు ఆ ధోరణికి మరింత బలం చేకూర్చింది. పార్టీ గుర్తుపై గెలిచిన ప్రతినిధి మరో పార్టీలో చేరడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజా పర్వాన్ని అపహాస్యం చేసే చర్యని కోర్టు పదే పదే పేర్కొంది. ముకుల్ రాయ్ కేసులో కోర్టు ఈ సూత్రాన్ని మరింత స్పష్టంగా ప్రయోగించి, పార్టీ మార్పు చేసిన ఎమ్మెల్యేలను రక్షించే మార్గాలు ఇక చాలా సంకుచితమని జాతీయపరంగా సంకేతం ఇచ్చింది. ఈ తీర్పు సహజంగానే తెలంగాణ రాజకీయాల్లో అలజడి రేపుతోంది. బీఆర్ఎస్ అభ్యర్థులుగా గెలిచి, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించుకున్న పలువురు ఎమ్మెల్యేలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పార్టీ మార్పులపై బీఆర్ఎస్ ఎన్నికల కమిషన్, గవర్నర్, స్పీకర్, హైకోర్టు వద్ద ఎన్నో ఫిర్యాదులు చేసింది. అయితే స్పీకర్ నిర్ణయం ముందుకు సాగక పోవడం, విచారణలు నిలకడగా సాగక పోవడం రాష్ట్ర రాజకీయాల్లో అనిశ్చితిని పెంచింది. ఇప్పుడు ముకుల్ రాయ్ కేసులో తీర్పు వెలువడటంతో ఈ ఫిర్యాదులకు కొత్త ఉత్సాహం వచ్చి, తెలంగాణ కేసులు వేగం పుంజుకునే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు. న్యాయ పద్ధతి ప్రకారం, భారత రాజ్యాంగం లోని పదవ షెడ్యూల్ స్పష్టంగా చెబుతుంది ఒక ఎమ్మెల్యే స్వచ్ఛందంగా మరో పార్టీలో చేరితే, అది అనర్హతకు లోబడి తప్పించుకోలేని చర్య. దానికే స్పీకర్ ఆమోదం ఇవ్వాలని కూడా ఎక్కడా చెప్పలేదు. అందువల్ల స్పీకర్ ఆలస్యం చేస్తే కోర్టు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం నేరుగా జోక్యం చేసుకోవచ్చు. ఈ అర్థాన్ని ముకుల్ రాయ్ తీర్పు మరింత బలపరిచింది. దీని ప్రభావం తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న కేసులపై నేరుగా పడుతుంది. ప్రస్తుతం తెలంగాణలో పది మంది వరకు వేర్వేరు నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీలో, నియోజక వర్గాల అభివృద్ధి కోసం చేరినట్లు ప్రకటించుకున్న నేపథ్యం ఉంది. స్థానిక స్థాయిలో ఇది విపరీతమైన రాజకీయ కలకలానికి దారి తీసింది. బీఆర్ఎస్ ఇప్పటికే వీరిపై కోర్టులో వాదిస్తూఓటర్లు ఒక గుర్తుపై, ఒక పార్టీపై నమ్మకం ఉంచి ఓటేశారుబీ కానీ గెలిచిన తర్వాత ప్రజా తీర్పును విస్మరించడం ప్రజాస్వామ్యంపై అపచారం అని నొక్కి చెపుతున్నది.

ఈ కోణం ముకుల్ రాయ్ కేసు తర్వాత మరింత బలపడింది. ఒకవేళ కోర్టులు ఈ కేసుల్లో కూడా స్పష్టమైన న్యాయ తర్కంతో నిర్ణయం వెలువరిస్తే, అనేక నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు తప్పవు. ఇది రాష్ట్ర రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చగలదు. ఇక మరో ముఖ్యాంశయి స్వార్థం కోసం పార్టీ మార్చడం నేరం మాత్రమే కాదుబీ ప్రజా విశ్వాసానికి అవమానం. ఈ విషయాన్ని తెలంగాణ కేసుల్లో బీఆర్ఎస్ బలమైన వాదనగా ముందుకు తెస్తోంది.



# ఈ నెల 19న దివిసీమ ఉప్పెన సంస్మరణ సభ

## ముఖ్య అతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ





అవనిగడ్డ నవంబర్16 (ప్రుదయం ప్రతినిధి): ఈ నెల 19వ తేదీ 1977 దివిసీమ ఉప్పెన 48 సంవత్సరాల సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఆదివారం ఈ మేరకు తమ కార్యాలయంలో శత జయంతి కమిటీల ప్రతినిధులు, కూటమి నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీక్షేత్రం ఆవరణలో గాంధీక్షేత్రం కమిటీ, మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ ఆధ్వర్యంలో మానవతా మూర్తులకు దివ్య వందనం సమర్పించే మహోన్నత ఉద్దేశంతో ఈ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. దివిసీమ ఉప్పెనకు తాడిచెట్టు ఎత్తున ఎగసిపడిన రాకాసి అలలకు శవాల దిబ్బగా మారిన దివిసీమపై అదే స్థాయిలో మానవత్వం, దాతృత్వం కురిపించేందుకు ఆనాడు మంత్రి పదవిని సైతం పక్కన బెట్టి, తన ప్రాంతం కోసం పరితపించిన ఎంవీ కృష్ణారావు కృషికి తోడుగా నిలిచి, దివిసీమ పునర్నిర్మాణంలో భాగస్వాములు అయిన ప్రతి ఒక్కరినీ గుర్తు చేసుకునేందుకు ఈ సభ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉప్పెన అనంతరం దివిసీమలో ఉవ్వెత్తున ఎగసిన మానవత్వంతో పునరావాస, పునర్నిర్మాణ కార్యక్రమాల్లో మమేకమైన మానవతా మూర్తులకు దివ్య వందనం సమర్పించటమే ఈ సభ ఉద్దేశం అన్నారు. 19వ తేదీ ఉదయం 10 గంటలకు గాంధీక్షేత్రంలో జరిగే ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ గవర్నర్, దీనదయాళపురం నిర్మాణకర్త బండారు దత్తాత్రేయ, గౌరవ అతిథులుగా రాష్ట్ర గనులు,ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి శితి కంఠానంద మహారాజ్, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, మాజీ కేంద్రమంత్రి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జాతీయ ప్రకృతి వైపరీత్యాల నిఘా సంస్థ మాజీ సభ్యులు మర్రి శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు టి.మాధవ్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటి మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసీ రెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి బి.ఈశ్వరరావు, అవే సంస్థ నిర్వాహకులు, అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, దివిసీమ సోషల్ సర్వీస్ సోసైటీ నిర్వాహకులు ఫాదర్ అమల్ రాజ్, విజయవాడ నాస్తిక కేంద్రం చైర్మన్ డాక్టర్ జి.సమరం, విలేజెస్ ఇన్ పార్టనర్ షిప్ సంస్థ నిర్వాహకులు డాక్టర్ టి.నాగేంద్రస్వామి, ఆర్థిక సమతా మండలి నిర్వాహకులు సి.హెచ్. సత్యనారాయణ, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై.వి.రామారావు, లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వి.వి.పి. ఎస్. ఆంజనేయులు విచ్చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం 6-30కు డాక్టర్ డి.విజయభాస్కర్ రచించిన మహాపురుషుడు మండలి నాటకం గంగోత్రి సాయి దర్శకత్వంలో నలభై మంది కళాకారులు ప్రదర్శిస్తారని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రధానంగా మానవతా మూర్తులకు దివ్య వందనం సమర్పించటం ద్వారా నాటి దాతృత్వ పరిమళాలను నేటి తరానికి తెలియచేసి సేవాభావం అలవర్చుకునేలా, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే వారిలా తీర్చిదిద్దటమే ఈ సభ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, అచ్చ తెలుగు అవధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, కోడూరు మండల జనసేన అధ్యక్షులు మర్రె గంగయ్య, నాగాయలంక మండల టీడీపీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు (చంటి), నాగాయలంక ఉప సర్పంచ్ తలశిల వెంకట నరసింహారావు (నానీ), బీజేపీ మండల అధ్యక్షులు గుడివాక శివాజీ, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, ఎంపీటీసీ సనకా వెంకట రాజేష్ బాబు, జనసేన టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, సొసైటీ చైర్మన్లు కోసూరు నాగమల్లేశ్వరరావు, యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, కోసూరువారిపాలెం, మాచవరం శత జయంతి కమిటీల ప్రతినిధులు బండే రాఘవ, ఘంటసాల కన్నయ్య, ముద్దినేని చంద్రరావు, కాగిత రామారావు, భోగిరెడ్డి సాంబశివరావు, కూరాకుల శివప్రసాద్, బండ్రెడ్డి హరి, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కొల్లి వెంకటేశ్వరరావు (చినబాబు), చెన్నగిరి లతా మోహన్, కూనపరెడ్డి చంద్రశేఖర్, ఉప్పల ప్రసాద్, భోగిరెడ్డి బుజ్జిబాబు, గుడివాక శివరావు, కూరాకుల శివయ్య, అడపాల ఈశ్వర్ దత్తు, యక్కటి రామాంజనేయులు, మింగు రాంబాబు, రెడ్రౌతు కృష్ణబాబు, అప్పికట్ల సుబ్రహ్మణ్యం, విస్సంశెట్టి సాంబశివరావు, బాపనయ్య, పుప్పాల నాగముని, పిరాటి రామ్మోహనరావు, అప్పికట్ల భీమా ఆంజనేయులు, నరహరిశెట్టి రమేష్, కోసూరు రవి, కోసూరు శివ నాగమల్లేశ్వరరావు, గరికపాటి కృష్ణప్రసాద్, సనకా జనార్ధనరావు, ఆనంద్ కృష్ణ ప్రసాద్, కోసూరు నవీన్, కోసూరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా వారోత్సవాలు





కడప, నవంబర్ 16, (ప్రుదయం ప్రతినిధి) కడప జిల్లా యురేనియం కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తుమ్మల పల్లె మైన్స్ లో ద్వితీయ వార్షిక భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా నెల్లూరు రీజన్ గనుల భద్రత పర్యవేక్షణ అధికారి డీ .కిషోర్ కుమార్, యు సి ఎల్ డైరెక్టర్ టెక్నికల్ మనోజ్ కుమార్, ఎస్ఎంఎస్ ఐ ఎల్ డైరెక్టర్, కే,ఆర్ రావు, మరియు యు సి ఐ ఎల్ ఐ ఎస్ ఓ హెడ్ డాక్టర్ కేకే రావు గారు,జనరల్ మేనేజర్ మిల్ సుమన్ సర్కార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు,సేఫ్టీ పథాకం ఎగురవేసి భద్రత ప్రతిజ్ఞ చేయించారు,తర్వాత జ్యోతిప్రజ్వలన చేసి గనుల లో పాటించవలసిన భద్రత నియమాలను వివరించి ఇక్కడ అమలు పరచాలని తెలియజేశారు,భూగర్భ గని నుంచి బయటికి వచ్చే ఖనిజం కంటే సురక్షితంగా బయటికి వచ్చే కార్మికుడు ముఖ్యమని,వివిధ మోడల్స్,సేఫ్టీ డ్రామా,సేఫ్టీ సాంగ్స్,ఫస్ట్ ఎయిడ్ ల లో విజేతలకు బహుమతులు మరియు పని ప్రదేశాలని పరిశీలించి వివిధ రకాల విభాగాల లో విజేతలకు జ్ఞాపకాల నీ అందచేశారు,ఈ కార్యక్రమం మైన్స్ ఏజెంట్ కిషోర్ కుమార్, భగత్, మైన్స్ మేనేజర్ బాధవత్ శ్రీను,సేఫ్టీ ఆఫీసర్ మోహన్ రెడ్డి నిర్వహించారు.ఇలాంటి వార్షికోత్సవం ప్రతి ఇయర్ ఘనంగా నిర్వహిస్తామని భద్రతే దేయం గా పనిచేస్తామని చెప్పారు,ఈ కార్యక్రమం లో పి కె నాయక్,కోటేశ్వర రావు,విజయ్ కుమార్,గౌతం కొల్లూరు, వాసు దేవ రెడ్డి,ఎస్ . ఎం.స్.జనరల్ మేనేజర్ జి . స్.రావు మరియు యు సి ఐ ల్ , ఎస్ ఎం స్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు

# ఉద్యమిస్తేనే రాయలసీమకు ఉజ్వల భవిష్యత్తు

ప్రొఫెసర్ వెంకటేశ్ పిలుపు



కర్నూలు నవంబర్16 (ప్రుదయం ప్రతినిధి): ఉద్యమిస్తేనే రాయలసీమలో రైతులకు, యువతకు, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు వుంటుందని, లేకుంటే మరో వందేళ్లు రాయలసీమకు అన్యాయం జరుగుతుందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈ.వెంకటేశ్ పిలుపునిచ్చారు. రాయలసీమ విద్యావంతుల వేదిక ఆధ్వర్యం లో శ్రీ బాగ్ ఒప్పందం దినమైన. కర్నూలు లోని డా. బ్రహ్మారెడ్డి జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో రాయలసీమ హక్కుల ఉల్లంఘన సదస్సు జరిగింది. వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నం ఏసేపు అధ్యక్షత వహించిన ఈ సదస్సులో వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాయలసీమకు రెండు వందల ఏళ్లుగా బ్రిటిష్ కాలంనుండి అన్యాయం జరుగుతూ వుందని, పాలకులు కోస్తా ప్రాంతం పైనే శ్రద్ధ పెడుతూ, రాయలసీమను నిర్లక్ష్యం చేస్తూ వున్నారని తెలియజేశారు. అభివృద్ధి మొత్తం అమరావతి, విశాఖ ల కేంద్రంగా జరుగుతూ వుందని, ఫలితంగానే రాయలసీమ లో ప్రాజెక్టులు నిర్లక్ష్యం చేయబడుతున్నాయి విమర్శించారు. సీమ రైతులు, విద్యార్థులు, సీమ ప్రజాసంఘాలు ఉద్యమిస్తేనే ఉజ్వల భవిష్యత్తు వుంటుందని, లేకుంటే మరింత అన్యాయానికి గురవుతుందని పిలుపునిచ్చారు. మరో ముఖ్య వక్తగా హాజరైన ఆర్థిక రంగ నిపుణులు డా. మన్సూర్ రహమాన్ మాట్లాడుతూ ఏ ఆర్థిక, రాజకీయ, పారిశ్రామిక గణాంకాలు తీసుకున్నా, రాయలసీమ వెనుకబాటు తనంలో వుందన్నారు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇంత వరకు రాయలసీమ నేతలే ముఖ్యమంత్రులుగా పనిచేసి నప్పటికీ, రాయలసీమ వెనుకబడి పోవడం విచారకరమని, వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తేనే కరువులు వలసలు తగ్గిపోతాయని, ఆ దిశగా రాయలసీమ ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నాటి సదస్సులో ఇంకా వివిధ ప్రజా సంఘాల బాధ్యులు, శేషాద్రి రెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు సురేష్, రైతుకూలీ సంఘం నాయకులు సుంకన్న, యోహాన్, రామకృష్ణా రెడ్డి, యువజన నాయకులు నాగేష్, లెక్చరర్ రవి ప్రకాశ్, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ ఐక్య వేదిక అధ్యక్షులు రవి కుమార్, పౌర హక్కుల సంఘం నాయకులు అల్లా బకాష్, విరసం బాధ్యులు నాగేశ్వరాచారి, ప్రకాశం జిల్లా ప్రజా నాయకులు రంగనాయకులు పాల్గొని ప్రసంగించారు.

# కాపు భవనానికి రూ. 25 లక్షలు విరాళం అందిస్తాను

## - కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి, నవంబర్16 (ప్రుదయం ప్రతినిధి): ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కావలిలో కాపు భవనం నిర్మాణానికి రూ.25 లక్షల విరాళం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానన్నాని, మీరు ప్రారంభిస్తే వెంటనే నా బాధ్యతను నెరవేర్చుతానని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మరోసారి కాపు సోదరులకు గుర్తు చేశారు. ఆదివారం కావలి పట్టణంలోని ఏటూరి రామిరెడ్డి తోటలో కాపుల కార్తీక వనభోజన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కి ఆహ్వాన కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన జరగగా, చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరచిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించి మెమెంటోలు అందజేశారు. అనంతరం ఆహ్వాన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కాపు సోదరులందరికీ కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు. కాపు సమాజం సేవా తత్వం, ధైర్యం, నిబద్ధతకు ప్రతీక అని గుర్తుచేశారు. చరిత్రపరంగా ప్రజలను రక్షించిన ధీశాలి కులం కాపులన్నారు. అందుకే ఎక్కువ మంది కాపులు సైన్యం, పోలీస్ శాఖల్లో ప్రముఖ స్థానాల్లో ఉన్నారన్నారు. కావలిలో సామాజిక సమగ్రత, కుల సంఘీభావం మరింత బలపడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రాజకీయాలు పక్కన పెట్టి, కాపు సమాజం ఒక్క వేదికపై కలిసి ఉండాలని, అదే నిజమైన శివపార్వతుల ఆశీస్సులకు అర్హతని అన్నారు. నన్ను సొంత బిడ్డలా ఆదరించి ఎమ్మెల్యేగా చేసిన ఋణం మర్చిపోలేనన్నారు. రామలక్ష్మణుల్లా అన్నదమ్ములుగా కలిసి కావలిని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు సోదరులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# మీడియా స్వేచ్ఛ, అదుపుకు స్వచ్ఛందంగా పనిచేసే ప్రెస్ కౌన్సిల్ అవసరం





హైదరాబాద్, నవంబర్ 16 (ప్రుదయం ప్రతినిధి): మీడియా స్వేచ్ఛ తోపాటు మీడియాను అదుపు చేయడానికి ప్రభుత్వ ఆజమాయిషీ లేని ప్రెస్ కౌన్సిల్ లాంటి వ్యవస్థలు అత్యంతఆవశ్యకమని సీనియర్ సంపాదకులు దేవులపల్లి అమర్ అన్నారు. నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ మీడియా అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం (నేషనల్ ప్రెస్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం దేవులపల్లి అమర్ మాట్లాడుతూ, సమాజంలో మీడియా పేరుతో జరుగుతున్న దుష్ప్రయోగాలను ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేసారు. వర్కింగ్ జర్నలిస్టులు, వార్తా పత్రికలు, చట్టాలు ఏలా రూపొందించాలో ఆనాటి ప్రధానమంత్రి జవహార్ లాల్ నెహ్రూ సూచనల మేరకు దేశంలో మొదటి ప్రెస్ కమీషన్ తోపాటు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను 1966 నవంబర్ 16న ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రెస్ కౌన్సి ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన రోజునే జాతీయ పత్రికా దినోత్సవం (నేషనల్ ప్రెస్ డే) నిర్వహించుకోవడం ఆనావాయితిగా వస్తుందన్నారు. అందులో భాగంగా నేడు మనం ఈ రోజు సమావేశం ఏర్పాటు చేసుకుని అందరం ఒకే వేదికపె కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా అందరికి నేషనల్ ప్రెస్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని పత్రికలు, ఛానాల్స్ యాజమాన్యాలు మీడియా చట్టాలు, నైతిక నియామావళిని పాటించకపోవడం వలన, తప్పుడు వార్తలు ప్రచురించడం, ప్రసారం చేయడం వల్ల మీడియా మొత్తాన్ని దూషిస్తున్నారు. దీనిని అరికట్టాలంటే మీడియా సంస్థలు, సంఘాలు అన్ని ఒక తాటిపై వచ్చి మనపై ఉన్న అభద్రతాభావాన్ని తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా సోషల్ మీడియా నియంత్రణకు చట్ట పరంగా సరియైన మార్గదర్శకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాలని ఆయన కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రభుత్వం తరువున తగిన చర్యలు తీసుకోవాలన్నారు. భారత ప్రభుత్వం ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను మీడియా కౌన్సిల్ ఇండియా మార్చే విధంగా అన్ని మీడియా సంస్థలు, జర్నలిస్టుల సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వం, మీడియా అకాడమి కృషి చేయాలన్నారు. గత రెండేళ్లుగా భారత ప్రెస్ కౌన్సిల్ కు పాలక వర్గాన్ని నియమించలేదని, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పాలక వర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. దీని ద్వారా పత్రికా స్వేచ్ఛ, నైతికత, జవాబుదారితనం, బాధ్యతలు మొదలగునవి పర్యవేక్షిస్తూ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు తప్పు చేస్తే మీడియాపై చర్యలు తీసుకునే అధికారం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు మారుతి సాగర్, మాజీద్, బసవ పున్నయ్య, రమణారావు, రంగసాయి, యూసుఫ్ బాబు, రమణ కుమార్, సువర్ణ, తదితరులు నేషనల్ ప్రెస్ డే సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమానికి తమ సూచనలు, సలహాలు అందజేశారు.

ఈ కార్యక్రమానికి సమాచార పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్ అధ్యక్షత వహించగా, జాయింట్ డైరెక్టర్ కే. వెంకట రమణ, మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, అధికారులు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ వ్యాఖ్యలు ఎవరి కోసం?

## కాంగ్రెస్ కు ప్రయోజనకరంగా కవిత వ్యాఖ్యలు ఉన్నాయి

## అధికార పార్టీ ట్రాప్‌లో జాగృతి అధినేత

## బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద




హైదరాబాద్, నవంబర్ 16 (ప్రుదయం ప్రతినిధి): 'కేసీఆర్ సర్కారు హయాంలో పదేండ్లు ఎంపీ, ఎంఎల్సీ వంటి పదవులలో ఉన్నప్పుడు లేని సమస్యలు ఇప్పుడెందుకు వస్తున్నాయి ? జూబ్లీహిల్స్?? ఉప ఎన్నికలతో ఎలాంటి సంబంధం లేదు అని, తీరా ఆ ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత బీఆర్ఎస్ పార్టీపై, మాజీ మంత్రులపై వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం ఏమిటీ?' అని బీఆర్ఎస్ శాసనసభ విప్ కేపీ వివేకానంద గౌడ్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితను ఉద్దేశించి సూటిగా ప్రశ్నించారు. అలాంటి వ్యాఖ్యలు చేయడం ఎవరి కోసం ? ఎవరి ప్రయోజనాల కోసం ? అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ విషయంతో కవిత ఆత్మవిమర్శ చేసుకోవాలి అని హితవు పలికారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ లక్ష్యంగా చేసుకుని కవిత చేసిన వ్యాఖ్యలు చూస్తే.. కాంగ్రెస్కు ప్రయోజకరంగా ఉన్నట్టుగా అనిపిస్తుంది అని ఆయన అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్?? ఉప ఎన్నికలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అరాచకాలు, రౌడీయిజం, ఈ ఎన్నికలో గెలిచిన తీరు తెన్నులు కనబడలేదా? అని ప్రశ్నించారు. పార్టీ పెడితే పెట్టుకోండి కానీ, ఈ క్రమంలో నిర్మాణాత్మకమైన పాత్ర పోషించాలి అని హితవు పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ప్రయోజన కరంగా ఉండే విధంగా కవిత చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.

# తెలుగు భాషాభివృద్ధికి మండలి విశేష కృషి

**–రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు గొనుగుంట్ల కోటేశ్వరరావు**

**ఏడుగురికి కృష్ణారావు శత జయంతి ఉత్సవ పురస్కారాల ప్రదానం**





మచిలీపట్నం నవంబర్16 (వుదయం ప్రతినిధి):తెలుగు భాషాభివృద్ధికి ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివి సీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు విశేష కృషి చేశారని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు గొనుగుంట్ల కోటేశ్వరరావు కొనియాడారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా భారతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవ పురస్కారాల ప్రదానం శనివారం రాత్రి జరిగింది. పరిషత్ అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించిన సభలో పరిషత్ అధ్యక్షుడు కోటేశ్వరరావు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీంబేగ్, కృష్ణా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎన్.ఉష తదితరులు కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రపంచ రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ బసవేశ్వరరావు, వాంగ్మయి వ్యవస్థాపకుడు డాక్టర్ చింతలపాటి మురళీకృష్ణ, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా విద్యానిధి కన్వీనర్ పి.శ్రీరామ్, తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డి.ఆర్.బి.ప్రసాద్, ప్రముఖ నాట్యాచార్యుడు ఏలేశ్వరపు పూర్ణచంద్రరావు, ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ కుప్పా రామశాస్త్రిలకు పురస్కారాలు ప్రదానం చేశారు. వీరితో పాటు మైక్రో చిత్రకారుడు గేదెల అప్పారావు, కార్టూనిస్టు మల్లాడి దుర్గారావు, భగవద్గీత ఉపన్యాసకురాలు జొన్నలగడ్డ మాధవిలకు ప్రశంసాపత్రాలు అందచేసి ఘనంగా సత్కరించారు. సిరికవి డాక్టర్ చింతలపాటి మురళీకృష్ణ రచించిన లక్ష్మణ యతీంద్రుల కావ్యాలు అనుశీలన అనే పరిశోధనాత్మక గ్రంథాన్ని మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు.

# కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్న భక్తులు

**కిలోమీటర్ల మేర నడిచి రావాల్సిందే**

**నడకలోనే స్వాములోరు కనిపిస్తున్నాడు అంటున్న భక్తులు**





మోపిదేవి నవంబర్16 (వుదయం ప్రతినిధి):రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా విరాజిల్లుతున్న మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసిన భక్తులకు కనీస సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నారు . స్వామివారి దర్శనం కోసం ఆలయానికి వస్తున్న భక్తులను కిలోమీటర్లకు పైగా ముందే బస్సులు,యితర వాహనాలు నిలిపివేయడంతో ఆలయానికి నడిచి వెళ్లాల్సి వస్తుంది .ఆలయం నుంచి వాహనాలు నిలిపిన ప్రదేశానికి కిలోమీటర్ల పైగా దూరం ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధులు వచ్చేందుకు నానా అవస్థలు పడుతున్నారు. నడక మార్గంలోనే దేవుడు కనిపిస్తున్నాడయ్యా ! అంటూ వృద్ధులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.. దర్శనం అనంతరం తిరిగి వెళ్లేందుకు కిలోమీటర్ పైగా మళ్లీ నడిచి వెళుతూ ఉండటం ఆలస్య సొలసి మార్గమధ్యంలోనే కళ్ళు తిరిగి కొంతమంది పడిపోతున్నారు ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా, భక్తుల సౌకర్యార్థం వాహనాలు..కిలోమీటర్ ముందుగానే నిలిపివేస్తున్న అధికారులు భక్తుల రాకపోకలకు ఉచిత వాహన సౌకర్యమైన కల్పించలేరా.. అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు..ఇప్పటికైనా అధికారులు పునరాలోచన చేసి భక్తులు రాకపోకలకు ఉచిత వాహన సౌకర్యం కల్పించడమా లేదా వాహనాలను ఆలయం వద్దకు అనుమతించడమా! చేయాల్సిన అవసరం ఉంది.నిత్యం ఎంతో రద్దీగా ఉండే జాతీయ రహదారిపై భక్తులు వేచి ఉ ండటంతో చిన్నపిల్లలు,

వృద్ధులు అటు ఇటు తిరిగినప్పుడు అనుకోని ప్రమాదం ఏమైనా జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారు అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు

# ఘనంగా రామోజీరావు జన్మదిన వేడుకలు



ప్రొద్దుటూరు, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) స్థానిక శ్రీరాములు పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రం లో ఆదివారం సంస్కృతి సేవాసమితి ఆధ్వర్యంలో రామోజీరావు 88వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొదటగా ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తర్వాత ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రామోజీ ఈనాడు దినపత్రిక స్థాపించి ఒకవైపు అక్షరాలను ఆయుధాలుగా మలిచి సంఘవిద్రోహులైన నాయకులు,అధికారులపై తూటాల వర్షం కురిపించారు. మరోవైపు తెలుగుభాషకు, కళాకారులకు ఉన్నత స్థానాన్నిచ్చారు. సినిమా రంగంలో ప్రవేశించి ప్రపంచంలోనే అతిపెద్ద రామోజీ ఫిలిం సిటీని నిర్మించి దానికి గిన్నిస్ బుక్ లో స్థానం కల్పించారు.ఎంత ఎదిగినా ఒదిగి నిరాడంబరంగా ఉండే వారు. మన రాష్ట్రంలో 40సంవత్సరాలుగా గ్రేడు –%××% పనిచేస్తున్న తెలుగు , హిందీ, ఉర్దూ,కన్నడ, సంస్కృతం భాషోపాధ్యాయుల ఉన్నతీకరణకు సహకరించిన భాషా ప్రేమికుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం నాయకులు కొండయ్య, సాయికుమార్, గంగాధర్, ప్రసాద్, సుధాకర్, సుబ్బారెడ్డి, అధ్యాపకులు కూరపాటి శ్రీనివాసుల రెడ్డి, రామోజీ అభిమానులు సూరీ, షేక్షావల్లి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 18 19 తేదీల్లో జరుగు రాష్ట్ర స్థాయి పత్తి రైతు సమ్మేళనాన్ని జయప్రదం చేయండి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం పిలుపు




కర్నూలు, నవంబర్16 (వుదయం ప్రతినిధి): ఈనెల 18 19 తేదీల్లో పత్తి రైతుల రాష్ట్ర సదస్సు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆదోనిలో జరుగుతుందని అందులో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం అన్నారు. కర్నూలు లోని చంద్రా రాజేశ్వరరావు భవన్ (సిపిఐ డిస్ట్రిక్ట్ ఆఫీస్)లోపత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం పత్తి పంట చాలా తక్కువ గా వచ్చిందని అధికవర్షాల వల్ల గులాబీ రంగు పురుగు వల్ల పంట దెబ్బతిన్నదని ఒక ఎకరా పత్తి పండించడానికి రైతుకు 80000 దాకా ఖర్చు అవుతుందని కానీ దానికి తగ్గట్టుగా దిగుబడి రావటం లేదని అన్నారు ఒక ఎకరాకు 15 క్వింటాళ్ల పైగానే దిగుబడి రావాల్సిన పత్తి కేవలం నాలుగైదు క్వింటలు మాత్రమే వస్తున్నదిఅని దీనిని మార్కెట్లో వ్యాపారస్తు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు సిసిఐ ద్వారా కొనుగోలు చేసే ధర ఎనిమిది వేల రూపాయలు ఏమాత్రం సరిపోవడం లేదు కనీసం ఒక క్వింటారు. 12000 ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని మరియు సిసిఐ అధికారులు తేమ శాతం ఎక్కువ ఉందనే పేరుతో పత్తిని కొనడం లేదు వెనక్కు పంపుతున్నారు దీనివల్ల రైతులు చాలాఇబ్బంది పడుతున్నారుఅని పత్తి రైతుకు కూలీలఖర్చులు, వ్యవసాయానికిపెట్టుబడి చాలాపెరిగిపోయిందని ఈ విధంగా రైతులు పంటలను పండించలేని పరిస్థితి ఏర్పడిందిఅని అంతేగాక పత్తి తీయటానికి ఒక కిలోకి 15 రూపాయలు దాకా కూలీలు డిమాండ్ చేస్తున్నారు కావున జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పత్తి తీసే కూలీలను ప్రభుత్వమే భరించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు అంతేకాక రైతులు పండించిన పంటలను పత్తి ఇతర పంటలను మార్కెట్కు తీసుకురావడానికి అయ్యే (రవాణా) ట్రాన్స్పోర్ట్ ఖర్చు కూడా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు ఉల్లి టమోటా మిరప పత్తి మెదలగు అన్ని రకాల పంటలు ఈ సంవత్సరం పూర్తిగా దెబ్బతిన్నాయి అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఒక ఎకరాకు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారుఅలాగే డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు అన్నదాత సుఖీభవ డబ్బులు ఇంత వరకు పూర్తిగా ఇవ్వలేదు కావున తక్షణమే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఇచ్చే డబ్బును పెంచాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని వ్యవసాయాన్ని లాభదాయకంగా తీసుకుపోవాలని అన్నారు

చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల గురించి చాలా మాట్లాడిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు రైతుల గురించి పట్టించుకోవడం లేదు ఈయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలో ఉన్నప్పుడు మరొక మాట మాట్లాడి రైతులను మోసం చేస్తున్నారుఅని దగా చేస్తున్నాడుఅని ఈ నేపథ్యంలో ఈనెల 18 19వ తేదీల్లో రాష్ట్రంలో 26 జిల్లాల నుండి పత్తి రైతులు అత్యధికంగా వస్తున్నారు వస్తున్నారని . ఈ సమ్మేళనానికి ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు క్షీరసాగర్ జాతీయ కార్యదర్శి రాగుల వెంకయ్య మాజీ వ్యవసాయ శాఖ మంత్రి రఘువీరా రెడ్డి రైతు సంఘ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుజ్జులఈశ్వరయ్య రామచంద్రయ్య కేవీపీ ప్రసాద్ సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య హాజరవుతున్నారు కావున రైతులు వేలాదిగా తరలివచ్చి ఈ రైతుల సమ్మేళనం జయప్రదం చేయాలని వారు అన్నారు ఈ పత్రిక విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా శాఖ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు కల్లూరు మండల రైతు సంఘం కార్యదర్శి రాముడు దొడ్డిపాడు భాష తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎంఎస్‌ను అభివృద్ధి చేద్దాం

**డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ నారాయణ**

కడప, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) కడప అగ్రికల్చర్ డిస్ట్రిక్ కో–ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీని(డీసీఎంఎస్) అభివృద్ధి పథంలో నడిపించేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ నారాయణ పిలుపునిచ్చారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం డీసీఎంఎస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డీసీఎంఎస్‌ల ద్వారా వ్యాపారాలను విస్తరింప చేయా లని సూచించారు. జిల్లాలో ఇప్పటికే గోపవరం, చక్రాయపేట, చాపాడు, దువ్వూరు, బిమఠం ప్రాంతాల్లో డీసీఎంఎస్‌ల ద్వారా ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయన్నారు. వ్యాపార విస్తరణకు సరైన అంచనాలతో ముందుకు సాగాలన్నారు. తొలుత సహకార పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌సిఓ గోపీకృష్ణ, మార్క్‌ఫెడ్ డీఎం పరిమళజ్యోతి, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ ఖాదర్‌వల్లి, సహకార, డీసీఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 18వ తేదీ యువజనోత్సవాలు

రాయచోటి, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) :రాయచోటి జగదాంబసెంటర్ కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా స్థాయి యువజనోత్సవాలు ఈ నెల 18వ తేదీన భాస్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(బిట్స్) కళాశాలలో స్టెప్ ఆధ్వర్యంలో నిర్వహించన్నారు. ఈ విషయాన్ని ముఖ్య కార్యనిర్వహణాధికారి జోయెల్ విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలోల భాగంగా పలు అంశాల్లో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి గల వారు tinyurl.com/dyfanmy 2025. వెబ్‌సైట్ లింక్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఒక పోటీలో మాత్రమే పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849497045 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు

# ఘనంగా లక్ష బిల్వార్చన మహోత్సవం



ప్రొద్దుటూరు, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) స్థానిక రామేశ్వరం లోని శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి కార్తీక మహోత్సవాలలో భాగంగా ఆదివారం లక్ష బిల్వార్చన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామికి ప్రీతికరమైన బిల్వ పత్రాలతో స్వామి వారిని పూజించారు. ఈ కార్యక్రమం అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడంతో పాటు అన్నప్రసాద సేవను ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నిర్వహించారు.

# మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపిన – విక్కుర్తి



అవనిగడ్డ , నవంబర్16 (వుదయం ప్రతినిధి):నేడు జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జాతి నిర్మాణంలో మీడియా చురుకైన పాత్ర పోషిస్తుందని ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో మరియు పారదర్శకత్వను నిర్ధారించడంలో జర్నలిస్టుల కీలక పాత్ర ప్రముఖంగా ఉంటుంది అని ప్రముఖ దివిసీమ పారిశ్రామికవేత్త ప్రజా సేవకుడు విక్కుర్తి శ్రీనివాసరావు కొనియాడినారు మన ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం అనేది ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమని కొనియాడినారు ఈ సందర్భంగా జర్నలిస్టులందరికీ ప్రజలతో మమేకమై వారి సమస్యలను వెలుగులోకి తీసుకురావుటకు సమాజంలో జరుగు అనేక విషయములు వెలుగులోకి తీసుకురావుట కొరకు ప్రయత్నించుటకు జర్నలిజం ప్రజాస్వామ్యానికి 4 వ మూల స్తంభముగా ఉంటుందని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకుని వచ్చిన కొన్ని సమస్యలు అయినను పరిష్కరించుటకు ఉపయోగకరము గా ఉంటుందని కొనియాడినారు. జాతీయ పత్రికా దినోత్సవ సందర్భంగా ప్రముఖ న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, తుంగల శ్రీనివాసరావు, విక్కుర్తి రాంబాబు, బర్మా శ్రీనివాసరావు, రేపల్లె ఈశ్వరరావు తదితరులు పాత్రికేయమిత్రులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# ముగిసిన వేలం పాట



కాశినాయన, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) ప్రముఖ పుణ్యక్షేత్రమైన జ్యోతి క్షేత్రం కాశినాయన ఆశ్రమంలో టెంకాయల వేలం పాటను శనివారం నిర్వహించారు. ఆకుల నారాయణపల్లె గ్రామానికి చెందిన కె.ఈశ్వర్‌రెడ్డి రూ.10లక్షలకు వేలంపాటను దక్కించుకున్నారు. అలాగే గుంటూరు జిల్లా తెనాలి మండలానికి చక్రధర్ రూ.3,40,000 లక్షలకు తలనీలాల వేలం పాట పాడారు. వీరు ఏడాది కాలం పాటు టెంకాయలను అమ్ముకోవడం, తలనీలాలను పోగు చేసుకోనేందుకు హక్కు కలిగి ఉంటారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# అయ్యప్ప స్వామి పూజలో ఎమ్మెల్యే మద్దులూరి



చీరాల నవంబర్ 16( వుదయం పత్రిక ప్రతినిధి ) అయ్యప్ప స్వామి భక్తుల ఆహ్వానం మేరకు శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య అయ్యప్ప స్వామి పూజకు హాజరైనారు. శనివారం స్థానిక రూరల్ మండలం గవినివారిపాలెం గ్రామం నందు వడ్లమూడి సాయి స్వామి గృహంనందు వైభవంగా నిర్వహించిన శ్రీ అయ్యప్పస్వామి పూజలో ఎమ్మెల్యే పాల్గొనడం జరిగింది. భక్తుల కోరిక మేరకు అయ్యప్ప మాలధారులతో కలిసి ఎమ్మెల్యే స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలు కలిగి సుఖశాంతులతో వర్ధిల్లాలని స్వామిని వేడుకున్నారు. ఈనాటి పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి



ఎర్రగుంట్ల, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) ఎర్రగుంట్ల టౌన్ శాంతినగర్ లో గోపాల్ మరణించిన విషయం తెలుసుకొని నివాళులు అర్పించిన జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. మున్సిపల్ పరిధిలోని కొమిలి గఫార్ ఇటీవల హైదరాబాద్ హాస్పిటల్ నుండి నుండి కాలికి ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఎర్రగుంట్ల టౌన్ వేంపల్లి రోడ్డులో ఎర్రగుంట్ల మండలం ఉపాధ్యక్షుడు మల్లు మోహన్ రెడ్డి తల్లి మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మండలం చిన్నదండ్లూరు గ్రామంలో కొట్లూరు మోహన్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని శాంతి ఘా మార్ట్ మస్తాన్ ఇంటికి వెళ్లి పరామర్శించి చిలమకూరు గ్రామానికి చెందిన కొండారెడ్డి అనారోగ్యం బాగా లేక ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించారు.

# అంగరంగ వైభవంగా భద్రావతి దేవి సమేత భావనాఋషి స్వామి కళ్యాణం

**పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు**

**రాత్రికి కన్నుల పండువగా స్వామి వారి గ్రామోత్సవం**





ప్రొద్దుటూరు, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) :పద్మశాలీయుల కుల దైవమైన శ్రీ భావనాఋషి స్వామి వారికి కార్తీక మాస చివరి శని, ఆదివారాల్లో విశేషంగా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అంగరంగ వైభవంగా భావనారాయణ స్వామి భద్రావతి దేవి కళ్యాణం నిర్వహించారు. పట్టణం లోని రామేశ్వరం, శ్రీరామనగర్ ప్రాంతాల్లో వున్న స్వామి వారి ఆలయాలు ఈ వేడుకకు వేదికయ్యాయి. ముందుగా ఉదయం ఆలయ మూలవిరాట్టులను పట్టు వస్త్రాలతో అలంకరించి, ప్రత్యేక పుష్పాలంకరణ, పంచామృత అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఎదురుకోళ్ల మహోత్సవంతో కళ్యాణోత్సవం ప్రారంభమైంది. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు ఈ కళ్యాణం తిలకించారు. కళ్యాణం అనంతరం ఇరు ఆలయాల ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించడంతో పాటు అన్నప్రసాద సేవ నిర్వహించారు.


అలరించిన భద్రావతి దేవి భావనారాయణ స్వామి గ్రామోత్సవంకాగా రాత్రి శ్రీరామనగర్ ఆలయం పరిసర ప్రాంతాలైన శ్రీరామనగర్, హనుమాన్ నగర్, మహేంద్ర నగర్, గీతాశ్రమం వీధి తదితర ప్రాంతాల్లో, అదేవిధంగా రామేశ్వరం ఆలయం పరిధిలోని రామేశ్వరం పురవీధులలో మేళ తాళాలు, మంగళవాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల మధ్య స్వామి వారి గ్రామోత్సవం సాగింది. భక్తులు పాల్గొని కాయ, కర్పూరం సమర్పించి తమను చల్లగా కాపాడాలని వేడుకున్నారు.

# హంసలదీవి సముద్రతీరానికి పెద్ద సంఖ్యలో భక్తుల రాక




కోడూరు, నవంబర్16 (వుదయం ప్రతినిధి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న హంసలదీవి సముద్ర తీరానికి ఆదివారంనాడు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సముద్ర ఒడ్డు వద్ద కార్తీకదీపలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ఆదివారం సెలవురోజు అవడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవనిగడ్డ సీఐ యువకుమార్, మెరైన్ సీఐ సురేష్ రెడ్డి, స్థానిక ఎస్సై చాణిక్య, మెరైన్ ఎస్ఐ పూర్ణ మాధురి తదితరులు సముద్రం వద్ద తమ సిబ్బందితో నిఘా పెట్టారు.

# కడపలో రైలు ఢీకొని విద్యార్థి మృతి



కడప, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) కడప రైల్వే స్టేషన్ లో సతీష్ (24) అనే బీటెక్ విద్యార్థి మృతి చెందినట్లు కడప రైల్వే ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. సతీష్ పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు వచ్చి ఢీకొట్టడంతో ప్రమాదవశాత్తు మృతి చెందాడన్నారు. మృతుడు నంద్యాల జిల్లా బనగానపల్లె వాసి అని కడపలో అన్నమాచార్య కాలేజీలో బీటెక్ చదువుతున్నారని వెల్లడించారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# మాజీ మంత్రి కుమారుడికి బుద్ధప్రసాద్ ఆశీస్సులు



అవనిగడ్డ నవంబర్16 (వుదయం ప్రతినిధి): అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదివారం మాజీ మంత్రివర్యులు మోపిదేవి వెంకటరమణారావు కుమారుడి వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. మంగళగిరి సీకే కళ్యాణ మండపంలో భారీస్థాయిలో జరిగిన ఈ వేడుకలో నూతన వధూవరులు రాజీవ్ - దేదీప్యలకు శుభాశీస్సులు అందచేశారు.

# నరేంద్రమోదీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు జీవం పోస్తున్నారు- మండలి బుద్ధప్రసాద్




అవనిగడ్డ నవంబర్16 (వుదయం ప్రతినిధి):నరేంద్రమోడీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోస్తున్నారని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం అవనిగడ్డ మండలం ఎడ్లంకలో టీడీపీ మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ కూటమి నాయకులతో కార్తీక వన సమారాధన నిర్వహించారు.

ముఖ్య అతిథి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో అధోగతి పాలవుతున్న రాష్ట్రాన్ని కాపాడేందుకు చంద్రబాబు అరెస్ట్ సమయంలో బేషరతుగా మద్దతు పలికి, బీజేపీని ఒప్పించి కూటమి ఏర్పాటు చేయటం ద్వారా రాష్ట్రాన్ని కాపాడిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా గ్రామాల్లో విస్తృత సీసీ రోడ్ల నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేశారని తెలిపారు. మొంథా తుఫాను ప్రభావానికి గురైన దివిసీమను సందర్శించటమే కాకుండా అవనిగడ్డ నియోజకవర్గం కోసం ప్రత్యేకంగా రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్ ఔట్ ఫాల్ స్లూయీజుల నిర్మాణానికి కేంద్రం నిధులు సాధించేందుకు కృషి చేస్తానని ప్రకటించటంతో పాటు, ఎదురుమొండి బ్రిడ్జి నిర్మాణానికి తగ్గుతున్న నిధులు సాస్కి ఫండ్స్ నుంచి కేటాయిస్తానని ప్రకటించటం ద్వారా నియోజకవర్గంలో కీలక అభివృద్ధి పనులకు భరోసా ఇచ్చారని తెలిపారు.

# అవినీతిని నిరూపించాలని సవాల్ విసిరిన రాచమల్లు

**నాపై ఒక్క అవినీతి కూడా నిరూపించలేకపోయారు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు**



ప్రొద్దుటూరు, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదివారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో పనిచేసే దాదాపు 43 మంది అధికారులకు వచ్చిన నోటీసులు వారు అవినీతి చేశారని కాదని, కేవలం వారు నిబంధనలు ఉల్లంఘించినందుకే అని వివరించారు. దీనిపై వారు 15 రోజులలో ఉన్నతాధికారులకు వివరణ ఇస్తారని, ఆ తర్వాత కూడా ఉన్నతాధికారులు సంతృప్తి చెందని తరుణంలో విచారణ జరుగుతుందని, వారు తప్పు చేశారని తేలితే కేవలం వారికి 1 లేదా 2 ఇంక్రిమెంట్లు మాత్రమే తొలగిస్తారని, ఆ తర్వాత వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉందని వివరించారు. ఒకవేళ తమ పాలనలో అవినీతి జరిగి వుంటే 1180 పనులపై ఎమ్మెల్యే విజిలెన్స్ విచారణ చేయించిన తర్వాత కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. తాను రాజన్న క్యాంటీన్ పేరిట పేదలకు అన్నదానం చేసేందుకు నెలకు 10000 రూపాయల బాడుగతో లీజుకు తీసుకుంటే తప్పని చెపుతున్న టిడిపి వారు టిడిపి కార్యాలయాలకు 1 రూపాయకే విలువైన స్థలాన్ని 99 సంవత్సరాలకు లీజుకు ఇవ్వడం సబబేనా అని ప్రశ్నించారు. అదేవిధంగా ఎమ్మెల్యే వరద అవినీతి తాను 100 సార్లు నిరూపించానని, వారి ప్రక్కన నిత్యం వుండే ఇ.వి. సుధాకర్ రెడ్డి విషయంలో వారు చేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఇక టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి 1o1 వ్యాపారమని ఎందరో ఆర్యవైశ్యుల ద్వారా అప్పులు తీసుకుని దాదాపు 20 సంవత్సరాల నుండి ఇబ్బంది పెట్టడం వాస్తవం కాదా అన్నారు. అంతేకాకుండా నాపై ఒక్క అవినీతి కూడా నిరూపించలేకపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలవుతున్న తనపై ఒక్క అవినీతి కూడా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి నిరూపించలేకపోయారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. తాను రెండు పర్యాయాలు ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా ఉన్నానన్నారు తన హయాంలో 100 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని వరదరాజుల రెడ్డి ఆరోపించారని అన్నారు. ఆ అవినీతి ఏంటో నిరూపించాలని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు సవాల్ విసిరారు విసిరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో పలువురు సిఐల బదిలీలు



కడప, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) కడప జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. పోరుమామిళ్ల సీఐ శ్రీనివాసులను రైల్వే కోడూరుకు, రైల్వే కోడూరు సిఐ హేమ సుందర్ రావును పోరుమామిళ్లకు బదిలీ చేశారు. ఒంటిమిట్ట సీఐ బాబును అన్నమయ్య జిల్లాకు చిత్తూరు విఆర్ లో ఉన్న నరసింహారాజు ఒంటిమిట్టకు బదిలీ అయ్యారు. ట్రాఫిక్ సిఐ జావేద్ కడప జిల్లా సైబర్ క్రైమ్ సీఐగా బదిలీ కాగా ఆయన స్థానంలో సురేష్ రెడ్డి రానున్నారు.

# సోమవారం కడప కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



కడప, నవంబర్ 16, (వుదయం ప్రతినిధి) కడప నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు తెలిపారు ఉదయం జరిగే కార్యక్రమానికి కలెక్టర్ శ్రీధర్ జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ తో సహా జిల్లాలోని ఉన్నత అధికారులు హాజరవుతారన్నారు అర్జీదారులు తమ సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని స్పష్టం చేశారు.

# మీడియా దిగ్గజం రామోజీరావుకి ఘన నివాళులు



అవనిగడ్డ నవంబర్16 (వుదయం ప్రతినిధి):పద్మవిభూషణ్, మీడియా దిగ్గజం స్వర్గీయ చెరుకూరి రామోజీరావు జయంతిని పురస్కరించుకుని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ రామోజీరావు తెలుగు పత్రికా రంగానికే కాక, యావత్ తెలుగు జాతికి ఒక దిక్సూచి అని ఆయన ధైర్యం, క్రమశిక్షణ, నిబద్ధత అందరికీ ఆదర్శమని అన్నారు . సాధారణ రైతు కుటుంబంలో పుట్టి అనేక రంగాల్లో సంస్థలను స్థాపించి, వేలాది మందికి ఉపాధి కల్పించిన ఆయన దార్శనికత చిరస్మరణీయం అని కొనియాడారు. రామోజీరావు పట్టుదల, క్రమశిక్షణ, నమ్మిన విలువల కోసం నిలబడడం వంటి లక్షణాలతో వేల మందికి ఉపాధి కల్పించి, తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారని కనపర్తి అన్నారు. దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజ సంక్షేమానికి నిరంతరం పోరాడిన యోధుడు రామోజీరావు అని వ్యవస్థలో మంచి మార్పు కోసం నిరంతరం కృషి చేసిన చెరుకూరి రామోజీరావు తెలుగు వారి మదిలో చిరస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోర్ల రాంబాబు, పర్చూరి దుర్గా ప్రసాద్, మండలి రామమోహన రావు, బండే రాఘవ, ఘంటసాల రాజమోహన రావు, దానినేని శ్రీనివాసరావు, వడ్డే రవీంద్ర, గుంటూరు వినయ్ బాబు, కొల్లూరి ఇమ్మానియేలు, తూమాటి ప్రసాద్, కొండవేటి గోవిందు, పాగోలు రాంప్రసాద్, యలవర్తి వెంకటేశ్వరరావు, చెన్ను బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# కంచిపట్టు చీరలకు చిరునామా రుక్మిణి సిల్క్స్




కర్నూలు నవంబర్ 16 వుదయం న్యూస్ ప్రతినిధి :కర్నూలు పట్టణంలో మించిన బజార్ పెద్దమ్మ వారు శాల దగ్గర మైసూర్ కంచి పట్టు చీరలకు నిలయంగా రుక్మిణి సిల్క్స్ వెలిసిందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చందన అన్నారు. రుక్మిణి సిల్క్స్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 15, 16, 17 తేదీలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు.వార్షికోత్సవ ఆఫర్లలో భాగంగా పట్టు చీరాలపై రూ 500 వరకు తగ్గదలను అందిస్తున్నట్లు తెలిపారు. రూ. 3,500 నుండి అందుబాటులో ఉన్న పట్టు చీరలు భారతీయ మహిళల సంస్కృతి, సాంప్రదాయం, సౌందర్యాన్ని ప్రతిబింబించేలా ఉంటాయని వివరించారు.కంచీపురం పట్టు చీరల నాణ్యతను కర్నూలులోనే అందుబాటులో ఉంచే లక్ష్యంతో రుక్మిణి సిల్క్స్‌ను ఏర్పాటు చేశామని డాక్టర్ చందన తెలిపారు. మైసూర్ సిల్క్, కంచి పట్టు వంటి నాణ్యమైన చీరలను మధ్యతరగతి కుటుంబాల నుండి ధనవంతుల వరకు అం దరికీ అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.కర్నూలు పట్టణంలోని విక్టరీ టాకీస్ లైన్, మించన్ బజార్, పెద్దమ్మవారి శాల ఎదుట ఉన్న కాంచీపురం రుక్మిణి సిల్క్ షోరూం స్థాపనకు మొదటి సంవత్సరం పూర్తి కావడంతో ప్రతీ పట్టు చీర కొనుగోలుపై ఆకర్షణీయ రాయితీలను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టు చీరల ప్రత్యేకతలు, నాణ్యత, కొత్త వెరైటీ డిజైన్లు తమ షోరూంకు ప్రత్యేక గుర్తింపునిస్తూ ఉన్నాయని, ఇకపై కర్నూలు ప్రజలకు పట్టు చీరల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని డాక్టర్ చందన మీడియాతో చెప్పారు.

# ఆటో స్టంట్ లు చేస్తున్న వారిపై కర్నూల్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్...

**ఆటలతో స్టంట్ లు చేస్తూ పట్టుబడిన నలుగురు యువకులు .**



కర్నూలు నవంబర్ 16 వుదయం న్యూస్ ప్రతినిధి :కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , వారి సిబ్బందితో కలిసిఆదివారం కర్నూలు నగర శివార్లలో కొంతమంది ఆటోల డ్రైవర్లు స్నేక్ డ్రైవ్ మరియు స్టంట్ లు చేస్తూ వీడియోలు తీసుకోవడం పై కర్నూల్ పోలీసులకి సమాచారం అందింది.ఈ విషయం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఆటోలతో స్టంట్ లు చేస్తున్న 4 గుర్ని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి పై కేసులు నమోదు చేసి, రోడ్డు ప్రమాదాలపై కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ చేసారు. ఎవరైనా ఈ విధంగా ఆటోలతో స్టంట్ లు, రాష్ డ్రైవింగులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసినట్లయితే కర్నూల్ ట్రాఫిక్ పోలీసులకు గాని , డయల్ 112 కి గాని, డయల్ 100 కి గాని సమాచారం అందించాలని కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సు రుద్దీన్ కర్నూల్ పట్టణ ప్రజలకు తెలిపారు.

# శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారికి విక్కుర్తి శ్రీనివాస్ విశేష పూజలు.




మోపిదేవి నవంబర్16 (వుదయం ప్రతినిధి):కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని మోపిదేవి మండల పరిధిలోని పెదకళ్ళేపల్లి గ్రామంలో స్వయంభువుగా కొలువుతీరిన శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వరస్వామి వారికి ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు విశేష పూజలు నిర్వహించారు.కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం నుంచి విక్కుర్తి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పండితులు బుద్ధ ప్రసాద్ శర్మ నేతృత్వంలో ఆదివారం ఉదయం గణపతి పూజ, 11 మంది ఋత్వికులచే మహన్యాస పారాయణ, ఏకాదశ వార రుద్రాభిషేకములు, అన్నాభిషేకము కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి తులసి, మారేడు, మరువము, దవణం విశేష దళాలతో పండితులు బిల్వార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో విక్కుర్తి శ్రీనివాస్-విజయలక్ష్మి దంపతులు, విక్కుర్తి రాంబాబు-సుహాసిని దంపతులు, పెదప్రోలు పిఎసిఎస్ చైర్మన్ నాదెళ్ళ శరత్ చంద్ర బాబు దంపతులు, గ్రామ ప్రముఖులు తోట కృష్ణా%శీ%జనేయులు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, అరజా నరసింహారావు, చల్లపల్లి మండల ప్రముఖులు మేకా శ్రీనివాసరావు, మేకా రాజేష్, మామిడిబత్తుల మోహనరావు, అరుణ దంపతులు, బర్మా శ్రీనివాసరావు, పులిగడ్డ చంద్ర, రేపల్లె ఈశ్వరరావు, పున్నయ్య చౌదరి లతో పాటు వి.ఎస్.ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యం.పి.పి శశిరేఖ వివాహ వేడుకలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కావలి, నవంబర్16 (వుదయం ప్రతినిధి): కావలి నియోజకవర్గం చెంచులక్ష్మీపురం గ్రామంలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగిన అల్లూరు మండల పరిషత్ అధ్యక్షురాలు (యం.పి.పి) శశిరేఖ వివాహ వేడుకలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. దర్శి గుంట వెంకయ్య, కస్తూరి గార్ల కుమార్తె అయిన శశిరేఖ వివాహం గ్రామ ప్రజలు, బంధుమిత్రుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను శుభాకాంక్షలు అందజేశారు.

# ధర్మపురిలో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు

## ప్రజాస్వామ్య విలువలను కాపాడే వే పత్రికలు

## టీయూడబ్ల్యూజె(ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సురేందర్



ధర్మపురి ,నవంబర్ 16(వుదయందయం విలేకరి):ప్రజాస్వామ్య విలువలను కాపాడే వే పత్రికలని టియుడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సురేందర్ అన్నారు.ఆదివారం పట్టణంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ధర్మపురి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మధు.మహాదేవ్ శర్మ ఆధ్వ ర్యంలో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిధులు గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సురేందర్, రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ నక్క.లక్ష్మణ్ యాదవ్,జిల్లా మహి ళా కార్యవర్గ సభ్యురాలు బత్తిని.పవిత్ర, సీనియర్ పాత్రికేయులు పాత.శ్రీనివాన్, చిలుముల.రాజేందర్, సాగర్ లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జె.సురేందర్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. జర్నలిజం లో ప్రత్యేక వార్తలు,పాత్రల గురించి రాసేటప్పుడు వివరంగా ఖచ్చితంగా, నిష్పక్ష పాతంగా రాయాలని తెలిపారు. ఈ జాతీయ పత్రిక దినోత్సవాన్ని 1956 లో తొలి ప్రెస్ కమిషన్ సిఫార్స్ మేరకు 1966లో నవంబర్ 16న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పటినుండి నవంబర్16 న జాతీయ పత్రికా దినోత్సవం జరుపు కోవడం జరుగుతుందని తెలిపారు.ఈ జాతీయ కౌన్సిల్ లో ఒక చైర్మన్,28 మంది సభ్యులు ఉంటారన్నా రు.చైర్మన్ గా సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి,20మంది మీడియా సభ్యులు ఉంటార ని,5గురు లోక్ సభ,రాజ్యసభ సభ్యు లు,మరో ముగ్గురు సాహిత్య అకాడమీ, యూనివర్సిటీ గ్రాంట్ అకాడమీ,బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నామినీలుగా ఉంటారని తెలిపారు.ప్రెస్ నుండి వచ్చి న వ్యతిరేక ఫిర్యాదులను ప్రెస్ కౌన్సిల్ పరిగణలోకి తీసుకుం టుందని, కౌన్సిల్ నిర్ణయాన్ని ఏ కోర్టు సవాల్ చేయలేదని, ఈ కౌన్సిల్ కు తన విధుల్లో పూర్తి స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రెస్ కౌన్సిల్ చైర్మన్ గా ఎవరు కొనసాగడం లేదని తెలిపా రు.అనంతరం ముఖ్య అతిధులకు శాల్వతో సన్మానించి మెుమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరి.ప్రవీణ్,ముప్పట్ల. రాజేందర్, కర్నె.సంతోష్, క్యాడాన్.స్వామి,గడిపెల్లి. వెంకన్న,కొండ.వినయ్, బాకీ.చందు,ముత్తినేని.శ్రీనివాస్,మైదం.తిరుపతి,సతీష్,నరేష్,బత్తిని.సంపత్ పాల్గొన్నారు.

## ఈ దేశ పౌరుడిగా జీవించేందుకు ఓటు హక్కు చాలా అవసరం



ఎస్ఐఆర్ అంశంలో ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రజలలో గందరగోళం నెలకొందని టీవికే అధినేత, ప్రముఖ నటుడు విజయ్ అన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. ప్రజలు, ముఖ్యంగా జెన్-జెడ్ ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎస్ఐఆర్ తర్వాత నవీకరించబడిన ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో చూసుకోవాలని కోరారు. భారత రాజ్యాంగం ఇచ్చిన అతి ముఖ్యమైన హక్కులలో ఓటు హక్కు ఒకటని విజయ్ పేర్కొన్నారు. ఈ దేశ పౌరుడిగా జీవించేందుకు ఓటు హక్కు చాలా అవసరమని అన్నారు. ఓటు హక్కు లేకపోతే మన ప్రజాస్వామ్యం అసంపూర్ణమే అని ఆయన అభిప్రాయపడ్డారు. ఎస్ఐఆర్ నేపథ్యంలో చాలామంది తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ ప్రచురించే ఓటరు జాబితాలో మన పేర్లు కనిపిస్తేనే ఓటు వేయగలమని గుర్తుంచుకోవాలని సూచించారు. తమిళనాడులో 6.36 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, కానీ ఎస్ఐఆర్ ప్రక్రియను నెలలోపు ఎలా పూర్తి చేయగలుగుతారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటి వరకు తమ పార్టీకి చెందిన చాలామందికి ఫారమ్‌లు అందలేదని అన్నారు. అందుకే ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. భౌతిక ఫారమ్ అందుకోలేని వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అప్పుడే ఓటరు జాబితాలో మన పేరు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. యువత ఓట్లను తొలగించడానికి ప్రయత్నాలు జరగవచ్చని ఆయన హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో జెన్ జెడ్ ఓటర్లు నిర్ణయాత్మక పాత్రను పోషిస్తారని, అందుకే వారికి జాబితాలో చోటు లేకుండా ప్రయత్నాలు చేయవచ్చని అన్నారు. ఓటు అనేది అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య సాధనమని గుర్తుంచుకోవాలని ఆయన ఉద్బోధించారు. మన ఓటు మన ప్రజాస్వామ్య ఆయుధమని పేర్కొన్నారు. "జెన్ జెడ్ ఒక శక్తి. వారు అప్రమత్తంగా ఉండాలి. అంతా మంచి జరుగుతుంది. విజయం ఖాయం" అని విజయ్ తన వీడియోను ముగించారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ నామమాత్రమే



**న్యూఢిల్లీ :** ఎన్నికల సంఘం ప్రకారం, 2014 నుంచి 2025 వరకు భారతదేశంలో 66 పూర్తి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.'అసెంబ్లీ ఎన్నికలు' అనే పదం ప్రధానంగా పూర్తి రాష్ట్ర ఎన్నికలకు ఉపయోగిస్తారు. బిహార్- 243 స్థానాల్లో ఎన్డీఏ 202 స్థానాల్లో ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ 5 స్థానాల్లో ఉంది.ఢిల్లీ- 70 స్థానాల్లో బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. ఆంధ్రప్రదేశ్- 175 స్థానాల్లో టీడీపీ కూటమి 164 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. అరుణాచల్ ప్రదేశ్- 60 స్థానాల్లో బీజేపీ 46 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 1 సీటు గెలుచుకుంది.ఒడిశా- 147 స్థానాల్లో బీజేపీ 78 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 సీట్లు గెలుచుకుంది.సిక్కిం- 32 స్థానాల్లో ఎస్‌కేఎం 19 సీట్లు, కాంగ్రెస్ ఒక్క సీటు మాత్రమే గెలుచుకుంది.హర్యానా- 90 స్థానాల్లో బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 20 సీట్లు మాత్రమే గెలుచుకుంది.మహారాష్ట్ర- 288 స్థానాల్లో బీజేపీ నేతృత్వంలోని కూటమి 230 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 16 సీట్లు గెలుచుకుంది.జార్ఖండ్- 81 స్థానాల్లో జేఎంఎం కూటమి 47 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 15 సీట్లు గెలుచుకుంది.జమ్మూ కాశ్మీర్- 90 స్థానాల్లో ఎన్‌సీ 42 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 6 సీట్లు మాత్రమే గెలుచుకుంది.మేఘాలయ- 60 స్థానాల్లో ఎన్డీఏ 31 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 4 సీట్లు మాత్రమే గెలుచుకుంది. నాగాలాండ్- 60 స్థానాల్లో ఎన్డీఏ 37 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.కర్ణాటక- 224 స్థానాల్లో కాంగ్రెస్ 135 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.మధ్యప్రదేశ్- 230 స్థానాల్లో బీజేపీ 163 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 66 సీట్లు గెలుచుకుంది. రాజస్థాన్- 200 స్థానాల్లో బీజేపీ 115 గెలుచుకోగా, కాంగ్రెస్ 69 సీట్లు గెలుచుకుంది.ఛత్తీస్‌గఢ్- 90 స్థానాల్లో బీజేపీ 54 గెలుచుకోగా, కాంగ్రెస్ 35 సీట్లు గెలుచుకుంది.తెలంగాణ- 119 స్థానాల్లో కాంగ్రెస్ 64 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.మిజోరం- 40 స్థానాల్లో జోరాం పీపుల్స్ మూవ్‌మెంట్ 27 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 1 సీటు మాత్రమే గెలుచుకుంది. గోవా- 40 స్థానాల్లో బీజేపీ 20 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 3 సీట్లు మాత్రమే గెలుచుకుంది.మణిపూర్- 60 స్థానాల్లో బీజేపీ 32 సీట్లు, కాంగ్రెస్ కేవలం 5 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఉత్తరాఖండ్- 70 స్థానాల్లో బీజేపీ 47 సీట్లు, కాంగ్రెస్ 19 సీట్లు గెలుచుకుంది.పంజాబ్- 117 స్థానాల్లో ఆప్ 92 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 18 సీట్లు గెలుచుకుంది.ఉత్తరప్రదేశ్- 403 స్థానాల్లో బీజేపీ 255 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 62 సీట్లు గెలుచుకుంది.గుజరాత్- 182 స్థానాల్లో బీజేపీ 156 సీట్లు, కాంగ్రెస్ కేవలం 4 సీట్లు మాత్రమే గెలుచుకుంది. హిమాచల్ ప్రదేశ్- 68 స్థానాల్లో కాంగ్రెస్ 40 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.పశ్చిమ బెంగాల్- 294 స్థానాల్లో టీఎంసీ 213 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.అస్సాం- 126 స్థానాల్లో బీజేపీ 60 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 29 సీట్లు గెలుచుకుంది.కేరళ- 140 స్థానాల్లో ఎల్‌డీఎఫ్ 99 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 21 సీట్లు గెలుచుకుంది.తమిళనాడు- 234 స్థానాల్లో డీఎంకే 133 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 3 సీట్లు మాత్రమే గెలుచుకుంది.పుదుచ్చేరి- 30 స్థానాల్లో ఎన్డీఏ 16 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 2 సీట్లు మాత్రమే గెలుచుకుంది.ఢిల్లీ- 70 స్థానాల్లో ఆప్ 62 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.బిహార్- 243 స్థానాల్లో ఎన్డీఏ 125 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 19 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది. ఆంధ్రప్రదేశ్- 175 స్థానాల్లో వైఎస్ఆర్-కాంగ్రెస్ 151 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఖాతా తెరవలేదు. అరుణాచల్ ప్రదేశ్- 60 స్థానాల్లో బీజేపీ 41 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 1 సీటు మాత్రమే గెలుచుకుంది.ఒడిశా- 147 స్థానాల్లో బీజూ జనతాదళ్ 112 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 14 సీట్లు మాత్రమే గెలుచుకుంది.సిక్కిం- 32 స్థానాల్లో ఎస్‌కేఎం 17 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. మహారాష్ట్ర- 288 స్థానాల్లో బీజేపీ 132 సీట్లు, కాంగ్రెస్ కేవలం 16 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి.జార్ఖండ్- 81 స్థానాల్లో జేఎంఎం 30 సీట్లు, కాంగ్రెస్ 16 సీట్లు గెలుచుకున్నాయి.కర్ణాటక- 224 స్థానాల్లో బీజేపీ 104 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 78 సీట్లు గెలుచుకుని కూటమిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.త్రిపుర- 60 స్థానాల్లో బీజేపీ 36 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 1 సీటు మాత్రమే గెలుచుకుంది.మధ్యప్రదేశ్- 230 స్థానాల్లో కాంగ్రెస్ 114 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.ఛత్తీస్‌గఢ్- 90 స్థానాల్లో కాంగ్రెస్ 60 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.రాజస్థాన్- 200 స్థానాల్లో కాంగ్రెస్ 99 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.గోవా- 40 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ 13 సీట్లు గెలుచుకుని కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, కాంగ్రెస్ 17 సీట్లు గెలుచుకుంది.మణిపూర్- 60 స్థానాల్లో బీజేపీ 21 సీట్లు గెలుచుకుని కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, కాంగ్రెస్ 28 సీట్లు గెలుచుకున్నా అధికారంలోకి రాలేదు.ఉత్తరప్రదేశ్- 403 స్థానాల్లో బీజేపీ 312 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 7 సీట్లు మాత్రమే గెలుచుకుంది.ఉత్తరాఖండ్- 70 స్థానాల్లో బీజేపీ 57 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 11 సీట్లు గెలుచుకుంది.పంజాబ్- 117 స్థానాల్లో కాంగ్రెస్ 77 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.హిమాచల్ ప్రదేశ్- 68 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ 44 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 21 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.గుజరాత్- 182 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ 99 సీట్లు, కాంగ్రెస్ కేవలం 80 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి.2016లో అస్సాం- 126 స్థానాల్లో బీజేపీ 86 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 25 సీట్లు మాత్రమే గెలుచుకుంది.కేరళ- 140 స్థానాల్లో ఎల్‌డీఎఫ్ 91 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. తమిళనాడు- 232 స్థానాల్లో ఏఐఏడీఎంకే 136 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 8 సీట్లు మాత్రమే గెలుచుకుంది.పశ్చిమ బెంగాల్- 294 స్థానాల్లో టీఎంసీ 211 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.పుదుచ్చేరి- 30 స్థానాల్లో ఎన్డీఏ 17 సీట్లు, కాంగ్రెస్ 15 సీట్లు గెలుచుకున్నాయి.2015లో 2 అసెంబ్లీ ఎన్నికలుఢిల్లీ- 70 స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 67 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.బిహార్- 243 స్థానాల్లో మహాకూటమి 178 సీట్లు గెలుచుకోగా, అప్పుడు కూడా కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.2014లో 8 అసెంబ్లీ ఎన్నికలుఆంధ్రప్రదేశ్- 175 స్థానాల్లో వైఎస్ఆర్-కాంగ్రెస్ 67 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.అరుణాచల్ ప్రదేశ్- 60 స్థానాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలుచుకుంది.ఒడిశా- 147 స్థానాల్లో బీజూ జనతాదళ్ 117 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 16 సీట్లు మాత్రమే గెలుచుకుంది.సిక్కిం- 32 స్థానాల్లో సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ 22 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.హర్యానా- 90 స్థానాల్లో బీజేపీ 47 సీట్లు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, కాంగ్రెస్ 15 సీట్లు గెలుచుకుంది.మహారాష్ట్ర- 288 స్థానాల్లో బీజేపీ 122 గెలుచుకోగా, కాంగ్రెస్ 42 సీట్లు గెలుచుకుంది.జార్ఖండ్- 81 స్థానాల్లో బీజేపీ 37 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 6 సీట్లు మాత్రమే గెలుచుకుంది.జమ్మూ కాశ్మీర్- 87 స్థానాల్లో పీడీపీ 28 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 7 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది.ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ప్రకారం, గత 11 ఏళ్లలో 66 పూర్తి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. వీటిలో కాంగ్రెస్ మొత్తం 8 ఎన్నికల్లో గెలిచింది. 58 ఎన్నికల్లో ఓడిపోయింది. ఇక్కడ ఓటమి అంటే మెజారిటీ రాకపోవడం లేదా కూటమికి నాయకత్వం వహించకపోవడం. ఓటు వాటా సగటున 19% ఉంది, కానీ సీట్ల మార్పిడి తగ్గింది. బీజేపీ ప్రభ, ప్రాంతీయ పార్టీల బలం, సంస్థాగత బలహీనత కాంగ్రెస్‌ను ఓడిపోయిన పార్టీగా మార్చాయి.


## ఆర్జేడీకే ఎక్కువ ఓట్లు.. బీజేపీ, జేడీ(యూ)కి దక్కిన సీట్లు



**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘటబంధన్ కూటమికి నేతృత్వం వహించిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ)కే ఎక్కువ ఓట్లు పోల్ అయ్యాయి. అయితే ఎన్డీయే కూటమికి చెందిన బీజేపీ, జేడీ(యూ)కు అత్యధిక సీట్లు దక్కాయి. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీఏ కూటమి 202 స్థానాలు గెలుచుకున్నది. చెరో 101 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 89 సీట్లు, నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) 85 సీట్లు గెలుచుకున్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 19 సీట్లు, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) 5 సీట్లు, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ మోర్చా 4 సీట్లలో విజయం సాధించాయి.

కాగా, మహాఘటబంధన్ కూటమికి నేతృత్వం వహించిన ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేసింది. అయితే 25 సీట్లలో మాత్రమే విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ 61 సీట్లలో పోటీ చేయగా కేవలం 6 స్థానాల్లో గెలుపొందింది. సీపీఐ(ఎంఎల్) రెండు సీట్లు, సీపీఐ(ఎం) ఒక సీటు దక్కించుకోగా సీపీఐ ఏదీ గెలుచుకోలేదు. దీంతో మహాఘటబంధన్ కూటమి 35 సీట్లకే పరిమితమైంది. మరోవైపు ఓటు శాతాన్ని పరిశీలిస్తే బీహార్ ప్రజలు ఆర్జేడీకే ఎక్కువ ఓట్లు వేశారు. ఆ పార్టీ 23 శాతం ఓట్లు సాధించింది. అయితే గత ఎన్నికల్లో 23.11 శాతం ఉండగా ఈసారి స్వల్పంగా తగ్గింది. 144 స్థానాల్లో పోటీ చేసిన ఆర్జేడీకి మొత్తం 1,15,46,055 ఓట్లు పోలయ్యాయి. అయితే కేవలం 25 సీట్లలోనే ఆ పార్టీ విజయం సాధించింది. సుమారు 42 సీట్లు స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయింది. కాగా, బీజేపీ ఓట్ల శాతం ఈసారి మరింత పెరిగింది. 2020 ఎన్నికల్లో 19.46 శాతం ఉండగా ఈసారి 20.07 శాతానికి పెరిగింది. గత ఎన్నికల్లో 110 నియోజకవర్గాల్లో పోటీ చేసిన బీజేపీ ఈ ఎన్నికల్లో 101 సీట్లకే పరిమితమైంది. అయినప్పటికీ 1,00,81,143 మంది ఓటర్లు బీజేపీకి ఓటు వేశారు. జేడీ(యూ)కు 19.25 శాతం ఓట్లు పోలయ్యాయి.

## నౌగామ్‌లో పేలుడు ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమే



జమ్ము కశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో సంభవించిన భారీ పేలుడులో 9 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ పేలుడు వెనుక ఉగ్రవాద కుట్ర ఉందన్న ప్రచారంపై రాష్ట్ర డీజీపీ నళిన్ ప్రభాత్ స్పందించారు. ఉగ్రవాద కుట్ర ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని ఆయన వెల్లడించారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను ఛేదించిన అధికారులు, అక్కడి నుంచి పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి నుంచి నమూనాలు (శాంపిల్స్) సేకరిస్తుండగా భారీ విస్ఫోటనం జరిగింది. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని భావించినప్పటికీ, జైషేకు అనుబంధ సంస్థ అయిన పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ ఈ దాడి తమ పనేనని ప్రకటించింది. అయితే డీజీపీ దీనిని ఖండించారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అని స్పష్టం చేశారు. డీజీపీ మీడియాతో మాట్లాడుతూ, ఫరీదాబాద్ నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపించేందుకు సిద్ధం చేశామన్నారు. ఫోరెన్సిక్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ, దురదృష్టవశాత్తు పేలుడు సంభవించిందని తెలిపారు. మృతి చెందిన తొమ్మిది మందిలో ముగ్గురు ఫోరెన్సిక్ సిబ్బంది, రాష్ట్ర వైద్య సంస్థకు చెందిన ఒకరు, ఇద్దరు క్రైమ్ ఫొటోగ్రాఫర్లు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ఒక టైలర్ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. 32 మంది గాయపడగా, వారికి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ పూర్తిగా దెబ్బతిన్నదని, సమీపంలోని భవనాలు కూడా ప్రభావితమయ్యాయని ఆయన తెలిపారు. నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని, 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారని పేర్కొంది. నౌగామ్ పేలుడుపై మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (జమ్ము కశ్మీర్ డివిజన్) ప్రశాంత్ లోఖండే మాట్లాడుతూ, పేలుడు కారణంగా పోలీస్ స్టేషన్ భవనంతో పాటు చుట్టుపక్కల ఉన్న కొన్ని నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.

# పీకే ..పీకేందేమి లేదు

**పాట్నా :** ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తన సొంత జన్ సూరజ్ పార్టీతో బీహార్ ఎన్నికల్లో పోటీ చేసి ఘోరంగా విఫలమయ్యారు. గతంలో అనేక పార్టీలకు విజయం అందించిన పీకే, ఈ ఎన్నికల్లో ఒక్క సీటు గెలవకపోగా, కనీసం ఆధిక్యం కూడా కనబరచలేకపోయారు. అనేక పార్టీలకు విజయం అందించిన ప్రశాంత్ కిషోర్ సొంత రాజకీయ ప్రస్థానం నిరాశపరిచింది. జన సూరజ్ పార్టీకి కనీసం ఒక్క ఆధిక్యం కూడా లేకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.అందరికీ శకునం చెప్పే బల్లి కుడితిలో పడి చచ్చింది అనే సామెత మాదిరి తయారైంది జన సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ పరిస్థితి. గత రెండు దశాబ్దాలుగా అనేక పార్టీలకు ఎలక్షన్ స్ట్రాటజిస్టుగా పని చేసి, పార్టీల భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చేలా ప్రణాళికలు రచించారు ప్రశాంత్ కిషోర్. ఇక తాను స్వయంగా రాజకీయాల్లోకి దిగి జన సూరజ్ పార్టీ స్థాపించి, సొంత రాష్ట్రం బీహార్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీకి దిగారు. అయితే అనూహ్యంగా ఈ ఎన్నికల్లో ఒక్క స్థానంలో కూడా గెలవకపోగా కనీసం ఆధిక్యాన్ని కూడా కనబరచలేకపోతోంది. మొత్తం 243 స్థానాల్లో ప్రశాంత్ కిషోర్ సహా.. ఏ ఒక్క చోట కూడా జన సూరజ్ పార్టీ ఓట్లు సాధించలేకపోయింది. అందరికీ స్ట్రాటజీలు ప్లే చేసే పీకే తన విషయం వచ్చేసరికి చతికిలా పడిపోయాడు పాపం అంటున్నారు రాజకీయ విమర్శకులు.బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత్ కిషోర్ కు రాజకీయ విపత్తుగా మారాయి. ఆయన పార్టీ జన్ సూరజ్ పార్టీ ఒకప్పుడు గేమ్-ఛేంజర్ గా, త్రిముఖ పోటీలో పోటీదారుగా ప్రశంసలు అందుకుంది. కానీ ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. బీహార్ లోని 243 స్థానాల్లో పికె పార్టీ ఏ ఒక్కదానిలోనూ ఆధిక్యంలో లేదు. ఆయన అభ్యర్థులందరూ పేలవమైన స్థితిలో ఉన్నారు. బీహార్ రాజధాని పాట్నాలోని కుమ్రార్ నియోజకవర్గం విజయం కోసం అత్యంత గట్టిగా ఎదురుచూస్తున్న అభ్యర్థి, కానీ అక్కడ కూడా పీకే పార్టీ మూడవ స్థానంలో వెనుకబడి ఉంది. టీవీ ఛానెళ్లకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో, అనేక బహిరంగ సభలలో, ప్రశాంత్ కిషోర్.. "ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడదని రాతపూర్వకంగా రాసుకోండి. నవంబర్ తర్వాత నితీష్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదవి నుంచి తప్పుకుంటారు. కొత్త ముఖ్యమంత్రి నియమితులవుతారు" అని ఆయన అన్నారు. తన అంచనాలు విఫలమైతే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని ఖఐ రెండుసార్లు అన్నారు. జన్ సూరజ్ గెలిచినా, జేడీయూ గురించి తన అంచనాలు నిజం కాకపోయినా, తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని కూడా ఆయన స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతం తిరిగి అధికారంలోకి రావడమే కాకుండా, గతసారి కంటే మెరుగ్గా తీరు కనబరుస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే 200 సీట్ల మార్క్ దాటేసింది. ఒక్క జెడియు 80 సీట్లు గెలుచుకుంటుందని ట్రెండ్స్ సూచిస్తున్నాయి. ప్రశాంత్ కిషోర్ తన ఖాతాను కూడా తెరవలేదు.జన్ సూరజ్ పార్టీ ఏర్పాటు చేయడానికి ముందు ప్రశాంత్ కిషోర్ మే 5, 2022 నుండి అక్టోబర్ 2, 2024 వరకు 6,000 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఆయన 5,000 గ్రామాలకు చేరుకుని 5,000 సమావేశాలు నిర్వహించారు. బీహార్ అంతటా తిరుగుతూ గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేశారు. ఆయన మే 2022 నుండి 1,280 రోజుల పాటు బీహార్ మొత్తాన్ని గాలించినా ఫలితాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ప్రశాంత్ కిషోర్ తన ఎన్నికల ప్రచారాన్ని రోడ్డు మార్గంలోనే నిర్వహించారు. అక్టోబర్ 21 నుండి ప్రతిరోజూ సగటున 200 కి.మీ. ప్రయాణించానని పీకే చెప్పారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.